వార్త
గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 248, పేజీలు : 10+4 వెల : 6.50


**ఖర్గే, రాహుల్‌ను కలిసిన శరద్‌పవార్**

**టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు**

5లో



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# 'ఉగ్రహింస' తగ్గుముఖం

## రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా అడుగులు

## పేదరిక నిర్మూలన దిశగా చర్యలు, ఢిల్లీ సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమాన్ని నియంత్రించే దిశలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్ననట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మావోయిస్టుల కదలికలు పసిగట్టి, వారి చర్యలను నియంత్రించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.గతంలో తమ రాష్ట్రంలో ఐదు జిల్లాలో విస్తరించిన మావోయిస్టు కార్యకలపాలు ఇప్పుడు సీతారామరాజు,పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో సీఎం జగన్ రెండవ రోజు పర్యటన జరుగుతుంది,ఇందులో భాగంగా శుక్రవారం కేంద్ర అంతరంగిక(హోం)శాఖా మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలన సదస్సులో సీఎం జగన పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఏపీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమ ప్రభావ నియంత్రకు తీసుకున్న చర్యలుపై సీఎం జగన్ మాట్లాడుతూ లెఫ్ట్ వింగ్ టెర్రరిజం(ఎల్‌డబ్ల్యుటీ) ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా,పారదర్శకంగా,త్వరిత గతిన అందజేయడం కోసం తాము మావోయిస్టు ప్రభావిత ఆవాస ప్రాంతాల్లో 897 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు.స్ధానికులకు ఆ సచివా లయాల్లో 10మందికి ఉద్యోగులు,ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ ఉన్నా రన్నారు. ప్రభుత్వచర్యలు కారణంగా ఎల్‌డబ్ల్యుటీ కేడర్ బలం 2019-2023 మధ్య 150 నుండి 50కి తగ్గిందన్నారు.పొరుగు రాష్ట్ర మధ్య పటిష్టమైన సమన్వయాన్ని నిర్ధారించడానికి, నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ ట్యాస్‌ఫోర్సులు ఏర్పాటు చేసామన్నారు.తీవ్రవాదాన్ని ఎదుర్కొవడానికి స్ధిరమైన అభివృద్ధి,సామాజిక-ఆర్ధిక పురోగతి కీలక పరిష్కారాలు అవసరమన్న విషయాన్ని తమ ప్రభుత్వం గుర్తించి ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.2020-21 నుంచి ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా, ఏపీ పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసారన్నారు.224 కేసులు నమోదు చేసామన్నారు.3.24లక్షల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని తగుల బెట్టినట్లుల వివరించారు.141 మంది నిందితులను అరెస్ట్ చేసామన్నారు.ఏఓబీ ప్రాంతాల్లో గంజాయి పంటను ధ్వంసం చేయడంతో మావోయిస్టులకు నిధులు భారీగా నిలిచిపోయాయన్నారు.ఈ నిరంతర ప్రయత్నాలువల్ల 2022 గంజాయి సాగు 1500 ఎకరాలకు తగ్గిందని, ప్రస్తుత సంవత్సరం అంటే 2023లో అది కేవలం 45 ఎకరాలకు తగ్గిందన్నారు. గంజాయి సాగు చేసే గిరిజనుల ఆలోచనల్లో మార్పు తీసుకుని రావడానికి, పోలీసులు,జిల్లా యంత్రాంగం కాఫీ,నిమ్మ,జీడీ,తీపి నారింజ,కొబ్బరి, చింత పండు,సిల్వర్ ఓక్ వంటి గిరిజనులను సంప్రదించి ప్రత్యామ్నాయ పంట మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు.అటవీ ప్రాంతాల్లో అర్హులైన 1.54లక్షల మంది గిరిజన రైతులకు 3.23లక్షల ఎకరాల మేరకు ≫2

# వామపక్ష తీవ్రవాదాన్ని రెండేళ్లలో నిర్మూలిస్తాం

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 17,600 కి.మీ రహదార్ల నిర్మాణం

### న్యూఢిల్లీ సదస్సులో కేంద్రహోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ/విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో మరో రెండేళ్లలో వామపక్ష తీవ్రవాదాన్ని సమూలరీతిలో నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఉగ్రవాదం,తీవ్రవాదం ఈ రెండు ≫2



### ఇరాన్ మానవ హక్కుల పోరాట యోధురాలు

# నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

**ఓస్లో, అక్టోబరు 6:** ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదికి 2023 సంవత్సరానాకి గాను ప్రతిష్మాత్మక నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మానవ హక్కులు, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కోసం కొన్నేళ్లుగా ఆమె చేస్తున్న పోరాటానికి ఈ అవార్డును అందజేస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. నోబెల్ బహుమతి గెలిచిన 19వ మహిళ అయిన నర్గెస్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. 'హక్కుల కోసం ఆమె చేస్తున్న పోరాటంలో ఎన్నోసార్లు కఠినసవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. 13 సార్లు అరెస్టయ్యారు. ఐదుసార్లు జైలుకు వెళ్లారు.' అని నోబెల్ కమిటీ తెలిపింది. మహిళలపై ఆంక్షలు విధించే ఇరాన్‌లో మహిళల హక్కులపై నర్గెస్ చదువు కున్న రోజుల నుంచే గళం విప్పారు. ఇంజినీరింగ్ చదివి కొంతకాలం కాలమిస్ట్‌గా పలు వార్తాపత్రికల్లో పని చేశారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత షిరిన్ ఇబాది స్థాపించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్‌లో 2003లో చేరారు. ఆ తర్వాత ఆ సంస్థ ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 1998లో ఇరాన్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు తొలిసారి అరెస్టయి జైలు వెళ్లారు. అయితే జైళ్లలో ఉంటూనే మహిళా హక్కులపై ఉద్యమం కొనసాగించారు. 2022 సెప్టెంబరులో హిజాబ్ ధరించనందుకు మాసా అనే యువతిని అరెస్టు ≫2

# దొంగ కేసులతో జైల్లో పెట్టారు..



శుక్రవారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న లోకేష్

### వ్యవస్థలను మేనేజ్ చేయడం జగన్‌కు బాగా తెలుసు

### రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

### త్వరలోనే టిడిపి- జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ

### చంద్రబాబుతో ములాఖత్ అనంతరం మీడియాతో లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం చేస్తున్న తప్పులను బయటపెట్టి ప్రజల తరుపున పోరాడుతున్నందుకే దొంగ కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా చంద్రబాబును జ్యుడిషియల్ రిమాండ్ లో ఉంచారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. రాజమహేంద్రవరం లోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి శుక్రవారం సాయంత్రం ములాఖత్ అయ్యారు. అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం, యువత ఉద్యోగాల కోసం పరిశ్రమలు, ఏపీ జలాల కోసం జగన్‌ను నిలదీసినందుకు, ఇసుక, మద్యం దందా గురించి ప్రశ్నించినందుకే చంద్రబాబుపై లేని ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారన్నారు. స్కిల్ కేసులో ఈ ప్రభుత్వం మొదట రూ. 3వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. తర్వాత రూ.371 కోట్లు అంటున్నారు. మరో వారం పోతే ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తేలిపోతుందన్నారు. అవినీతి చేయాల్సిన అవసరం మాకు లేదని 1992 నుండి 2013 వరకు భువనేశ్వరి, 2013నుండి బ్రాహ్మణి హెరిటేజ్ బాధ్యతలు చూస్తున్నారని మేము సంపాదించుకున్న దాంతోనే పార్టీని నడుపుతూ రాజకీయం చేస్తున్నామని మా తల్లి మాజీ సీఎం ఎన్టీఆర్ కూతురు మాజీ సీఎం చంద్రబాబునాయుడు భార్య అయినా ఏనాడూ బయటకు రాలేదు కానీ మా కుటుంబాన్ని ఈ సైకో జగన్ రోడ్డుపైకి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేస్తామన్నారు. ప్రజల తరుపున పోరాడుతున్నందుకే చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు బనాయించారన్నారు. 14 ఏళ్ల సీఎంగా, 14ఏళ్లకు పైగా ప్రతిపక్ష నేతగా నిరంతరం ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చంద్రబాబు. హైదరాబాద్ లోని సైబరాబాద్‌కు పునాది వేశారు. పోలవరంలో 72శాతం పూర్తవ్వడానికి చంద్రబాబే కారణమన్నారు. ఏపిలో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. అలాంటి వ్యక్తిపై వ్యవస్థలను మేనేజ్ చేసి 28రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచడందారుణమన్నారు.న్యాయమందడం ఆలస్యం కావొచ్చుకానీ అంతిమంగా న్యాయమే గెలుస్తుందన్నారు.న్యాయం మావైపే ఉందని లోకేష్ అన్నారు.

**మా ఎకౌంట్లన్నీ పారదర్శకమే:**1992లో చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ పెట్టారు. దాని ద్వారా వచ్చిన డబ్బులతో మేం రాజకీయం చేస్తున్నాం. పదేళ్లుగా మా ఆస్తులు ప్రకటిస్తున్నాం. మాకున్న ప్రతీ ఎకరా, ప్రతీగజం, ప్రతీ రూపాయి వివరాలు ప్రజల ముందు పెట్టాం. ఏనాడూ ఈ ప్రభుత్వం మేం చూపుతున్నవి తప్పని నిరూపించలేకపోయింది. నిరూపిస్తే మా ఆస్తులన్నీ రాసిస్తామని కూడా చెప్పాం. అయినా నిరూపించలేదు. షెల్ కంపెనీలకు డబ్బులు మళ్లించారని తప్పుడు ఆరోపణలు చేశారు. టిడిపికి ఒక పద్ధతి, క్రమశిక్షణ ఉన్నాయి. ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకూ పద్ధతిగా నడిపిస్తూ వచ్చాం. ఆనాడు చంద్రబాబు ఒక్క చిటికేసి ఉంటే ఈ పిచ్చి జగన్ రోడ్డుపై తిరిగి పాదయాత్ర ≫2



### ఏపి హైకోర్టులో తొలి తెలుగు తీర్పు

**రెండు సివిల్ కేసుల్లో తీర్పు చెప్పిన జస్టిస్ మన్మధరావు**

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో రెండు సివిల్ కేసుల్లో తొలిసారిగా తెలుగులో తీర్పువెలువడింది.స్ధానిక భాషలో తీర్పులు ఇవ్వవచ్చునని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసింది.ఈక్రమంలో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు రెండు సివిల్ కేసుల్లో తెలుగు తీర్పును చదివి విన్పించారు. ఉమ్మడి ఏపీహైకోర్టునుంచి విడివడి ఏపీలో హైకోర్టు ఏర్పడిన తరువాత తెలుగులో ఒక న్యాయమూర్తి తీర్పును వెల్లడించడం ఇది తొలిసారి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అప్పటి ప్రధానన్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తెలుగులో తీర్పును వెలువరించారు. ప్రత్యేకించి ఏపీలో తెలుగులో తీర్పు వెలువడం ఇదే ప్రథమం అని న్యాయవాదులు చెబుతున్నారు. తీర్పులు ప్రాంతీయ భాషల్లో ఉండటం వలన ఫిర్యాదుదారులు,ఇతరులు వాటిని సారాంశాన్ని సులభంగా గ్రాహ్యం చేసుకుంటారని ఇటీవల సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ న్యాయవాదుల సమ్మేళనంలో ఈ విషయం కీలక ప్రస్తావించబడింది.

# ఎన్‌డిఏతోనే ఉన్నాం

### బిజెపితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయి: పవన్



**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ స్వతంత్ర భావాలున్న పార్టీ అని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్టీ కొన్ని నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎవ్వరిని సంప్రదించాల్సిన అవసరంలేదన్నారు.రాష్ట్రంలో సీఎం జగన్‌ను గద్దెదించాలంటే ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలన్నదే తమ అభిమతం అన్నారు.తాము ఎన్డీఏ నుంచి బయటకు రాలేదని, బిజెపితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఏపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు.శుక్రవారం ఆయన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ,బీజెపీ,ప్రభుత్వ వ్యతిరేక పక్షాలతో పొత్తులకు వెళ్ళాలనుకుంటున్నామన్నారు.ఈ విషయాన్ని మొదటి నుంచి తాము చెబుతున్నామన్నారు.

ఇదే విషయాన్ని నేరుగా బిజెపితో చేప్పేందుకు ఢిల్లీ వెళ్ళాలన్నారు.అయితే బిజెపి నాయకత్వం జీ20 సదస్సు బీజీలో ఉందన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో తాము తమ పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా టీడీపీతో పొత్తును ప్రకటించామన్నారు.ఈ విషయాన్ని బిజెపి అధిష్టానానికి తెలియజేస్తామన్నారు. బిజెపితో పొత్తు పోయిందని వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారన్నారు.పోత్తులపై ఎవ్వరికి చెప్పాల్సిన పనిలేదన్నారు.ప్రజలకు పొత్తుల విషయం తెలియపరుస్తామన్నారు.తాను ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది తన స్వీయ నిర్ణయ మన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఐఏఎస్‌లకు జీతాలు ఇవ్వలేని పరిస్ధితి లేదన్నారు.కన్సాలిడేటెడ్ ఫండ్ ద్వారా ఐఏఎస్‌లకు జీతాలు వస్తాయి.ఐఏఎస్‌ల జీతాలు మళ్ళించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన అన్నారు. రాజ్యాంగ ఉల్లంఘన అధికారపార్టీ నేతలకు సహజ గుణంగా మారిందన్నారు.అసమర్ధ ప్రభుత్వ పాలనతో సమస్యలు లేవనెత్తితే దాడులు చేస్తున్నారన్నారు,తెలంగాణలో బిజెపితో తమ పార్టీ ఉంటుందన్నారు. టీడీపీతోను కలిసి పోటీ చేస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాయక ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎం జగన్ ఢిల్లీకి కేసులు మాఫీ చేయించుకుంటానికి వెళ్ళారని, కొబ్బరి బోర్డు, జీడీపప్పు బోర్డు విషయంలో కేంద్రం ఆమోదం తీసుకుని రావాల్సివుందన్నారు.



# చంద్రబాబు బెయిలు, సిఐడి కస్టడీ పిటిషన్లపై తీర్పు రిజర్వు

### సోమవారం వెల్లడికానున్న తీర్పు

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్.సీఐడీ కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసింది.ఈ నెల 9వ తేది సోమవారం తీర్పును వెల్లడిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న ఏపీ అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఇప్పటికి ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ వ్యవధిని మూడు పర్యాయాలు పెంచింది.ఈ క్రమంలో చంద్రబాబుకు ఈ కేసులో ఎటువంటి నేరం చేయలేదని,ఆయనకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వాదనలువ విన్పిస్తూ వచ్చారు.ఆయనను ఏసీబీ కోర్టు ఇప్పటికే రెండు రోజులపాటు సీఐడీ కస్టడీకి ఇచ్చింది.ఈ కస్టడీ సమయంలో చంద్రబాబు సహకరించలేదని, ఆయనను మరో అయిదురోజులు కస్టడీకి అనుమతించాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసింది.వీటితో పాటు చం ద్రబాబుపై మరో రెండు కేసుల్లో సీఐడీ ఏసీబీ కోర్టులో పీటీ వారెంటు దాఖలు చేసింది.ఈ క్రమంలో శుక్రవారం ఏసీబీ కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.

వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిస్తూ కోర్టులో వాడి,వేడి వాదనలు విన్పిం చారు. ఒక దశలో ఉభయపక్షాల న్యాయవాదుల నడుమ స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.అయితే అది వృత్తిపరమైన అంశంగా ఇరువురు భావిం చడంతో వాదనలు ముందుకు కొనసాగాయి.ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని, నమోదు చేసుకున్నారు. ఈ కేసులో వాదనలు ముగిసినట్లు తెలిపారు. బెయిల్,సీఐడీ కస్టడీ పిటిషనులపై సోమవారం తీర్పు వెల్లడిస్తామని తెలిపారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు

# తిరుమల ముస్తాబు

### 15 నుంచి 23 దాకా నిర్వహణ

### ధ్వజారోహణం, అవరోహణం ఉండవు..

### 17నుండి 19వరకు దాతలకు గదులు ఇవ్వరు..



**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అధిక మాసం రావడంతో ఈ ఏడాది వేంకటేశ్వరస్వామికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఇందులో రెండవది ఈనెల 15వతేదీ నుండి 23వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవని, 14వతేదీ రాత్రి అంకురార్పణ జరుగుతుందన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 19వతేదీ గరుడసేవ, 20వతేదీ సాయంత్రం పుష్పకవిమానం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానం నిర్వహిస్తామన్నారు. శుక్రవారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు ఇఒ ధర్మారెడ్డి భక్తులనుద్దేశించి తిరుమలలో విశేషాలు వెల్లడించారు. గతనెలలో 18వతేదీ నుండి 26వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే స్పూర్తితో నవరాత్రి బ్రహ్మోత్సవాలను జరిపించి, భక్తులకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు. ఉదయం వాహనసేవలను 8గంటలకు ప్రారంభిస్తామని, రాత్రి వాహనసేవలు 7గంటలకు మొదలవుతాయన్నారు.గరుడసేవరోజురాత్రి7గంటలకు వాహనం బయలుదేరినా12గంటల వరకు మాఢ వీధుల్లో ఊరేగించిభక్తులందరికీదర్శనం కల్పిస్తామన్నారు.

**ఆర్జితసేవలు రద్దు:** నవరాత్రి బ్రహ్మోత్సవాల కారణంగా 15వతేదీ నుండి 24వతేదీవరకు స్వామివారికి జరిగే అన్ని ఆర్జిత సేవలు రద్దుచేయడం జరిగిందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ముందస్తుగాఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న గృహస్థులను వారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఇక మిగిలిన అన్ని ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ రద్దుచేయడం జరిగిందన్నారు.19వతేదీ గరుడసేవ సందర్భంగా 18వతేదీ సాయంత్రం నుండి 20వ తేదీ ఉదయం వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్ర వాహనాలను అనుమతించబోమన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు విజయదశమిన స్వామివారి పార్వేట ఉత్సవం పార్వేటమండపం వద్ద నిర్వహిస్తామన్నారు.

**ఎరటాసీ రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు:** తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం శనివారాలు కావడంతో ఆయా రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దుచేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 7,8,తేదీలతో బాటు 13,14,15 వరుసగా శుక్ర, రెండవ శని, ఆదివారాలు కావడంతో ఎస్ఎస్‌డి టోకెన్లు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. తిరుమలకు భక్తులు వచ్చి సాధారణ సర్వదర్శనానికి వెళ్ళవచ్చని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఘాట్‌రోడ్లలో వన్యప్రాణుల సంచారం తగ్గడంతో రాత్రి 10గంటల వరకు ద్విచక్రవాహనదారులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. **29న చంద్రగ్రహణం:** ≫2

**ముంబయిలో ఘోర అగ్ని ప్రమాదం: ఏడుగురు సజీవదహనం** 5లో



నీలకంఠాపురంలో మాట్లాడుతున్న రఘువీరా

# అధికారంలోకి వస్తే రెండేళ్లలో 'పోలవరం'

### సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరా

**మడకశిర అక్టోబర్ 6 ప్రభాతవార్త;** దేశంలో త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురంలోని ఆయ న స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనున్నదని ఈ సమావేశంలో త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించడానికి కసరత్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.అంతేకాక ఇండియా కూటమితో కలసి ప్రజలదరికి మేలు చేసే విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి బలపడుతోందని ఆయన అన్నారు.తెలంగాణలో రేవంత్‌రెడ్డి, భట్టివిక్ర మార్క ఇద్దరూ సంతకం చేసిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి చేరవేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కర్నాటక రాష్ట్రంలో సైతం సిద్ధరామయ్య డికె శివకుమార్ అమలు చేసే ఐదు పథకాలను ఇంటింటికి చేర్చడంతోనే అక్కడ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. తెలంగాణలో అదే తరహాలో ఇంటింటికి చేరవేసి అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు.ఆంధ్రరాష్ట్ర ప్రజల దుర ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమంపై జరిగిన సదస్సులో సీఎం జగన్

# 'ఉగ్రహింస' తగ్గుముఖం

ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు జారీ చేసామన్నారు.వారి భూములను సాగుచేయడం కోసం వారిని ఆదుకోవడానికి,వారి ఉత్పత్తి ఖర్చుకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతు భరోసాగా రూ.13,500ల ఆర్థిక సహాయం తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.రహదారి కనెక్టివిటికి సంబంధించి పూర్తి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ఇప్పటి వరకు తమ రాష్ట్రంలో లెఫ్ట్‌వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల(ఆర్సీఎఫ్ఎల్‌డబ్ల్యూఈఏ) పథకం కోసం రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ కింద ఎల్‌డబ్ల్యూఈ ప్రాంతాల్లో 1087 కిలో మీటర్ల రహదారిని పూర్తి చేస్తామన్నారు.రాష్ట్రంలో కేంద్ర హోం మం త్రిత్వశాఖ మద్దతుతో,ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో తీవ్రవాద సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన సరిహద్దులను ఒడిశా,తెలంగాణా ,చత్తీస్‌ఘడ్‌లతో పంచుకుంటుందన్నారు.పొరుగు రాష్ట్రాలతో పటిష్టమైన సమన్వయం ఉంది. నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ టాస్క్‌ఫోర్సు ద్వారా పరస్పరం పంచుకుంటూ సమిష్టి కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు.స్థిరమైన అభివృద్ధి, సామాజిక,ఆర్థిక పురోగతి మాత్రమే తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కీలక పరిష్కారాలు అని తాము విశ్వసిస్తున్నట్లు సమావేశంలో సీఎం జగన్ స్పష్టం చేసారు.పేదరికం,అవిద్య అందుబాటులో లేని వైద్యం,సమాజాన్ని పీడిస్తున్న పరిమితమైన ఉపాధి అవకాశాలే తీవ్రవాదానికి అత్యంత అనుకూల అంశాలు,సమర్ధవంతమైన విధానాలను రూపొందించి,వాటిని అమలు చేయడం ద్వారా మాత్రమే దీన్ని రూపుమాపగలమన్నారు.వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడంలో విద్య ప్రధానమైందన్నారు.భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్‌లో 28 ఏకలవ్య పాఠశాలలను మంజూరు చేసిందనా న్నరు.వాటిలో 24 పాఠశాలలు వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలోనే ఉన్నాయన్నారు.వీటి ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.81 గురుకుల పాఠశాలలు,378 ఆశ్రమ పాఠశాలలతో పాటు 179 ప్రీ,పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళను నిర్వహిస్తోందన్నారు.వీటిని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు,నేడు కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ,డిజిటలైజేషన్ పరంగా తరగతి గదులన్నింటిని అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు.మరో వైపు పిల్లలను బడికి పంపే విధంగా తల్లులను ప్రోత్సహించేందుకు,వారికి ఆర్థిక సహాయం అందించేందుకు అమ్మఒడి కార్యక్రమం ద్వారా సంవత్సరానికి రూ.15000లు అందిస్తున్నామన్నారు.మరో వైపు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కొత్తగా 879 విలేజీ క్లినిక్కులను ఏర్పాటు చేసిందన్నారు.దీంతోపాటు అత్యవసర ఆరోగ్యసంరక్షణ సేవలను అందించేందుకు గిరిజన ప్రాంతాల్లో 75వరకు 108 అంబులెన్సులు నడుస్తున్నాయన్నారు.సికిల్‌సెల్ అనీమియా,, తలసీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకుఉ ఆరోగ్యఫించను కింద నెలకు రూ.10వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.వృద్దాప్య ఫించను కింద గిరిజన ప్రాంతాల్లో 50 ఏళ్ళ నుంచే నెలకు రూ.2750లు ఇస్తున్నామన్నారు.ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం అయినప్పటికి,వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలకు అక్కడ పోలీసు బలగాల ఆధునీకరణ,అభివృద్ధి కార్యక్రమాల్లో ఆర్థిక,వ్యూహాత్మక మద్దతునను కేంద్రం అందించడం కీలకమన్నారు.కేంద్ర హోం మంత్రిత్వశాఖ దృఢమైన మార్గదర్శకత్వం,మద్దతుతో తాము రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద సమస్యను విజయవంతంగా రూపుమాపుతామని,మా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తామని తాను విశ్వసిస్తున్నాను అన్నారు..ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ సమావేశంలో సీఎం జగన్‌తో కలిసి పాల్గొన్నారు.

# దొంగ కేసులతో జైల్లో పెట్టారు..

చేసేవాడు కాదు. 2014, 2016, 2018లో పార్టీ సభ్యత్వాలు చేశాం. 2022లో కూడా సభ్యత్వాలు చేశాం. దీనికి రుసుముగా రూ.100 చొప్పున తీసుకున్నాం. 1300 బ్రాంచిల్లో మా కార్యకర్తలు రుసుమును జమ చేశారు. ఆ డబ్బులు టిడిపి మెయిన్ అకౌంట్‌కు వచ్చాయి. టిడిపి కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు ప్రమాదంలో చనిపోయిన వారికి భీమా కూడా చెల్లించాం. దేశంలో మరెక్కడా లేని విధంగా రూ.110 కోట్లు ప్రమాద భీమా సొమ్మును టిడిపి కార్యకర్తలకు అందించాం. అద్భుతమైన ప్రమాద భీమాను మేము ఏర్పాటు చేశాం.

**నాపై చేస్తున్నవన్నీ తప్పుడు ఆరోపణలే..**

చంద్రబాబు అరెస్టు తర్వాత నాపైనా అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో 41 ఏ నోటీసు ఇస్తామన్నారు. ఫైబర్ గ్రిడ్‌లో నా పాత్రలేదు. ఆధారాలుంటే 41 ఏ నోటీసు ఇస్తామని కోర్టుకు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో 1982 నుండి పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా టిడిపి రాష్ట్ర ప్రజానికానికి సేవ చేస్తోంది. కర్నూలు జిల్లాలో వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం కన్నా చంద్రబాబు ముందు స్పందించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు మాస్కులు, మందులు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో తెలుగువాళ్లు చిక్కుకుంటే ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి ఇంటి దగ్గర వరకు సురక్షితంగా వదిలిపెట్టాం. అది ప్రజల పట్ల మా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి, 28 రోజులు వ్యవస్థలను మేనేజ్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌లో పెట్టినా ప్రజల కోసం పోరాడాలని చంద్రబాబు మాతో చెప్పారు. నేను గానీ, మా కుటుంబ సభ్యులు ఏనాడూ తప్పు చేయలేదు. నేను తప్పుచేస్తే జైలుకు పంపే మొదటి వ్యక్తి చంద్రబాబు. న్యాయ పోరాటం చేస్తున్నాం. సుప్రీంకోర్టులో క్వాష్‌తోపాటు, ఏసిబి కోర్టులో బెయిల్‌పై తీర్పు సోమవారానికి వేశారు. చంద్రబాబు నాయుడుపై మోపిన తప్పుడు కేసులపై శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తాం.

**రేపు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం:** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా సాయంత్రం 7గంటలకు ప్రతీ ఒక్కరూ లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు లేదా సెల్‌ఫోన్ టార్చ్‌లైట్ వేసి సంఘీభావం తెలుపుతాం. టిడిపి ఏ పిలుపిచ్చినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత రాష్ట్రపతి నుండి ఇతర పార్టీల వారిని కలిశాం. వారంతా చంద్రబాబు తప్పు చేయరనే చెప్పారు. టిడిపి అకౌంట్లు సిఐడీ అడిగితే మెయిల్ ద్వారా అందించామని అన్నారు.

**త్వరలో టిడిపి-జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ:** టిడిపి- జనసేన జాయింట్ యాక్షన్ కమిటీని త్వరలో ప్రకటిస్తాం. ఆ కమిటీ నిర్ణయించిన కార్యక్రమాలను అమలు చేస్తాం. టిడిపి-జనసేన పొత్తుపై వైసిపి ఎందుకు కంగారు పడుతోంది. టిడిపి-జనసేన కలిసే ఎన్నికలకు వెళ్తాయి. మమ్మల్ని చూస్తే వైసిపికి ఎందుకు భయపడుతోంది? ఎక్కడ నుంచి పోటీ చేయాలన్నది మేం నిర్ణయించుకుంటాం. కంచుకోటలో కాకుండా మరోచోట పోటీ చేయాలని జగన్‌ను మేము ఏనాడైనా అడిగామా ? వైసిపి నేతలు పోలీసులు లేకుండా వస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల తరుపున పోరాడుతుంటే పవన్‌కు నోటీసులిచ్చారు. దాడి చేయడానికి ప్రయత్నించారు. రెండు రోజులు చంద్రబాబును కస్టడికి తీసుకున్నారు. సిఐడి చంద్రబాబును ప్రశ్నలు అడిగిందో.. సిఐడిని చంద్రబాబు ప్రశ్నలడిగారో అర్థం కాలేదు. ఎక్కడా తాను చట్టాలు ఉల్లంఘించలేదని బల్లగుద్ది మరీ చెప్పారు. ఏనాడూ చంద్రబాబు చట్టాన్ని దుర్వినియోగం చేయలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు 2వేల ఫైల్స్ క్లియర్ చేశాను. ఏ చిన్న తప్పుకూ ఆస్కారమీయలేదు. పని వేగంగా జరగాలని చంద్రబాబు చెప్పేవారు. టిడిపి పోరాటం ఆగలేదు. 175 నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంటింటికి బాబుతో నేను అనే కార్యక్రమం జరుగుతోంది. నా పాదయాత్రపైనా అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటా. ప్రధాని, హోంమంత్రి అపాయింట్మెంట్ నేను అడగలేదు. రాష్ట్రపతిని కలిసి ఈ రాష్ట్రంలో జరిగే రాజ్యాంగ ఉల్లంఘన, దొంగ కేసులు గురించి చెప్పాను

**చంద్రబాబు భద్రతపై ఆందోళన ఉంది..**

చంద్రబాబు ఎప్పుడూ ఆయన ఆరోగ్యం కాపాడుకుంటారు. కానీ ఇప్పుడు ఫిజికల్ సేఫ్టీపైన ఆందోళన ఉంది. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబుపై దాడి చేస్తామని ఎస్పీకి లేఖ కూడా వచ్చింది. చంద్రబాబు జైల్లో సరైన భద్రత లేదు. జైల్లో నక్సల్స్, గంజాయి బ్యాచ్ జైల్లో ఉంది. చంద్రబాబు జైల్లోకి వెళ్లే వీడియోలు ఎందుకు బయటకు వచ్చాయి. దానిపై ప్రభుత్వం స్పందించలేదు. వైసిపి అనుకూల మీడియా కూడా ఆ వీడియోలను ప్రసారం చేశారు. దీనిపై మేము కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేస్తాం. బయటకు వచ్చిన యువగళం వాలంటీర్లలో కొందరిని మళ్లీ జైల్లో పెట్టారు. మేం అధికారంలోకి వచ్చాక చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసు అధికారులపైనా జ్యుడిషియల్ విచారణ వేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబు

29వతేదీ ఆదివారం వేకువజామున పాక్షిక చంద్రగ్రహణంకారణంగా 28వతేదీ సాయంత్రం 6గంటలకు ఆలయాన్ని మూసివేస్తామన్నారు. 29న ఉదయం 9గంటలకు తిరిగి ఆలయం తలుపులు తెరిచి వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు జరిపించిన తరువాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో నూతనంగా వేదాశీర్వచనం, కుంకుమార్చన ఆర్జిత సేవలు ప్రవేశపెట్టడం జరిగిందని, టిటిడి వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. సెప్టెంబర్‌నెలలో 21.01లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 111.65కోట్లు రూపాయలు హుండీ కానుకలు లభించాయి. 1.11కోట్లు లడ్డూలు విక్రయించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులు, పిఆర్ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.



వామపక్ష తీవ్రవాద ఉద్యమంపై జరిగిన సదస్సులో కేంద్రమంత్రి అమిత్‌షా,ఇతర ముఖ్యమంత్రులతో సీఎం జగన్

# రెండేళ్లలో నిర్మూలిస్తాం

దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు.ప్రజా ఉద్యమాలతో మిళితమైన వామపక్ష తీవ్రవాదంపై బహుముఖ వ్యూహంతో ముందడుగులు వేస్తూ మంచిఫలితాలను సాధిస్తున్నామన్నారు.శుక్రవారం ఉదయం ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో వామపక్ష ఉగ్రవాదంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.అమిత్‌షా అధ్యక్షోపన్యాసంలో పలు కీలకంశాలపై మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో అభివృద్ధి,మౌలిక సదుపాయాలను సృష్టించడం ద్వారా తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడమే ఈ సమావేశ ప్రధాన లక్ష్యమన్నారు,2015 నుండి జాతీయ విధానం- కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు.తద్వారా మావోయిస్టుల హింసను కట్టడి చేయడంతో పాటు ఏక కాలంలో వారి ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఊతమిచ్చే చర్యలు చేపడుతొందన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పేద,బలహీన ప్రజలకు చేరేలా అభివృద్ధి కార్యకలపాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ఈ ప్రాంతాలో మరో పక్క పోలీసు యంత్రాంగాలను బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 17,600 కిమీ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకరిస్తుందన్నారు.ప్రభావిత రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాల్లో టెలికాం కనెక్టివిటిని పెంచుతామన్నారు. ఈ పోరాటంలో కేంద్రమంత్రిత్వశాఖ జాతీయ విధాన కార్యచరణలో భాగంగానే రాష్ట్రాల్లో భద్రత దళాల విషయంలో కేంద్రం పూర్తి దృష్టి సహకరిస్తోందన్నారు.దేశంలో ఉగ్రవాద శక్తులకు అందుతున్న నిధులు,క్రిప్టో,హవాల ఆర్థిక వ్యవహారాలపై ప్రధాని నేతృత్వంలో ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. నేషనల్ ఆటోమేటెడ్ ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్(ఎన్ఎఎఫ్ఐఎస్) ద్వారా 90లక్షల కంటే ఎక్కువ మంది తీవ్రవాద శక్తుల వేలిముద్రల రికార్డులు,యుఏపిఎ నమోదు కేసుల్లో పర్యవేక్షణ కోసం 22,000 తీవ్రవాద కేసుల డేటా అందుబాటులో ఉన్నాయన్నారు. సుమారు లక్షమంది మానవ అక్రమరవాణాదారులు స్కానర్‌లో ఉన్నారన్నారు,అరాచకశక్తులు,దేశద్రోహులు జాతీయ కార్యాచరణ దృష్టి నుంచి తప్పించుకోలేరన్నారు.ఈ సమావేశంలో ఏపీ సీఎం జగన్,మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే,జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరేన్.తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ఉన్నతాధికారులు కేంద్రమం త్రులు నిత్యానంద్‌రాయ్, అశ్విని చౌబే,అర్జున్ ముండా,దేవుసింగ్ చౌహన్.జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్,కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌బాల.కేంద్రసాయుధ బలగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

చేయగా ఆమె తీవ్రంగా గాయపడి కస్టడీలోనే మరణించింది. దీంతో అక్కకడ పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసుకున్నాయి. దీనిపై కూడా నర్గెస్ తన గళం దృఢంగా వినిపించారు. అంతేకాదు.. జైలులో ఎన్ని ఆంక్షలు ఉన్నా.. అక్కడి నుంచే సంచలన నివేదికలు రాసి పలు అంతర్జాతీయ పత్రికలకు పంపించారు. అలా ఆమె రాసిన కథనాలు న్యూయార్క్ టైమ్స్, బిబిసి వంటి పత్రికల్లో వచ్చాయి. 2011లో జాతి విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతు న్నారన్న కారణంతో మరోసారి ఆమెను అరెస్టు చేసి 11 యేళ్ల జైలు విధించారు. అయినప్పటికీ ఆమె బెదరలేదు. రెండేళ్ల తర్వాత బెయిల్‌పై బయకొచ్చిన ఆమె.. ఇరాన్‌లో విచ్చలవిడిగా అమలు చేస్తున్న మరణశిక్షలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రపంచంలోనే యేటా అత్యంత ఎక్కువగా మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ ఒకటి. దీనికి వ్యతిరేకంగా ఆమె పోరాటం చేపట్టారు. దీంతో 2015లో మరోసారి ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నర్గెస్ జైలులోనే ఉద్యమం ప్రారంభించారు. అక్కడ కూడా ఆమెకు మద్దతుదారులు పెరగడంతో జైలు అధికారులు ఆమెకు కఠిన ఆంక్షలు విధించారు. ఆమె ఎవరితోనూ ఫోన్‌లో మాట్లాకుండా, కలవకుండా నిషేధం విధించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆమె తన పోరాటాన్ని కొనసాగించారు. నోబెల్ ఇతర బహుమతుల మాదిరిగా కాకుండా శాంతి బహుమతిని నార్వే నోబెల్ కమిటీ ఓస్లోలో ప్రకటిస్తుంది. ఈ యేడాది ఈ పురస్కారానికి మొత్తం 351 నామినేషన్లు వచ్చినట్లు కమిటీ తెలిపింది. ఇందులో 259 మంది వ్యక్తులు కాగా, 92 సంస్థల పేర్లున్నాయి. కాగా, నోబెల్ శాంతి బహుమతి కింద 11 మిలియన్ స్వీడిష్ క్రౌన్ల నగదు బహుమతిని ఓస్లోలో డిసెంబరు 10న జరిగే కార్యక్రమంలో అందజేస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
అష్టమి ఉ.8.08, పునర్వసు రా.11.56,
వ.ఉ.10.44-12.29,
దు.ఉ.5.59-6.46
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**వృషభం :** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు.

**మిథునం :** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వాహనయోగ సూచన.

**సింహం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**కన్య :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**తుల :** పట్టుదలతో శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో ఓర్పును కనబరుస్తారు.

**వృశ్చికం :** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు.

**ధనుస్సు :** ఆర్థికంగా పురోగతి సాధించడానికి మీరు చేసే శ్రమ ఫలిస్తుంది. ధనలాభ సూచన.

**మకరం :** ధనం ఖర్చు చేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు.

**కుంభం :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది.

**మీనం :** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. జమా ఖర్చులు పరిశీలించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అధికారంలోకి వస్తే రెండేళ్లలో 'పోలవరం'

దృష్టమో లేదా కాంగ్రెస్ పార్టీ దురదృష్టమో కానీ 2014లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఉంటే 2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉండేవారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పోలవరం ప్రాజెక్టును అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే 2014 వరకు ప్రాజెక్టు పనులను 80శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జగన్ ప్రభుత్వాలు దాగుడుమూతలతో పోలవరం ప్రాజెక్టును ఇప్పటివరకు పూర్తి చేయలేదని అన్నారు.

నేడు మాత్రం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని గగ్గోలు పెడితే ప్రయోజనం ఏంటని ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పది సంవత్సరాలైన పూర్తి చేయకపోతే ఖర్చు పెరగడం తప్ప మరి ఏంటని ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించి ఆలస్యం జరుగుతోందని కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దానిని వారి ఆధీనంలో ఆరు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే ఇండియా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే కృష్ణ జలాలను సమృద్ధిగా రాయలసీమ ప్రాంతానికి వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, మంజునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం జగన్ బేటీ అయ్యారు. రెండురోజులుగా ఢిల్లీ పర్యటిసు న్న సీఎం జగన్ శుక్రవారం ఉదయం 11గంటల తరువాత విజ్ఞాన్‌భవన్‌లో వామపక్ష ఉగ్రవాదంపై హోంశాఖ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.తరువాత జన్‌పథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు,ముందుగా లభించిన అపాయింట్‌మెంట్‌ను అనుసరించి రాత్రి 8గంటలు దాటిన తరువాత కేంద్రమంత్రి అమిత్‌షా ఇంటకి చేరుకున్నారు.ఆయనతో 45 నిమిషాలు పాటు బేటీ అయ్యారు.ఈ సందర్భంలో ఇరువురి మధ్య రాష్ట్ర విభజనంశాలతో పాటు కీలక విషయాలపై బేటీ జరిగింది.అందిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో తమ ప్రభుత్వం కేంద్ర సహకారంతో అనేక సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా పారదర్శకంగా అమలు చేస్తోందని సీఎం జగన్ అమిత్‌షాకు వివరించారు.వివిధ పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి నుంచి సామాజిక ఆడిట్ ఉంటుందని అమిత్‌షాకు సీఎం జగన్ వివరించారు.రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారం పట్ల అమిత్‌షాకు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.అమిత్‌షా, జగన్‌ల బేటీ సౌహార్ద్రవతావరణంలో జరిగినట్లు సమాచారం.వారి బేటీలో ఏపీలో తాజా రాజకీయ పరిణామాలపైకుడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.రాష్ట్రంలో విపక్షాల తీవ్ర తాకిడిని తట్టుకుని ప్రజాభిమానంతో ముందుకు వెళ్తున్న సీఎం జగన్ అమిత్‌షా ప్రత్యేకంగా అభినందించినట్లు సమాచారం. చంద్రబాబు అరెస్ట్ పరిణామాలపై సీఎం జగన్‌ను అమిత్‌షా ఆరా తీసినట్లు చెబుతున్నారు.రాష్ట్రానికి సంబంధించి తాజా పరిణామాలను ఆసరాగా తీసుకుని అవాంఛనీయ పరిస్థితులు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వెంటనే గమనించి, స్పందించాలని సీఎం జగన్‌కు అమిత్‌షా సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో దిశ చట్టం అమలుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు కేంద్ర సహకారం ఇవ్వాలని సీఎం జగన్ అమిత్‌షాను అడిగారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు,సంబందిత ప్రతిపాదనలను ఇప్పటికి కేంద్ర అంతరంగిక మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సీఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు తెలిపారు.బిల్లు త్వరగా ఆమోదించాలని కోరారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:06/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 315627
2nd Prize Rs.7000/- 24831
3rd Prize Rs.3500/-
09319 29960 32004 41418 67125
68698 72670 72743 78448 87386
4th Prize Rs.200/-
0925 0962 1476 4473 6235 7349 7855
8355 9134 9468
5th Prize Rs.100/-
0327 1310 2955 2967 3877 4247 6301
6457 6827 7893
6th Prize Rs.50/-
0047 1233 2850 5009 6377 8149 9275
0069 1414 2893 5015 6480 8223 9325
0262 1546 2943 5038 6496 8326 9340
0335 1587 3294 5065 6497 8689 9595
0348 1642 3417 5147 7120 8789 9631
0374 1650 3563 5190 7244 8792 9809
0530 1770 3699 5273 7252 8794 9910
0596 2070 3768 5442 7262 8805 9929
0783 2122 3984 5690 7269 8956 9950
1015 2469 4210 5706 7271 9048 9996
1038 2522 4301 5761 7326 9055
1040 2582 4577 5872 7362 9135
1060 2593 4589 5902 7460 9162
1124 2646 4603 6288 7882 9172
1191 2803 4679 6289 8002 9191

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 491286
2nd Prize Rs.7000/- 20331
3rd Prize Rs.3500/-
02579 13110 17735 19505 24767
53718 60213 86742 92633 96584
4th Prize Rs.200/-
0472 1300 1532 2818 3278 4003 4735
5767 6844 7426
5th Prize Rs.100/-
0753 3625 3833 4917 5742 5950 8354
8972 9291 9880
6th Prize Rs.50/-
0140 1946 3085 4334 5837 7464 9367
0626 1950 3137 4506 6090 7848 9375
0794 1966 3208 4542 6175 7866 9548
0840 2129 3212 4551 6177 7935 9562
0876 2190 3295 4621 6205 8039 9630
1209 2436 3327 4739 6300 8289 9864
1339 2451 3359 4787 6324 8420 9865
1389 2573 3604 4824 6340 8755 9899
1467 2585 3711 4875 6451 8826 9945
1509 2613 3767 4925 6528 8967 9976
1561 2780 3871 5210 6540 9070
1564 2855 3990 5248 6623 9279
1724 2952 4147 5314 6674 9283
1791 2969 4177 5513 6963 9316
1878 3058 4229 5602 7422 9355

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:06/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 532549
2nd Prize Rs.7000/- 11312
3rd Prize Rs.3500/-
06794 33045 48850 50618 60637
60845 72587 81280 82823 88733
4th Prize Rs.200/-
0441 0722 1185 1428 3149 5034 5443
5487 6349 9027
5th Prize Rs.100/-
0559 2159 2207 2756 2895 2990 3415
4368 7698 9585
6th Prize Rs.50/-
0062 1540 2477 3721 5204 6897 8506
0368 1549 2509 3964 5206 7053 8591
0438 1718 2580 4037 5254 7060 8829
0444 1724 2633 4060 5257 7085 9012
0463 1801 2655 4168 5324 7198 9276
0551 1841 2736 4224 5340 7339 9427
0592 1842 2759 4255 5469 7561 9497
0626 1915 2804 4381 5747 7720 9518
0671 2016 2898 4696 5784 7781 9598
0977 2223 3110 4716 5806 7788 9695
1112 2282 3280 4794 5954 8075
1236 2382 3456 4802 6236 8153
1292 2410 3584 4887 6402 8285
1298 2438 3595 5061 6676 8418
1434 2469 3662 5153 6727 8449

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 665120
2nd Prize Rs.7000/- 34751
3rd Prize Rs.3500/-
05389 48794 56214 60277 76342
80659 84924 87615 90607 96855
4th Prize Rs.200/-
0808 2022 2839 3891 4550 5994 6388
6905 8403 8438
5th Prize Rs.100/-
0936 2641 2854 2962 3897 4102 5731
6449 8165 9327
6th Prize Rs.50/-
0084 0932 2356 4497 6150 7344 9018
0144 0950 2462 4626 6278 7631 9034
0146 1060 2477 4771 6315 7632 9097
0244 1193 2800 4778 6376 7828 9354
0338 1356 2831 4847 6484 8099 9512
0345 1428 3134 4899 6540 8183 9532
0360 1472 3427 5008 6595 8187 9615
0368 1505 3431 5118 6720 8245 9679
0472 1647 3622 5142 6745 8312 9855
0508 1661 3775 5407 6830 8346 9941
0656 1796 3973 5831 7018 8356
0765 2011 3974 5842 7021 8368
0807 2102 4112 6011 7076 8580
0838 2180 4396 6050 7132 8762
0914 2196 4417 6137 7339 8800

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:06/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 225405
2nd Prize Rs.7000/- 77133
3rd Prize Rs.3500/-
06345 08392 09236 09258 43715
74735 77826 87432 95326 96976
4th Prize Rs.200/-
0657 1653 3296 3462 4103 4708 4777
6058 8065 8724
5th Prize Rs.100/-
0690 1974 2310 2724 3073 5404 7053
7083 8067 8627
6th Prize Rs.50/-
0050 1500 2934 4896 6205 7604 8931
0066 1511 2983 5052 6211 7652 8970
0164 1514 3020 5056 6326 8006 9012
0266 1542 3178 5281 6423 8046 9114
0303 1592 3382 5324 6466 8087 9190
0315 1806 3388 5346 6769 8128 9292
0321 1823 3580 5415 6971 8233 9318
0557 2015 3676 5483 7016 8257 9742
0627 2068 3678 5711 7101 8426 9854
0945 2082 3680 5713 7113 8534 9955
0964 2196 3986 6016 7135 8732
1152 2351 4147 6112 7307 8760
1306 2694 4169 6118 7344 8768
1406 2741 4551 6145 7548 8881
1409 2892 4764 6156 7566 8929

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 672899
2nd Prize Rs.7000/- 83360
3rd Prize Rs.3500/-
06335 18828 19551 63889 67302
69502 77180 79285 91691 92372
4th Prize Rs.200/-
5456 6015 6182 6319 6665 6889 7675
8478 8576 9836
5th Prize Rs.100/-
0182 0678 1208 1346 2077 3796 4541
5613 6636 9464
6th Prize Rs.50/-
0005 1230 2649 3741 5445 6698 9108
0061 1254 2700 3760 5724 6885 9155
0158 1341 2826 3905 5742 6924 9183
0172 1372 2960 4168 5769 7100 9189
0198 1646 3118 4448 5774 7215 9232
0318 1688 3207 4510 5847 7588 9452
0378 1735 3282 4815 5916 7787 9677
0478 1799 3344 4930 6067 7825 9764
0741 1867 3395 4941 6140 8164 9867
0819 1991 3450 5053 6316 8434 9964
0845 2270 3539 5106 6317 8486
0939 2286 3583 5305 6434 8774
0950 2400 3584 5316 6444 8886
0977 2546 3598 5352 6491 8917
1142 2571 3699 5418 6634 9080

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:06/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 374148
2nd Prize Rs.7000/- 48902
3rd Prize Rs.3500/-
07757 10008 27339 35508 49513
67292 76543 88263 97400 97823
4th Prize Rs.200/-
0150 1589 2022 2496 4359 5620 5633
7891 7952 8213
5th Prize Rs.100/-
1399 1519 2438 3568 5451 6391 7361
7372 8355 8665
6th Prize Rs.50/-
0160 1725 2959 5135 6561 7818 9511
0178 1932 3058 5150 6670 7922 9523
0392 2085 3138 5209 6672 7938 9618
0798 2096 3236 5272 6700 7974 9644
0846 2498 3509 5299 6744 8014 9647
0860 2512 3586 5310 6792 8417 9813
0961 2514 3755 5779 6825 8427 9864
0973 2568 3950 5794 6966 8546 9926
1065 2591 4068 5830 7362 8660 9954
1069 2651 4156 5884 7405 8878 9977
1080 2661 4186 5902 7440 9277
1290 2849 4490 5961 7522 9376
1321 2853 4585 6037 7524 9442
1413 2887 4955 6339 7729 9463
1488 2923 5017 6520 7813 9506

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 948499
2nd Prize Rs.7000/- 61903
3rd Prize Rs.3500/-
11324 39784 44117 44722 48347
57238 62900 85015 96841 98154
4th Prize Rs.200/-
0871 2260 2933 3071 3074 3754 6062
7151 7656 9974
5th Prize Rs.100/-
0666 1217 1292 1586 2373 3305 4571
7259 7779 9601
6th Prize Rs.50/-
0053 1540 3148 4520 5786 7280 9021
0090 1647 3317 4573 5928 7492 9096
0109 1837 3350 4600 5973 7676 9133
0158 1918 3464 4616 6025 7756 9135
0184 1928 3684 4628 6034 7807 9137
0231 2108 3764 4661 6181 7884 9145
0237 2258 3804 4689 6221 8028 9225
0311 2259 3974 4855 6232 8061 9235
0379 2269 3988 4899 6420 8087 9435
0520 2337 4125 4910 6490 8443 9880
0622 2395 4181 4913 6578 8622
0848 2778 4201 5133 6661 8642
0869 2951 4310 5203 6722 8706
1298 3098 4370 5552 6851 8926
1386 3132 4506 5673 7277 8936

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:06/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 824708
2nd Prize Rs.7000/- 39547
3rd Prize Rs.3500/-
08095 08555 26403 43077 49206
65488 67483 93392 94535 96231
4th Prize Rs.200/-
0205 0953 1472 3593 4822 5096 5712
6060 7292 8320
5th Prize Rs.100/-
0185 1334 1402 2443 3023 4000 5118
5372 5509 9829
6th Prize Rs.50/-
0115 2171 3604 5280 6592 7615 9290
0379 2390 3695 5298 6651 7645 9460
0749 2417 4025 5398 6658 7843 9581
0778 2502 4061 5521 6734 7854 9595
0829 2541 4273 5547 6778 7860 9605
0835 2710 4286 5768 6787 7863 9688
0876 2728 4411 5798 6882 7981 9755
1133 2786 4417 5833 6913 8018 9776
1551 2831 4539 6001 6946 8134 9890
1552 2884 4777 6051 7025 8544 9975
1767 2904 4791 6086 7069 8568
1893 2983 4921 6225 7126 8619
1929 3155 4993 6357 7181 9174
1994 3195 5087 6436 7484 9207
2024 3208 5248 6558 7606 9267

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 234331
2nd Prize Rs.7000/- 56929
3rd Prize Rs.3500/-
26944 36019 40477 47670 48709
53876 80004 87295 87433 98220
4th Prize Rs.200/-
0348 1978 2309 2599 4385 7532 7614
7860 9487 9662
5th Prize Rs.100/-
1126 2229 2642 2662 2778 5011 5238
5580 6558 8068
6th Prize Rs.50/-
0119 1429 3703 5295 6061 6873 8847
0128 2043 4079 5407 6263 7242 8859
0177 2065 4218 5439 6270 7293 8893
0201 2320 4267 5445 6360 7294 9327
0368 2489 4296 5451 6429 7319 9345
0505 2648 4343 5514 6441 7602 9605
0528 2896 4373 5744 6486 7607 9700
0572 2911 4488 5832 6511 7654 9884
0675 2945 4529 5847 6519 7658 9976
0689 2949 4594 5862 6564 7660 9983
0718 3021 4598 5881 6688 7720
0942 3120 4964 5887 6801 7729
1002 3245 5034 5889 6834 8115
1022 3486 5090 6000 6863 8494
1030 3695 5291 6012 6867 8563

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:06/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 795946
2nd Prize Rs.7000/- 49848
3rd Prize Rs.3500/-
27248 27910 38292 49225 51441
62240 62412 73629 84470 95285
4th Prize Rs.200/-
2621 2935 3383 3993 5947 6111 8238
9161 9205 9576
5th Prize Rs.100/-
1758 3063 4164 4247 5433 5486 7299
7595 8060 8116
6th Prize Rs.50/-
0430 1191 3097 4877 5865 7360 9379
0442 1197 3121 4976 5871 7539 9555
0461 1245 3324 5008 5883 7584 9613
0507 1479 3462 5049 5894 7837 9664
0516 1536 3855 5146 5960 7896 9670
0566 1636 3971 5201 6025 7963 9686
0769 1877 4212 5232 6128 8011 9711
0829 2073 4240 5313 6283 8176 9823
0931 2178 4256 5446 6366 8449 9829
0936 2433 4291 5478 6599 8476 9834
1050 2444 4345 5521 6724 8653
1064 2445 4498 5568 6871 8941
1076 2480 4638 5582 7170 9131
1154 2717 4717 5664 7280 9196
1159 3090 4768 5750 7284 9226

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 237804
2nd Prize Rs.7000/- 61855
3rd Prize Rs.3500/-
15763 26117 37245 48984 59578
72550 83358 83622 94404 98796
4th Prize Rs.200/-
0630 3352 4607 5549 6428 7160 8182
8511 9325 9420
5th Prize Rs.100/-
0584 1608 2770 3333 4146 5238 8026
8122 8144 8747
6th Prize Rs.50/-
0013 1865 2742 4304 5726 7529 9433
0204 1871 2753 4513 6288 7577 9535
0277 1882 2885 4557 6349 7667 9571
0518 1900 3103 4578 6565 7880 9579
0628 2034 3277 4603 6719 8100 9717
0701 2122 3360 4605 6824 8296 9849
0704 2135 3425 4615 6870 8343 9881
0745 2143 3479 4654 6931 8436 9976
0749 2155 3743 4693 7107 8539 9984
0766 2183 3790 4708 7121 8611 9994
0978 2304 3800 4857 7135 8686
1122 2436 4060 4994 7158 8983
1566 2604 4115 5217 7170 9089
1759 2635 4127 5557 7290 9251
1786 2665 4145 5628 7390 9357

# తిరుమల పవిత్రతకు ప్రాధాన్యత



## ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించండి

## వైకుంఠద్వార దర్శనాలకు ఆన్‌లైన్‌లో ఎస్ఇడి 2లక్షల టిక్కెట్లు

## ఆఫ్‌లైన్‌లో 5లక్షల టోకెన్లు

## 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రత, విశిష్టతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను, వైభవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ టిటిడికి సహకరించాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశంనలుమూలల నుండి 25మందిభక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేశారు. ప్రకాశంజిల్లానుండి శ్రీహరి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు సంబంధించి దర్శన టిక్కెట్లు ఎప్పుడు విడుదల చేస్తారని కోరారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అనుమతి ఉంటుందని, ఆయా రోజులకు సంబంధించి 2లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు (300 రూపాయలవి)ఆన్‌లైన్‌లో , తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో 5లక్షలు సర్వదర్శన టోకెన్లు విడుదల చేస్తామన్నారు. పాండిచ్చేరి నుండి గణపతి మాట్లాడుతూ ఎస్ఎస్‌డి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ జరుగుతోంది. ఆన్‌లైన్‌లో వీలు కాదన్నారు. బెంగుళూరునుండి గిరిధర్, మదనపల్లినుండి నరేశ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ డిప్ సేవా టిక్కెట్ల బుకింగ్‌లో పాత విధానం బాగుందని, దాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. దీనిపై స్పందిస్తూ పాత విధానం అమలు లేదని, ప్రతినెలా పరిశీలించి తిరుమలలో డిప్ విధానంలో కేటాయిస్తున్నామన్నారు. 2050వ సంవత్సరం వరకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు అడ్వాన్స్ బుకింగ్ పూర్తయ్యిందని , శ్రీవారి అనుగ్రహంతో లక్కీడిప్‌లో పొందవచ్చని ఇఒ తెలిపారు. కరీంనగర్‌నుండి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నప్రసాద భవనంలో భక్తులు కూర్చోకముందే అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. చల్లగా అయిపోతున్నాయి,భక్తులు వచ్చాక వడ్డించేలా చూడాలని తెలిపారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా ప్రతిరోజూ లక్షమందికిపైగా భక్తులకు అన్నప్రసాదాలు అందించాలని, కావున కూర్చున్న తరువాత వడ్డించడం సాధ్యంకాదన్నారు. పరకామణిసేవకులకు ప్రతిరోజూదర్శనం కల్పించాలని తెనాలినుండి సాంబశివరావు కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా శ్రీవారిసేవకులకు,పరకామణి సేవకులకు ఇకసారి స్వామివారి దర్శనం,ఒక లడ్డూ ఇస్తున్నాం.కావున రోజూ దర్శనం కల్పించడం వీలుకాదు. మధురై నుండి ధర్మరాజురెడ్డి మాట్లాడుతూ ఇ దర్శనం కౌంటర్లలో దర్శన టిక్కెట్లు ఇవ్వాలని సూచించారు. దీనిపై ఇఒ స్పందిస్తూ అందరికీ ఇంటర్నెట్ అందుబాటులోఉంది, కావున దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలన్నారు. విశాఖపట్నంనుండి చంద్రశేఖర్ మాట్లాడుతూ కల్యాణకట్టలో క్షురకులు తలనీలాలు తీసేందుకు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశాడు. ఇందుకు స్పందించిన ఇఒ భక్తులను డబ్బులు డిమాండ్ చేసేవారిపై చర్యలు తీసుకున్నాం. భక్తులు ఎవరూ కూడా క్షరకులకు, గదుల వద్ద లగేజీ కౌంటర్ల వద్ద వున్న సిబ్బందికి డబ్బులు ఇవ్వరాదని సూచించారు. బెంగళూరునుండి రాజేశ్ మాట్లాడుతూ తిరుమలలోని హోటళ్ళలో అధిక ధరలు వసూలు చేస్తున్నారని, నాణ్యత సరిగా లేదని ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి వేలంలో అధిక ధరలకు కోట్‌చేసి హోటళ్ళు పొందుతున్నారు. ఎక్కువ ధరలకు ఆహారం విక్రయిస్తున్నారు. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అన్నమయ్యభవనం, నారాయణగిరి వద్ద పర్యాటకశాఖకు కేటాయించాం. అక్కడ తక్కువ ధరలకు ఆహారపదార్థాలు భక్తులకు అందిస్తారన్నారు. బెంగళూరునుండి గంగాధర్ మాట్లాడుతూ తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

ఇందుకు ఇఒ సమాధానంగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీ సేవలు ప్రతిపాదనలు చేశా మని, ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివి ఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, ఉద్యాన వనవిభాగం డిడి శ్రీనివాసులు, పిఆర్ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో కుండలతో టిడిపి వినూత్న నిరసన

**తిరుపతి,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కుట్రకక్ష పరిపాలన నశించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశంపార్టీ నాయకులు వినూత్నంగా కుండలతో నిరసన తెలిపారు. రాష్ట్రంలో సైకో పోవాలి..సైకిల్ పాలన రావాలి"అని నినాదాలు కుండలపై ఒక్కో అక్షరం రాసి వినూత్నరీతిలో నేతలు నిరసన తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు అన్ని విధాలా విసిగిపోయారని, చాలనిదానికి ప్రభుత్వ అధికారులను మేనేజ్‌చేసి ప్రతిపక్షాలపై కుట్రలతో అక్రమ కేసులు నమోదు చేసి బెదిరిస్తున్నారని వాపోయారు. ఎంతోమంది యువతకు శిక్షణనిచ్చి ఉపాధి కల్పించిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో అక్రమాలంటూ ప్రజలను నమ్మించడానికి జగన్ సిఐడిని పావుగా వాడుకుని చంద్రబాబును జైలుకు పంపారన్నారు. దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నా అణచివేయాలని పోలీసులతో పథకం వేస్తున్నారని మండిపడ్డారు.వైసిపి వికృతచేష్టలతో టిడిపికి ప్రజాబలం పెరిగిందని, చంద్రబాబు ను జైల్లో పెట్టేవరకు జగన్ పిచ్చి పరాకాష్టకు చేరిందని టిడిపి నేతలు ఎం.సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఆర్‌సి మునికృష్ణ,కంకణాల రజనీకాంత్ నాయుడు,ఊట్ల సురేంద్రనాయుడు, పులిగోరు మురలి, మబ్బు దేవనారాయణరెడ్డి, పవన్‌కుమార్,గంజి సుధాకర్‌రెడ్డి, మునిరామయ్య, మహబూబ్‌బాషా, మధు,మునిరాజా,దేవాచారి, మునికుమార్,మహిళలు పాల్గొన్నారు.



# శ్రీవారిసేవలో బాలీవుడ్ నటుడు అనిల్‌కపూర్

**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బాలీఉడ్ నటుడు అనిల్‌కపూర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకున్న ఆయన మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జాగ్రత్తలతోనే విపత్తుల నివారణ

## పటిష్ట ప్రణాళికలతో ప్రత్యేక విభాగాలు సిద్ధంకావాలి

## విపత్తుల నిర్వహణ సంస్థ ఇడి డాక్టర్ నాగరాజు



**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రకాల జాగ్రత్తలతోనే పలు రకాల విపత్తులను నివారించడానికి వీలవుతుందని , ఇందుకు పటిష్ట ప్రణాళికలు అమలుచేసే దిశగాపనిచేయాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్‌కృష్ణ తెలిపారు. తిరుమల ఘాట్‌రోడ్లు, అగ్నిప్రమాదాలు, వరదలు తదితర ఇతర విపత్తులను ఎదుర్కొనేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత నిపుణుల సహకారం తీసుకోవాలన్నారు. విపత్తుకు ముందు, విపత్తు జరిగిన సమయంలో ఆ తరువాత టిటిడిలోని ప్రతి విభాగంలో తీసుకోవాల్సినముందస్తు జాగ్రత్తలు గురించి వివరించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో విపత్తుల నిర్వహణకు సంబంధించి టిటిడిలో తీసుకోవాల్సిన చర్యలపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి ఇతర విభాగాల అదికారులతో కలసి విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్‌కృష్ణ సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. టిటిడిలోని పలు విభాగాల్లో విపత్తుల నివారణ చేయడం, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు. డాక్యుమెంట్‌లో క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు వ్యూహాలు, ఉత్సవాల నిర్వహణ, మహిళలు,చిన్నపిల్లలు, వృద్ధులు,దివ్యాంగుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి విపత్తులు, మానవ తప్పిదాలు వల్ల జరిగే విపత్తులు,అగ్నిప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు, తాగునీరు,కల్తీ ఆహారం, ఘాట్ రోడ్లు,నడకదారుల్లో సంభవించే విపత్తుల నివారణ చర్యలను పొందుపరిచారు.



రైల్వే సమస్యలపై డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు మీదుగా నడపాలి

## తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు వరకు పొడిగించాలి: డిఆర్‌ఎంకు సిపిఐ వినతి

**గుంతకల్లు రైల్వే, ఆక్టోబర్ 6 ప్రభాతవార్త:** రైల్వే శాఖ కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు రైల్వే జంక్షన్ మీదుగా నడపాలని సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం సమర్పించింది. గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టన కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామాంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్రతో కలిసి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌తో రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రం కావడంతో గుంతకల్లు జంక్షన్ మీదుగా ప్రతి రోజు నిత్యం పదివేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని అన్నారు. కరోనా కారణంగా రైల్వే రద్దు చేసిన యశ్వంతర్‌పూర్-విజయవాడ-యశ్వంతపూర్ పాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించాలని, ప్రస్తుతం సికింద్రాబాద్-కర్నూలు-సికింద్రాబాద్‌ల మధ్య తిరుగుతున్న తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంతకల్లు వకు పొడిగించాలని కోరారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు దిగేందుకు వీలుగా ఎక్స్‌లేటర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్‌సురేష్,ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్‌నాయక్, ప్రజా నాట్యమండలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్,పుల్లయ్య పాల్గొన్నారు.

# గుంతకల్లు రైల్వే అదనపు డిఆర్‌ఎం బదలీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుతకల్లు అదనపు డిఆర్‌ఎం (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న కె.సూర్యనారాయణ బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం దక్షిణమధ్య రైల్వే జోన్‌లో చీఫ్ సిగ్నల్, టెలికాం ఇంజినీర్ (ప్లానింగ్) పనిచేస్తున్న యన్.భూపతి సింగ్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సూర్యనారాయణను ఎక్కడ పోస్టింగ్ కల్పించేది, ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. కాగా భూపతిసింగ్, 1998లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహిచిన పరీక్షలో ఎంపికై, సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్)లో శిక్షణ ముగించుకున్న అనంతరం 1999 డిసెంబర్ 27 రైల్వేలో చేరారు.అలాగే కేంద్ర పౌర విమానయాన శాఖలో డిప్యూటేషన్‌లో పని చేస్తున్న ఐ ఆర్ ఎస్ఇ క్యాడర్‌కు చెందిన రాజీవ్ కుమార్, ఈశాన్య రైల్వే జోన్ పరిధిలోని లక్నో జంక్షన్ అదనపు డిఆర్‌ఎంగా నియమించారు.

# విధి నిర్వహణలో ఆశావర్కర్ మృతి

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శివారు తాడేపల్లి ప్రకాశ్‌నగర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరుగుతున్న 'జగనన్న ఆరోగ్యసురక్ష' హెల్త్ క్యాంపులో అపశృతి చోటు చేసుకుంది.శుక్రవారం ఈ క్యాంపు జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న కృపమ్మ అనే ఆశావర్కర్ కుప్పకూలి పోయారు.ఆమెను వెంటనే అక్కడ వున్న సిబ్బంది విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు.అయితే ఆమె వైద్యచికిత్స అందేలోపుగానే మృతి చెందారు. ఈ ఘటన వైద్యశిబిరంలో ఉన్నవారందరిని దిగ్భ్రాంతికి గురయ్యారు.కృపమ్మ కొన్ని ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్లు ఆమె సహచరఉద్యోగులు తెలిపారు.అయితే కృపమ్మ పని ఒత్తిడి కారణంగా మృతి చెందారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆశావర్కర్ల యూనియన్(సీఐటీయు) ఆరోపించింది. ఆమె కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేసింది.

# ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద రెండు కల్యాణమండపాలు

## ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో రెండు కళ్యాణమండపాలను నిర్మించాలని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ శ్రీనివాసులు వివరించారు. తాము అధికారం చేపట్టిన తరువాత ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఎంతో కాలంగా ఎన్నో రకాల ఇబ్బందులతో వాయిదా పడుతున్న మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి ద్రోణ కన్సల్టెన్సి ప్రతినిధితో చర్చించినట్లు వివరించారు. బంగారమ్మ ఆలయం వద్ద ఫ్యాబ్రిక్ పద్ధతిలో కళ్యాణమండపం నిర్మించుటకు ప్రతిపాదించగా ఇంజనీరింగ్ విభాగం అంచనాలు తయారు చేయాలని సమావేశం తీర్మానించింది. వేయి లింగాల కోనకు తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.కాబట్టి అక్కడ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆలయ గోపుర నిర్మాణం పునర్నిర్మాణం చేయటానికి తీర్మానించామన్నారు. శుకబ్రహ్మాశ్రమం సమీపంలో శిధిలావస్థకు చేరుకున్న కోనేరును మరమ్మత్తులు చేసి చుట్టుపక్కల భూగర్భ జలాలను అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు.భక్తుల సౌకర్యార్థం బ్రహ్మగుడి నుంచి భరద్వాజ సదన్ వరకు రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేటకు ఇటీవల జరిగిన సమావేశంలో తీర్మానించామన్నారు. రామసేతు వంతెన నుంచి జలవినాయక ఆలయం వరకు విశాలంగా ఉన్న స్థలంలో తూర్పు అభిముఖంతో సూర్యనారాయణ స్వామి విగ్రహాన్ని,అలాగే పడమర అభిముఖంగా కాలభైరవ స్వామి విగ్రహాన్ని దక్షిణా ముఖంగా గురుదక్షిణామూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించి ఇంజనీరింగ్ విభాగం ద్వారా అంచనాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అలాగే సన్నిధిలోని దేవస్థానం పర్యవేక్షణలోని కర్మక్రియల మండపం ఆధునీకరణ చేయాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. భక్తకన్నప్ప కొండపై నిర్మించిన శివపార్వతుల చుట్టు పూల మొక్కలు పెంచుటకు ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం తీర్మానించామన్నారు.ప్రసన్న వరదరాజస్వామి ఆలయం ఆవరణలో వరలక్ష్మీ వ్రతం జరుపుకొనుటకు గోదాదేవి కళ్యాణం, సీతారాముల కళ్యాణాలు జరుపుటకు నైరుతి భాగంలో మండపాన్ని నిర్మించుటకు దేవస్థానం అనుబంధ ఆలయ ఆవరణలోని శ్రీకృష్ణుని మండపాన్ని నిర్మించి నూతన మండపం నిర్మించుటకు ప్రహరి గోడను నిర్మించుటకు నిర్ణయం తీసుకున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. దేవస్థానం సారధ్యంలో చేపట్టే కార్యక్రమాలకు సంబందించి దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు.అనుమతుల కోసం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వయంగా ఫైళ్లు తీసుకెళ్ళి అనుమతి సాధించుటకు ప్రయత్నిస్తున్నారని వివరించారు.



# ప్రజల నమ్మకం కోల్పోయిన జగన్

## ప్రజాబలం ముందు అధికారం, ధనబలం నిలువలేదు

## ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ కుట్ర

## రాజమండ్రి క్యాంప్‌లో ముఖ్యనేతలతో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** జగన్ ప్రజల నమ్మకం పూర్తిగా కోల్పోయాడని కేవలం పోలీసులను సిఐడిని మాత్రమే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని నారా లోకేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో యువనేత నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. చంద్రబాబుపైన తనపైన ప్రభుత్వం వరుసగా పెడుతున్న అక్రమ కేసుల విషయంలో ఢిల్లీలో ఉండి గత మూడు వారాలుగా చేస్తున్న న్యాయ పోరాటాన్ని నేతలకు వివరించారు. ఇటూ ప్రజా క్షేత్రంలో, అటు న్యాయ స్థానాల్లో పోరాటం కొనసాగించాల్సి ఉందన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన 28 రోజుల తర్వాత కూడా దర్యాప్తు సంస్థ ఆధారాలు చూపలేకపోవడంతో కేసుల్లో డొల్లతనాన్ని ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీగా టిడిపికి వచ్చిన విరాళలనే అవినీతి సొమ్ము అని స్కిల్ డెవలప్మెంట్ కేసులో నమ్మించే ప్రయత్నం చేసి సిఐడి మరింత అభాసుపాలైందని లోకేష్ అన్నారు. ప్రజాబలం ముందు అధికార బలం, ధన బలం నిలిచే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలపై మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లోకేష్ నేతలకు సూచించారు. కార్యకర్తల నుంచి అధినేత వరకు అందరిపై కేసులు పెట్టడం ద్వారా ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ కుట్ర అని పేర్కొన్నారు. ఆధారాలు లేని కేసులు ఎక్కువ రోజులు న్యాయ స్థానాల్లో నిలువలేవని, త్వరలో తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చి, రెట్టించిన ఉత్సాహంతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నిమ్మకాయల చిన రాజప్ప, చిక్కాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం రాజమహేంద్రవరంలో ముఖ్యనేతలతో సమావేశమైన నారాలోకేష్



లోకేష్‌కు సంఘీభావం తెలుపుతున్న అమరావతి రైతులు

# లోకేష్‌కు మద్దతుగా కదిలిన అమరావతి రైతులు

## జాతీయ రహదారి వెంట సంఘీభావం

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అమరావతి రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రాజమండ్రిలో యువనేత నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. అమరావతి రాజధాని పరిధిలోని మందడం నుంచి బయలు దేరిన రైతులు ప్రయాణించే బస్సులను మధ్యలో అడ్డుకున్నారు. దారి పొడవునా పోలీసులు అడ్డంకులు సృష్టించినా వివిధ మార్గాల్లో రాజమండ్రిలోని క్యాంప్ వద్దకు చేరుకున్నారు. రాజధాని రైతులు ఏర్పాటు చేసుకున్న బస్సులను మార్గమధ్యంలోనే నిలిపివేసినా మధ్యాహ్నం లోకేష్ రాగానే జై చంద్రబాబు, జైలోకేష్ అంటూ రాజధాని రైతులు నినాదాలు చేశారు. ఇదిలా వుండగా ఉండవల్లి నివాసం నుండి రాజమహేంద్రవరానికి రోడ్డు మార్గాన బయలు దేరిన నారా లోకేష్‌ను కలిసేందుకు మార్గమధ్యంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రోడ్లపైకి రాగా పోలీసులు అడ్డుకున్నారు. లోకేష్ వచ్చే మార్గంలో ఎవరూ రోడ్లపైకి రాకుండా ఆంక్షలు విధించారు. టోల్‌గేట్ల దగ్గర తనిఖీలు నిర్వహించి పార్టీ శ్రేణులుగా అనుమానమున్న వారిని నిలిపివేశారు. పోలీసుల ఆటంకాలు చేధించుకుని వేలాదిమంది మహిళలు, కార్యకర్తలు, రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు సంఘీభావం తెలిపారు. బాబుతో నేను ప్లకార్డులు పట్టుకుని మద్దతు తెలిపారు. తమను కలిసేందుకు వచ్చిన మహిళలు, కార్యకర్తలు, రాజధాని రైతులకు లోకేష్, భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్యపడ వద్దని, త్వరలోనే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని భరోసా ఇచ్చారు.



# రాష్ట్ర ఖజనాను దోచుకున్న వ్యక్తి చంద్రబాబు

## మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజనాను దోచుకున్న వ్యక్తి చంద్రబాబు అని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఆరోపించారు. చంద్రబాబు దొరికిపోయిన దొంగ, చీటర్ అంటూ తీవ్ర విమర్శలు చేసారు.జనసేన అధినేత ఎప్పుడు ఏ పార్టీతో ఉంటాడో, విడిపోతాడో ఆయనకే తెలియదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.శుక్రవారం కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేతను చట్టప్రకారమే ప్రభుత్వం అరెస్ట్ చేసిందన్నారు. పవన్ కల్యాణ్ తాను పావలా అని తనకు తానే చెప్పుకుంటున్నాడన్నారు.ఆయన టీడీపీ కూటమి కట్టినా 25 సీట్లు రావని దాని అర్థమన్నారు. 2004లో ముఖ్యమంత్రిగా దిగిపోయే నాటికి చంద్రబాబు కమీషన్లుకు కక్కుర్తి పడేవారనన్నారు. 2014లో లోకేష్ ఎంటరయ్యాక దొంగ అకౌంట్లకు ప్రభుత్వ సొమ్ము తరలించి విచ్చలవిడిగా దోచేసారన్నారు. చంద్రబాబు అవినీతి చేయలేదని కాకుండా గవర్నర్ పర్మిషన్ తీసుకోలేదని కేసు కొట్టేయమనడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు,టీడీపీ ఎన్ని డ్రామాలు చేసినా, గరిటెలు, పళ్ళాలు కొట్టినా ప్రజలు క్షమించారరన్నారు. చంద్రబాబు లోపలుంటే ఏంటీ, బయట ఉంటే ఏంటీ, ఎవ్వరికి పనికొస్తారన్నారు.తమ పార్టీ 175కి 175 అనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు .పవన్,చంద్రబాబు అధికారంలోకి రావడం జరిగే పనికాదన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం, రాకపోవడమనేది న్యాయం స్థానం పరిధిలోని దన్నారు. చంద్రబాబు నేరాలనుంచి తప్పించుకోలేరన్నారు.లోకేష్ అక్రమాలు బయటకు వస్తాయన్నారు.

వార్త

సముద్రం తన తీరాన్ని దాటి ఎరగదు.
మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు.

-గుంటూరు శేషేంద్రశర్మ

# ధూమపాన నిషేధంలో ద్వంద్వవైఖరి?

రో జామొక్కకు ముళ్లుమొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పికలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వాలు చేసే చట్టాలు కొందరికి బాధకలిగించవచ్చు. మరికొందరికిఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనంచేసి తాముచేసే చట్టాలవల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలుఅసలు ఆచట్టాన్ని అమలు చేసేసామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది, వనరులున్నాయా? తదితర అంశాలు ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధ్యయనం చేసి చట్టం చేయాలి. చట్టంచేసిన తర్వాత మరోకోణంలో ఆలోచించకుండా త్రికరణశుద్ధిగా అమలుకుకృషి చేయాలి. అంతేకానీ ఓట్ల కోసమో, సీట్ల కోసమో మరే ప్రయోజనం ఆశించో చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే నవ్వులపాలవుతారు. ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ విధానాన్ని అవలంభించడం దురదృష్టకరం. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మారాక్షసి అయితే మరొకటి పిశాచి. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్నారు. అయితే ధూమపానం విషయంలో కేంద్ర పాలకులు కొంతలో కొంత చర్యలు తీసుకుంటామని చెప్పడం కొంతవరకు మేలే. మద్యపానం కంటే ధూమపానంప్రజారోగ్యం విషయంలో చాలా తీవ్రమైన నష్టం చేస్తుందనేది వైద్యరంగ నిపుణులే పదేపదే చెప్తున్నారు. చుట్టా, బీడి, సిగరెట్, గుట్కాహుక్కా రూపురేఖ విలాసాల్లో వ్యత్యాసాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్యంకారణాల్లో ధూమపానం మూడోస్థానం నుంచి రెండోస్థానానికి చేరు కున్నదంటే పరిస్థితి ఏ రకంగా పరిణమిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. సిగరెట్టు, బీడీలు, చుట్టా కాల్చేవారే కాదు. చుట్టుపక్కల ఉన్న పాపానికి పీల్చేవారిని కూడా కబళిస్తు న్నది. ముఖ్యంగా ఈ పొగతో ఊపిరితిత్తులు, కేన్సర్ మరెన్నో రోగాలకు కేంద్రబిందువని వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందల ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని గుర్తించారు. నేటికీ భారత్ లో దాదాపు ముప్పైకోట్ల మంది ధూమపానంలో చితికిపోతున్నారు. ప్రతియేడాది సుమారు పధ్నాలుగు లక్షల మంది మృత్యువాతపడుతున్నారు. ఇక రకరకాల గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు ప్రపంచ మానవాళిపాలిట మరణమృదంగంగా మారిప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభై శాతానికిపైగా మహిళల్లో పదిహేడు శాతానికిపైగా దాదాపు ఎనభైశాతం ధూమపానమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పొగాకుతో వ్యాధులుసోకి అనా రోగ్యంపాలై దాదాపు కోటికిపైగా కుటుంబాలు కొత్తగా పేదరికంలోకి జారిపోతున్నాయి. మొన్నటి కరోనావైరస్ విస్తరించడానికి ధూమపానం కూడా తనవంతు పాత్రపోషించింది. భారత్‌లో సగటున రోజుకు ఐదువేలమందికి పైగా ఈ వ్యసనానికి అలవాటుపడుతున్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీఅలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. ఈవిషయం అనేక అధ్యయనాల్లో వెలుగుచూడడంతో చిన్నపిల్లలు విరివిగా కొనుగోలు చేసే బిస్కెట్లు, చాకెట్లు, శీతలపానీయాలు లభ్యమయ్యే చోట పొగాకు ఉత్పత్తులు ఏవీ అమ్మకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన సూచనలు అనేకరాష్ట్రాలు పట్టించుకోవడం లేదు. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రించేందుకు 2003 లోనే చర్యలు ప్రారంభించారు. బీడీ కట్టలమీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీచేశారు. పొగతాగడం ఎంతప్రమాదకరమో హెచ్చరిస్తూ సిగరెట్ల డబ్బాలమీద, బీడీకట్టల మీద ముద్రించాలని ఆదేశించారు. ఇందుకు పాలకులను అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ లక్షలాది మంది బీడీకార్మికులు తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తంచేశారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న గిరిపుత్రుల కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఏ పరిస్థితుల్లోనూ ధూమపానాన్ని పూర్తిగా నిషేధించలేరు. మరొకపక్క లక్షలాది మంది పొగాకు సాగుకుపై రైతులు, కూలీలుఆధారపడి ఉన్నారు. అంతేకాదుపొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్లాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ధూమపానాన్ని నిషేధిస్తే ఆకుటుంబాలన్నీ జీవనోపాధికోల్పోయి వీధినపడతాయి. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉన్నది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు నేటికీ అధికారికంగానే లైసెన్సులిస్తున్నారు. దేశవ్యాప్తంగా మంచినీరు దొరకని గ్రామాలు, ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలులేవు. ఆదాయంకోసమే ప్రభుత్వం లైసెన్సులిచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క ప్రజారోగ్యాన్ని హరిస్తున్నపొగాకు వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలనచేసుకోవాలి. ప్రభుత్వానికి నిజంగా ప్రజారోగ్యాన్ని కాపాడే శ్రద్ధఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి ధూమపానంపై నిషేధం విధించాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

> ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం, ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

> ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్ బెక్

## ప్రజావాక్కు

### జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురుచూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారినెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకుపెనాల్టీలు చెల్లించవలసివస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారికుటుంబాలు ప్రతినెల జీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అనిఅందరూ ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలైన 11వ పీఆర్సీ బకాయిలు, 2022 జులై నుంచి ఇప్పటివరకు పెండింగ్ ఉన్నటువంటి మూడు విడతల కరవు భత్యం, గత రెండు సంవత్సరాలుగా చెల్లింపునకు నోచుకోని సంపాదిత సెలవు నగదీకరణ బిల్లులు, భవిష్య నిధిరుణాలు, జీవిత బీమా చెల్లింపులు, తదితర ఆర్థిక ప్రయోజనాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్లస్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిసి రోడ్లు నిర్మించండి

ఇటు పట్టణాల్లో, అటు పల్లెల్లో వీధులు, రోడ్లు గోతులమయం కావడంతో వర్షం కురిస్తే వాహనచోదకులు, పాదచారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు ఇబ్బందికి గురవుతున్నారు. వీధుల్లో సిసి రోడ్లు నిర్మించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. వెంటనే వాటిని అమలు చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకువారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసంకొంత మొత్తంప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల కొంతమొత్తాన్ని ఏవిధమైన ఆసరా లేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గుమైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతి రోజూ మైనింగ్‌పరిస్థితిమారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగుచర్యలు తీసుకోనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెల్లో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. పూర్వం ఈవృత్తికి గౌరవమర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగాఉన్నాయి. గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తంకావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి 30 శాతం తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలోపంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15 శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ ధరలు పెంచే యోచనలో ఉన్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడొద్దు!

**చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పని చేసే శక్తి ఉంది, ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు ఒకటి ఒంటబట్టడం లేదు మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్టుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆ వైపు త్రికరణ శుద్ధిగా అడుగులు వేయలేకపోతున్నారేమోనని అనిపిస్తున్నది. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధన పడుతుంటారు. ఆధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు వక్కాణిస్తున్నారు. అంతేకాదు కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధించేవి కావని పల్లె పల్లెలో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తేనే ఉజ్వల భవిష్యత్తు సుసాధ్యమని పాలకులు సెలవిస్తూనే ఉంటారు. ఇందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ప్రధానంగా విద్యావిధానాల్లో మార్పులు చేయవలసిన అవసరం ఉందని స్పష్టంగా తెలుసు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండా పోతున్నది. ఇంజినీరింగ్ అభ్యసించిన విద్యార్థులెందరో ఆ చదువులతో సంబంధం లేని హోమ్‌గార్డు, పోలీసు ఇతర ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు, వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజర య్యేందుకు సిద్ధమవుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా ఎగబడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయిన వారెందరో ఉన్నారు. అసలు ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ప్రభుత్వ కొలువులో చేరితే ఆ వ్యక్తికే కాదు ఆ కుటుంబానికే ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా దాదాపు లక్షప్రభుత్వ ఉద్యోగాలకు శ్రీకారం చుట్టడం లక్షలాదిమంది నిరుద్యోగుల్లో ఆశలు పెంచాయి. దీంతో గ్రామాల్లో వున్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపట్టారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్నికోచింగ్ సెంటర్లు తమ శక్తికొలదీ ప్రయత్నాలు చేసాయి, చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ ఈ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మీ ప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఉద్యోగాల ఎంపిక పూర్తి చేస్తామని పాలకులు ప్రయత్నాలు చేయలేదని చెప్పడం లేదు. అయితే శతకోటి దరిద్రా లకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు దళారుల ఏదో ఒక రూపంలో ఎక్కడో ఒకచోట తమ హస్తలాఘవం ప్రదర్శిస్తూనే ఉంటారు. బయటపడి పట్టుబడుతూ కేసులను తప్పించుకొనేందుకు చేయని ప్రయత్నం అంటూ ఉండదు. వెలుగు చూడకపోతే ఆ ప్రశ్నాపత్రాలు అమ్ముకొని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని రారాజుల్లా వెలిగిపోతుంటారు. ప్రశ్నాపత్రాల వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. ఏనాటి నుండే జరుగుతున్నది. ఇంటర్ విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే ఎంసెట్ పరీక్షా పత్రాలు ఎన్నిసార్లు లీక్ అయ్యాయో చెప్పలేం. రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షలు, ఉత్తర భారతదేశంలో ఎన్నో ఉద్యోగ నియాకాలకు సంబంధించిన పరీక్షాపత్రాలు లీక్అయిన సందర్భాలెన్నో ఉన్నాయి. కానీ అత్యంత ప్రతిష్టాకరమైన గ్రూప్-1 పరీక్షలు లీక్ కావడం, పరీక్షలు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించడం, నిర్వహకాలోపాలు కారణంగా మళ్లీ ఆ పరీక్షలను న్యాయస్థానం రద్దు చేయ డం మాత్రం దేశచరిత్రలో బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. దేశంలో సివిల్స్ తరువాతస్థానం గ్రూప్-1దేననిచెప్పొచ్చు. అందులో అత్యధిక మార్కులతో విజయం సాధించి అటురెవెన్యూ శాఖలో కాని పోలీసుశాఖలో కానీ ఉద్యోగం సంపాదించాలనేది నిరుద్యోగులకు ఒక జీవిత స్వప్నం. దాన్ని సాఫల్యం చేసుకొనేందుకు కొందరు యువతీ యువకులు పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఏళ్ల తరబడి శిక్షణ పేరుతో రాత్రింబవళ్లు ఇల్లు ఒళ్లు మరిచి చదివే లక్ష్యంగా చివరకు కొందరు నిరుద్యోగులు

ఒక్క మాట

ఆరోగ్యాన్ని పణంగా పెట్టిన వారు ఉన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్ 1 నోటిఫికేషన్ 503 పోస్టులకు జారీ అయింది. దాదాపు మూడు లక్షల ముప్పై వేల మంది దరఖాస్తు చేశారు. వారికి గత ఏడాది అక్టోబరు 16న గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు రెండు లక్షల ఎనభైఆరు వేలమంది అభ్యర్థులు హాజరు కాగా ఫలితాల అనంతరం మెయిన్స్‌కు ఇరవై ఐదువేల యాభై మందిని మాత్రమే ఎంపిక అయ్యారు. ఈ దశలో పరీక్షా ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు వెలుగు చూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరీక్షను నిర్వహించిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులే ఈ లీకులో కీలకపాత్ర వహించారని ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు లోతుకు వెళ్లేకొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. కోట్లాది రూపాయలు చేతులుమారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉంది. ఇప్పటివరకు వంద మందికి పైగా దీనికి బాధ్యులైన వారిని, పేపర్లు కొని పరీక్షలు రాసినవారిని పోలీసులు అరెస్టు చేసారు. దీంతో పరీక్షలు రద్దు చేసారు. మళ్లీ రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తానికి ఎవరో చేసిన నేరానికి తాము శిక్ష అనుభవిస్తున్నామని ఈ లక్షలాదిమంది నిరుద్యోగులు బాధపడుతూనే మళ్లీపరీక్షలకు సమాయత్తమై రాసారు. అయితే పరీక్షల నిర్వహణ సమయంలో నిబంధనలు పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులే కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరి పిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జివారి వాదనలతో ఏకీభవిస్తూ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని తీర్పునిచ్చింది. దీంతో ఒక్కసారిగా నిరుద్యోగులు నిరాశానిస్పృహల్లో మునిగిపోయారు. టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జ్ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టు బెంచిని ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచి కూడా సింగిల్‌జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఇప్పుడు ప్రభుత్వ టీఎస్‌పీఎస్‌సీ సుప్రీం కోర్టును ఆశ్రయించే విషయం పరిశీలిస్తున్నట్లు సమాచారం. మళ్లీ పరీక్షలకు సిద్ధం కావడమంటే నిరుద్యోగుల పరిస్థితి ఎలా వుంటుందో అర్థంచేసుకోవచ్చు. ఇప్పటివరకు ఇన్ని అవకతవకలకు కారణమైన టీఎస్‌పీఎస్సీ పెద్దలపై చర్యలు తీసుకోకపోవడంపై అనేక విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఏదిఏమైనా నిరుద్యోగుల విషయంలో ఎంతో కీలకమైన గ్రూప్ 1 పరీక్షల్లో రెండు సార్లు వైఫల్యం చెందడం మాత్రం ఏ కోణంలో చూసినా సమర్థనీయం కాదు. ఇలాంటివి నిరుద్యోగుల్లో అసంతృప్తి, ఆవేదనలు పెంచుతున్నాయి. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీ యువకులే కాదు నిరక్షరాస్యులు కూడా నిస్పృహకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో వున్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవ సాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితు ల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం వుంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఈ ప్రశ్నాపత్రాల లీకులు నిరుద్యోగుల లేత మనసులను గాయపరుస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం వున్న యువతీ యువకుల్లో కొందరు పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడేవారు కూడా లేకపోలేదు. ఇక తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరం. తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి ఏళ్లతరబడి తమ బిడ్డలకు శిక్షణల కోసం వ్యయం చేస్తున్న ఆ తల్లిదండ్రుల మానసిక వేదన ఎలా ఉంటుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నది. అందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. పరీక్ష నిర్వహణలో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా త్రికరణ శుద్ధిగా వ్యవహరించే ప్రయత్నం చేయాలి. ఏ కోణంలో చూసినా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# సామాజిక న్యాయానికి బాట వేసిన బీహార్

డాక్టర్ తిరునవారి శేషు

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా చేపట్టిన బీహారీ జాతి ఆధారిత గణన నివేదికను అక్టోబరు రెండున గాంధీ జయంతి నాడు విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం మొత్తం 13.07కోట్ల బీహార్‌జనాభాలో ఒబిసిలు 3.50 కోట్లు (27 శాతం) ఎంబిసిలు 4.70 కోట్లు (36 శాతం) అంటే ఇతర వెనుకబడిన తరగతులు అత్యంత వెనుకబడిన తరగతులు మొత్తం జనాభాలో 63శాతంగా ఉన్నారు. ఎస్సీలు 2.6 కోట్లు (20 శాతం) ఎస్టీలు 22 లక్షలు (1.6 శాతం) ఇతరులు 15.5 శాతంగాఉంటే మతలవారీగా హిందువులు 81.99శాతం ముస్లిం మైనార్టీలు 17.7 శాతంగా ఉన్నారు. బీహార్‌లోని మొత్తం 38 జిల్లాల్లో మొదటి దశలో జనాభాకు సంబంధించిన వివరాలు రెండవ దశలో జనాభా ఆర్థికసామాజిక అంశాలను సేకరించారు. ఒక రాష్ట్రం ఇంతసవివరమైన జనాభా లెక్కలను సేకరించడం స్వతంత్ర భారతచరిత్రలో ఇదే ప్రథమం. సహజంగాజనాభా లెక్కలు సేకరించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే కానీ సామాజిక ఆర్థిక న్యాయమే లక్ష్యంగా అన్ని అవాంతరాలను కోర్టుల అవరోధాలను అధిగమించి బీహార్ రాష్ట్రప్రభుత్వం కులాల ఆధారంగా జనాభాలెక్కలు సేకరించడం ఒక సామాజిక విప్లవాత్మక ప్రయోగంగానే చెప్పాలి. బ్రిటిష్ పాలనా కాలంలోనే 1881 నుండి దేశంలో ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1931 వరకు జనగణనలో భాగంగా కులగణన చేపట్టేవారు కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి2011 వరకు జనాభా లెక్కలను సేకరించినా కులాలను గడించడం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే పరిమితం చేశారు. 2011లో జనాభా లెక్కల సేకరణలో భాగంగా సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సెస్‌ని సేకరించినా సమాచారం సమగ్రంగా లేదని కులాల వారి జనాభాను బయట పెట్టలేదు. దశాబ్దాలుగా బలహీనవర్గాలు ఇతర వెనుకబడిన వర్గాలవారు జనాభాల లెక్కల్లో కులగణనను కూడా చేపట్టాలని ప్రభుత్వాలనుడిమాండ్ చేస్తున్నా కులగణనకు పార్టీలుగా మద్దతిచ్చినా ప్రభుత్వాలుగా కులగణనను చేపట్టకపోవడం శోచనీయం. కానీ సామాజికన్యాయ సిద్ధాంతానికి కట్టుబడి బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్ర జనాభాలో ఏ కులం, ఏవర్గం జనాభా ఎంత? వారి ఆర్థిక స్థితిగతులను కూడా లెక్కించడం జనగణనలో ఒక కొత్తఒరవడిని సృష్టించి నట్లే. బీహార్‌తోపాటు మరొక నాలుగురాష్ట్రాలు ఒడిశా, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు కూడా కులగణనకి పూనుకోవడం ఆహ్వానించదగిన పరిణామమే. ఈరాష్ట్రాలు చూపిన మార్గంలోనే దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేయడం ద్వారా మెజార్టీవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొన వారి డిమాండ్‌ని నెరవేర్చినట్లు అవుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడు దశాబ్దాల కాలంలో కుల ఆధారిత జనాభా లెక్కల సేకరణ చేపట్టకపోవడం వలన జనాభాలో అత్యధిక శాతం జనాభాకల ఇతర వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయలేకపోయాం కాబట్టి జనగణనలో బలహీనవర్గాల కులగణనను కూడా చేపట్టాలని వెనుకబడిన తరగతులు డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేపట్టడం వలన ఏ కులం, ఏవర్గం జనాభా ఎంతో అంచనావేయడం వలన అసమానతలస్థాయిన తెలుసుకోవడమేకాదు ప్రభుత్వవిధానాలరూపకల్పనికి నిధులు కేటాయింపునకు సంక్షేమ పథకాల అమలుకి వనరుల పంపిణీకి విద్యాఉద్యోగాలలో రిజర్వేషన్లు మెరుగ్గా అమలు చేయడానికి అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలను అందచేయడానికి అసలైనవెనుకబడిన వారిని గుర్తించడానికి కులగణన సహాయపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజార్టీప్రజల ప్రయోజనాలను కాపాడటానికి కులగణన దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దేశంలో 2600 ఇతర వెనుకబడిన కులాలు ఉంటే వాటిలో 37శాతం కులాలు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు పొందలేదని జస్టిస్ రోహిణి కమిటీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను అందచేసింది. కనీసం కులగణనతోనైనా మా వెనుకబడితనం ప్రపంచానికి తెలుస్తుందని బలహీనవర్గాలు ఆశిస్తున్నాయి. కాబట్టి బీహార్ బాటలోనే ఇతరరాష్ట్రాలు, భారతప్రభుత్వం కూడా కులగణనను చేపట్టి సామాజిక, ఆర్థికన్యాయానికి కృషి చేయాలి. ●

# పడకేసిన సర్కారు వైద్యం

ఐ.ప్రసాదరావు

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం మహారాష్ట్రలోని నాందేడ్, థానే వంటి పట్టణాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడుతూ ఉండటం చూస్తుంటే దేశంలో ప్రభుత్వ వైద్యరంగం ఎంత బలహీనంగా ఉందో తెలుస్తుంది. గతంలో కరోనా కాలంలో కూడా దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యరంగం నాసిరకంగా ఉందని బహిర్గతం అయినా, అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ వైద్యరంగానికి సరైన ప్రాధాన్యత, నిధులు, మౌలిక సదుపాయాలు, సరిపడా డాక్టర్లు, నర్సులు, ఆస్పత్రులు, మందులు సమకూర్చుకోలేకపోవడంతో వందల సంఖ్యలో రోగుల ప్రాణాలుగాల్లో కలిసిపోతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి సాధించాలి అంటేవిద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించి ముందుకు సాగుతున్నా, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు మాత్రం ఓట్లు దండుకునే పథకాలకే ప్రాధాన్యం ఇవ్వడం హాస్యాస్పదం. ప్రపంచంలో నెదర్లాండ్స్, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో ప్రభుత్వ వైద్య రంగం బలోపేతంగా ఉంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారు. దీనికితోడు నార్డిక్ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లో గత దశాబ్దకాలంగా ముందు వరుసలో ఉండటానికి ప్రధాన కారణం విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడమే అని తేటతెల్లమైంది. దీనికి విరుద్ధంగా మనదేశంలో ఈ రెండు రంగాల్లో భారీ ఎత్తున కార్పొరేట్స్ ప్రవేశించారు. ప్రైవేటీకరణను ప్రభుత్వాలు ప్రోత్సహించడం గమనార్హం. దీంతో ముఖ్యంగా దేశంలో పేదవర్గానికి చెందిన వారికి ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం, వసతులు, మందులు దొరక్క మృత్యువాతపడుతున్నారు. ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేస్తున్నా పేదలకు, బడుగు, బలహీన గిరిజనులకు అందరికీ వైద్యం అందుబాటులో లేక అనారోగ్యాలు సోకినప్పుడు ఊపిరిలు గాల్లో కలిసిపోతున్నాయి. నేటికీ అనేక గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో సరైన రహదారులు, ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో డోలీల్లో అనారోగ్యవంతులను, గర్భిణీ స్త్రీలను మోసుకుంటూపోతున్న సంఘటనలు కోకొల్లలుగా కనపడుతున్నాయి. కొన్ని సమయాల్లో దారిలో ప్రాణాలు కోల్పోవడం మరికొన్ని సందర్భాల్లో దారిలోనే, రోడ్డుపక్కన ప్రసవాలు జరుగుతున్న వైనం ఈ 76 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో మనం సాధించిన ప్రగతి విశ్లేషణ చేసుకోవాలి. దేశ ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, తిండి, గుడ్డ, గూడు సమకూర్చడంలో ఇప్పటివరకూ పాలించిన పాలకులు తమ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్డు పారదర్శకంగా ప్రజల



ముందర ఉండాలి. లోపాలు సరిచేసుకుంటూ ముందుకు సాగాలి. అంతేగానీ ఎన్నికల ముందు ధరలు తగ్గించడం, కొత్త కొత్త పథకాలు ప్రకటించి ప్రజలను మోసం చేయడం మానుకోవాలి. వందే భారత్ రైళ్లు ఎవరికి లాభం? అభివృద్ధి ముసుగులో పేదలకు అన్యాయం చేయడమే కదా? ప్యాసింజర్ రైళ్లు రద్దు చేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు తగ్గించడం ఏమీ ఈ దుర్నీతి. కార్పొరేట్ వ్యక్తులకు ప్రోత్సాహం పేరుతో భారీఎత్తున రాయితీలు ఇవ్వడం మానుకోవాలి. ప్రస్తుతం దేశంలో ప్రజలకు సరిపడే వైద్యులు, నర్సులు ఆస్పత్రులు మందులు ఉన్నాయా? ఇంకా ఎంత అవసరం బేరీజు వేసుకుని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలి. వైద్య కళాశాలల సంఖ్య పెంచాలి. తక్కువ ఖర్చుతో కూడిన మందుల ఉత్పత్తి చేపట్టాలి. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు వసతులు ఏర్పాటు చేయాలి. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కాలుష్య నియంత్రణ చేపట్టాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు మొక్కుబడిగా చేపట్టరాదు. వైద్య సిబ్బందికి తగు శిక్షణ, ఆధునిక సౌకర్యాలు సమకూర్చాలి. ముఖ్యంగా మానవ వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పారా మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పారిశుధ్య యంత్రాలు కొనాలి. ముఖ్యంగా అన్ని కేటగిరీ ఉద్యోగ, కార్మికులకు నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. సీజనల్ వ్యాధులపై ముందుగా అవగాహన, చైతన్య కల్పించాలి. ఈగలు, దోమలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి. మురుగు కాల్వలు తరచూ శుభ్రం చేయాలి. డ్రైయినేజీ నీరు, వర్షం నీరు నిల్వలేకుండా చూడాలి. ప్రజలు కూడా తమ తమ పరిసరాల్లో, పనిచేసే ప్రాంతాల్లో పరిశుభ్రతకు అందరూ కలిసి కృషిచేయాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంలో ప్రైవేటీకరణకు స్వస్తిపలకాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. వైద్య పరిశోధనకు, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్లో నిధులు పెంచాలి. ఫార్మాస్యూటికల్ కంపెనీలకు అవసరమైన ముడి సరుకు ఇక్కడే తయారు చేసుకునే విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలందరికీ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలి. దేశంలో చాలా మంది ప్రజలు తమతమ ఆదాయంలో ఎక్కువ భాగం విద్యావైద్యం కోసం ఖర్చు చేయడం వల్ల వారివారి ఆర్థిక పరిస్థితి క్షీణించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దేశం వెనుకబడిపోతుంది. ఇకనైనా పాలకులు ఆరోగ్య భారత్ ద్వారానే భారత్ సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని భావించి, తగురీతినా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి. పైపైసంఖ్యలు, ర్యాంకులు, నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పదిబహుళ అంతస్తుల భవనాలు అభివృద్ధి అని అనుకుంటే పొరపాటే అవుతుంది. ఇది వాస్తవం కూడా. ●

# సిక్కింలో వరదలతో భారీ ప్రాణనష్టం



## డ్యామ్ నిర్మాణంపై సిఎం సంచలన కామెంట్లు

**గ్యాంగ్‌టక్, అక్టోబరు 6:** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 40కి చేరుకోగా వారిలో 22 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. అదేవిధంగా 22 మంది ఆర్మీ అధికారులు సహా గల్లంతయిన వారి సంఖ్య 98కి పెరిగింది. ఈ నేపథ్యంలో వరదలపై సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాసిరకం నిర్మాణం కారణంగా సిక్కింలోని చుంగుతాంగ్ డ్యామ్ కొట్టుకుపోయిందన్నారు. కాగా, సిక్కిం సిఎం ప్రేమసింగ్ తమాంగ్ మాట్లాడుతూ డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి. క్లౌడ్‌బర్స్టింగ్ కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో డ్యామ్ పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. 1200 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్ట్ కూడా వరదల కారణంగా కొట్టుకుపోయినట్లు స్పష్టం చేశారు. ఇది సిక్కిం రాష్ట్రానికి భారీ నష్టాన్ని కలిగించిందని చెప్పుకొచ్చారు. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. తీస్తాపై 13 వంతెనలు కొట్టుకుపోయాయని తమాంగ్ వివరించారు. ఇదిలా ఉండగా ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 ఏళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు శాటిలైట్ ఫొటోలు వివరిస్తున్నాయి ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసుకునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచుపెళ్లలు విరిగిపడినా ఇవి గట్లు తెంచుకుని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండటంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ 'విధానపర నిర్ణయాలను' అడ్డుకోలేం: సుప్రీం



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బీహార్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనకు సంబంధించి తదుపరి సమాచారాన్ని వెల్లడించకుండా నిరోధించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనే విధానపరమైన నిర్ణయాన్ని అడ్డుకోలేమని స్పష్టంచేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్ల విచారణు 2024 జనవరికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వేను సమర్థిస్తూ ఆగస్టు 2న పాట్నా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ యూత్ ఫర్ ఈక్వాలిటీ,' ఏక్ సోచ్ ఏక్ ప్రయాస్' అనే స్వచ్ఛంద సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. వీటిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టీ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం ఇటీవల సర్వే వివరాలు వెల్లడించిందని పిటిషనర్ తరపు న్యాయవాది అపరాజితా సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని దీనిపై స్టే ఇవ్వాలని వాదించారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ 'రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాన్ని అడ్డుకోలేం.

అది తప్పిదమే అవుతుంది. ఒకవేళ డేటాకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే, దాన్ని పరిశీలనలోకి తీసుకుంటాం. ఇటువంటి సర్వే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, తదితర అంశాలను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి తదుపరి సమాచారాన్ని ప్రకటించకుండా యధాతథ స్థితిని పిటిషనర్ కోరినప్పటికీ, సుప్రీం ధర్మాసనం అందుకు నిరాకరించింది. ఈ క్రమంలో పిటిషనర్ల సవాలుపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.

# స్నేహితులకు సమస్యలు వద్దనే భారత్‌కు రాలేదు: పుతిన్



**సోచి, అక్టోబరు 6:** భారత్, రష్యా మధ్య విభేదాలు సృష్టించేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం తమ పౌరుల ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోందని, అందువల్ల పశ్చిమ దేశాల కుతంత్రాలు ఆ దేశంపై పనిచేయవన్నారు. సోచి నగరంలోని రష్యన్ బ్లాక్ సీ రిసార్ట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు.ఎపశ్చిమ దేశాలు తమ గుత్తాధిపత్యాన్ని అంగీకరించని ప్రతి దేశాన్ని శత్రువుగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ సహా అన్ని దేశాలు ప్రమాదంలోనే ఉన్నాయి. కానీ భారత ప్రభుత్వం తమ దేశ ప్రజయోనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోంది. అది స్వతంత్ర దేశం. అందువల్ల రష్యా నుంచి ఢిల్లీకి దూరం చేసే ప్రయత్నాలు, అర్థం లేని చర్యలే' అని పుతిన్ పశ్చిమ దేశాలపై విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కో నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఐరోపా సమాఖ్య వంటి పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ భారత్ రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ నిర్ణయాన్ని కొన్ని దేశాలు తప్పుబట్టాయి. ఈ పరిణామాలపైనే పుతిన్ స్పందిస్తూ పశ్చిమ దేశాలను దుయ్యబట్టారు. ఇక భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంతో పాటు దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరుకాకపోవడంపై పుతిన్ తాజాగా స్పందించారు. తన వల్ల ఆ సదస్సులు' పొలిటికల్ షో'గా మారకూడదనే తాను ఆ సమావేశాలకు గైర్హాజరైనట్లు తెలిపారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలను సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీపై పుతిన్ మరోసారి ప్రశంసలు జల్లు కురిపించారు. మోడీ నాయకత్వంలో భారత్ మరింత బలంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. రష్యా మాదిరిగానే భారతీయులు కూడా ప్రపంచవ్యాప్తంగా తమ ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడినందుకుగానూ ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసిన విషయం విదితమే. దీంతో ఐసిసి సభ్య దేశాల్లో ఆయన పర్యటిస్తే అరెస్టు చేసే అవకాశాలుంటాయి. అందుకు ఆయన రష్యా నుంచి ఏ దేశానికి వెళ్లట్లేదు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 39 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,243కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,846 మంది కోలుకోగా 363మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,668కి చేరగా,80,23,006 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,325కి చేరింది.అందులో 68,35,256 మంది కోలు కున్నారు.72,043మంది మరణించారు.

# అంతరిక్ష విజ్ఞానం అందరి ముందుకు

## - స్పేస్ గురించి ఇస్రో విస్తృత ప్రచారం




**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 6 ప్రభాతవార్త** అంతరిక్ష విజ్ఞానం అందరి ముందు ఉంచడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఉపయోగించుకుంటోంది. ముఖ్యంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు వరల్డ్ స్పేస్ వీక్‌ను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యాన వివిధ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు, సామాన్యులకు సైతం అంతరిక్ష విజ్ఞానం గురించి తెలియజేస్తున్నారు. షార్ శాస్త్రవేత్తలు శుక్రవారం కూడా పలుచోట్ల సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు. ముఖ్యంగా తమిళనాడు, ఒరిస్సాలలో రాకెట్లు, ఉపగ్రహాల విజ్ఞాన ప్రదర్శనలు తిలకించడానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ ఆలయం వద్ద షార్ శాస్త్రవేత్తలు అక్కడి సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులతో కలిసి స్పేస్ వాక్ నిర్వహించారు. తమిళనాడులోని విల్లుపురంలో ఎగ్జిబిషన్‌తో పాటు వర్షంలోనూ ప్రదర్శన కొనసాగింది. కోయంబత్తూరు, కొంగునాడు సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలోనూ శుక్రవారం కళాశాలల పిల్లల కోలాహలంతో కార్యక్రమం నిర్వహించారు. తిరుచ్చిలో జమాల్ మొహమ్మద్ కాలేజి వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ఇప్పటిదాకా ఇస్రో ప్రయోగించిన వివిధ రాకెట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఏపీలోని రాజమండ్రిలో అయితే అట్టహాసంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొత్తంమీద షార్ శాస్త్రవేత్తలు తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి పలు చోట్లకు వెళ్లి అక్కడ భారత విజ్ఞాన సంపద గురించి బడి పిల్లలతో తమ అనుభవాలను పంచుకుంటూ ఇటీవల జరిగిన చంద్ర, సూర్య గ్రహాల పరిశోధనలు, త్వరలో జరగనున్న గగన్‌యాన్ ప్రయోగం గురించిన విశేషాలు పంచుకుంటున్నారు.

# నాసిరకం నిర్మాణంతోనే డ్యామ్ కొట్టుకుపోయింది!

## సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్


**సిక్కిం, అక్టోబరు 6:** నాసి రకం నిర్మాణం సిక్కింలోని చుంగ్‌తాంగ్ డ్యామ్ కొట్టుకు పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ వెల్లడించారు. దీనికి తోడు బుధవారం ఒక్కసారిగా కుంభవృష్టి కురవడంతో లోనాక్ సరస్సులో నీటిమట్టం భారీగా పెరిగిపోయింది. దీంతో వరద మొత్తం చుంగ్‌తాంగ్ డ్యామ్ వైపు మళ్లింది. ఈ కారణంగా డ్యామ్ తెగి దిగువ ప్రాంతాలపైకి వరద పోటెత్తింది.' డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి' అని ముఖ్యమంత్రి తమాంగ్ వెల్లడించారు. ఈ వరదల్లో ఎన్‌హెచ్-10 జాతీయ రహదారి పలు ప్రాంతాల్లో దారుణగా దెబ్బతింది. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 యేళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1990లో ఇది 0.42 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2019 నాటికి ఇది 1.35 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దీనిలో 6.5 కోట్ల క్యూబిక్ అడుగుల నీరు నిల్వ ఉంది. ఇది ఎప్పుడో పెను వరదలకు కారణం అవుతుందని 2021లో బెంగళూరు ఐఐఎంకు చెందిన ఓ రీసెర్చర్ హెచ్చరించారు. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చెబుతున్నాయి. ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసుకునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచు పెళ్లలు విరిగిపడినా, ఇవి గట్లు తెంచుకొని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండడంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉంది. ఈ సరస్సుల సమీపంలో హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాదకరంగా మారిందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాద కరంగా మారిందని, పర్యావరణవేత్తలు చెబుతున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రో పవర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.



# రాజస్థాన్‌లో మొదటి వారసత్వ రైలు ప్రారంభం

**జైపూర్, అక్టోబరు 6:** రాజస్థాన్‌లో మొదటి హెరిటేజ్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. 150 యేళ్లనాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ రైలు పాలీ జిల్లాలో మార్వార్ ప్రాంతం నుంచి ఖామ్లిఘాట్ వరకు ప్రయాణించనుంది. ప్రముఖ చారిత్రక ప్రదేశాలను కలుపుతూ పర్యటన సాగుతుంది. అందమైన లోయల గుండా సాగే ఈ ప్రయాణం భారత రైల్వే చరిత్ర, వారసత్వ సంపదను ప్రతిబింబిస్తుంది. ఈ హెరిటేజ్ రైలులో 60 మంది ప్రయాణికులు ప్రయాణించ నున్నారు. పర్యటక ప్రదేశాలను చూడడానికి ట్రైన్‌లో పెద్ద ద్వారాలు ఏర్పాటు చేశారు. గోరమ్ ఘాట్ (రాజస్థాన్ మినీ కశ్మీర్), భిల్ బేరీ వాటర్‌ఫాల్ వంటి ప్రదేశాలను కలుపుతూ రైలు ప్రయాణం సాగుతుంది. రైలు రూపకల్పన 150యేళ్ల నాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబింబిస్తుంది. మార్వార్ జంక్షన్ వద్ద ఉదయం 8:30కు ప్రారంభమైన ఈ రైలు కామ్లిఘాట్ వద్దకు ఉదయం 11 గంటలకు చేరుతుంది. వారానికి నాలుగు సార్లు ఈ రైలు ప్రయాణం ఉంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ హెరిటేజ్ రైలు, సాయంత్రం 5:30కి మార్వార్ చేరుతుంది. హెరిటేజ్ రైలు ప్రయాణానికి ఒక్కో టిక్కెట్‌కు రూ. 2వేల వరకూ చేయనున్నారు. హెలిటేజ్ రైలు ప్రారంభం సందర్భంగా బిజెపి ఎంపి దివ్యా కుమారి తన మొదటి ప్రయాణం అద్భుతంగా ఉందని వెల్లడించారు. యుఎన్ఇఎస్‌సిఒ భారత్‌లో నాలుగు రైల్వే లైన్లకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించింది. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే, కల్కా సిమ్లా రైల్వే, ఛత్రపతి శివాజీ టెర్మినస్, ముంబైలు అందులో ఉన్నాయి. మథెరన్ లైట్ రైల్వే, కాంగ్రా వ్యాలీ రైల్వే తాత్కాలిక జాబితాలో ఉన్నాయి.

# ప్రిగోజిన్ శరీరంలో గ్రెనేడ్ శకలాలు.. పుతిన్ వెల్లడి



**మాస్కో, అక్టోబరు 6:** రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ బాస్ ప్రిగోజిన్ మరణం దర్యాప్తుపై తొలసారి ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ బహిరంగంగా స్పందించారు. విమాన ప్రమాద అనంతరం ప్రిగోజిన్ సహా దానిలో ప్రయాణిస్తున్న వారి శరీరాల్లో గ్రనేడ్ శకరాలు లభించాయని వెల్లడించారు. పుతిన్ తన వార్షి సమావేశం సందర్భంగా విలేకర్లకు ఈ విషయాన్ని వెల్లడించారు. ఆగస్టులో మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ మధ్యలో ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయింది. అతడి వాగ్నర్ దళం రష్యా సైనిక నాయకత్వంపై తిరుగుబాటు చేసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటు చేసుకొంది. ఈ ఘటనలో క్రెమ్లిన్ హస్తం ఉందని పశ్చిమ దేశాలు ఆరోపించాయి. కానీ తాజాగా పుతిన్ మాత్రం విమానం బయట నుంచి దాడి జరగలేదని వెల్లడించారు. ఈ విషయాన్ని తనకు దర్యాప్తు కమిటీ అధిపతి కొన్నాళ్ల క్రితం వాలిదాయ్ డిస్కషన్ క్లబ్‌లో వెల్లడించారన్నారు. ప్రిగోజిన్ సహా మిగిలిన వారి శరీరాల్లో గ్రనేడ్ శకలాలు కనిపించాయన్నారు. కుట్ర కోణం సహా అన్ని రకాలుగా దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు పుతిన్ ఈ దర్యాప్తు బృందం తీరును కూడా తప్పుబట్టారు. మృతులకు మద్యం, డ్రగ్ టెస్టులు నిర్వహించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు ఐదు కిలోగ్రాముల కొకైన్‌ను గతంలో వాగ్నర్ కార్యాలయం నుంచి స్వాధీనం చేసుకొన్న విషయాన్ని వెల్లడించారు.' ఆల్కహాల్ కోసం రక్త పరీక్ష చేయలేదు. గతంలో తిరుగుబాటు తర్వాత సెయింట్ పీటర్స్‌బర్గ్ ఆఫీస్‌లో ఎఫ్‌ఎస్‌బి తనిఖీలు నిర్వహించింది. ఆ సమయలో 10 బిలియన్ రూబుల్స్, ఐదు కిలోల కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు' అని పుతిన్ గుర్తు చేశారు. ప్రిగోజిన్ మరణం తర్వాత ఓ సందర్భంలో అతడి గురించి మాట్లాడుతూ జీవితంలో చాలా తప్పులు చేసినా, లక్ష్యాలను సాధించిన వ్యక్తిగా అభివర్ణించారు. అణు శక్తితో దూసుకెళ్లే సరికొత్త క్రూజ్ క్షిపణిని తాము విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంధించిన అంతర్జాతీయ ఒడంబడిక నుంచి తాము వైదొలిగే అవకాశాలు ఉన్నాయని కూడా తెలిపారు. దాదాపు 30యేళ్ల తర్వాత అణ్వాయుధ పరీక్షిలు నిర్వహించే అంశాన్ని కొట్టిపారేయలేమని వెల్లడించారు. బురెవెస్త్నిక్ క్రూజ్ క్షిపణి రేంజి కొన్ని వేల మైళ్లు ఉంటుందన్నారు. అదే సమయంలో రష్యా అణుశక్తిని మరోసారి ప్రపంచానికి గుర్తుచేశారు. తమ దేశంపై దాడి జరిగితే,వందల కొద్ది క్షిపణులు ఏకకాలంలో గాల్లోకి లేచి ఒక్క శత్రువు కూడా మిగలకుండా వేటాడతాయని హెచ్చరించారు.

# ఖర్గే, రాహుల్‌ను కలిసిన శరద్‌పవార్



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్‌పవార్ న్యూఢిల్లీలోని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలుసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ కూడా వీరితో చేరారు. వీరి సమావేశం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. అయితే ఎన్సీపి పేరు, గుర్తుకు సంబంధించిన అంశంపై ఎన్నికల కమిషన్ ముందు తన వాదన వినిపించేందుకు శరద్ పవార్ ఢిల్లీలో ఉన్నారు. అజిత్ పవార్ వర్గం సైతం పార్టీ పేరు, గుర్తును క్లెయిమ్ చేస్తుండటంతో ఆయన వర్గం సైతం ఎన్నికల కమిషన్ ముందు విచారణకు హాజరుకానుంది. ఇటు శరద్‌పవార్, అటు అజిత్ పవార్ తమ వాదనలకు బలం చేకూర్చే డాక్యుమెంట్లను ఇసికి సమర్పించాల్సి ఉంది. ఈ కేసు ఇసిఐ ముందు తొలిసారి విచారణకు వస్తోంది. దీనికి ముందు, ఇరు వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు హాజరుకావాలని ఇసిఐ వీరికి నోటీసులు పంపింది. ఇటీవల ఎన్సీపిలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్‌పవార్ తన వర్గానికి చెందిన 8 మంది ఎమ్మెల్యేలతో శివసేన, బిజెపి సారథ్యంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్, క్యాబినెట్ మంత్రులుగా ఆయన వర్గం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. తమ వెంట 42 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, తమదే అసలైన ఎన్సీపి అని అజిత్ వర్గం వాదనగా ఉంది. అయితే ఎన్సీపి వ్యవస్థాపకుడు ఎవరనేది మహారాష్ట్ర ప్రజలకే కాకుండా యవద్దేశానికి తెలుసునని, పార్టీని వీడిన వారికి పార్టీతో సంబంధం లేదని శరద్‌పవార్ తెగేసి చెబుతున్నారు.

# టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు

## ఇంకా కాల్పులు జరుపుతాం వీడియోలో విద్యార్థుల బెదిరింపు!

**లక్నో, అక్టోబరు6:** ఇద్దరు విద్యార్థులు ఒక టీచర్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. తాము గ్యాంగ్‌స్టర్లమని పేర్కొన్న ఆ యువకులు ఆ టీచర్‌పై ఇంకా 39 సార్లు కాల్పులు జరుపుతామని వీడియోలో బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖండౌలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మలుపూర్‌లో సుమిత్‌సింగ్ అనే వ్యక్తి ఒక కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అతడి కోచింగ్ సెంటర్‌లో చదివిన ఇద్దరు విద్యార్థులు ఆ టీచర్‌ను బయటకు పిలిచారు. వెంట తెచ్చిన గన్‌తో ఆయనపై కాల్పులు జరిపారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. కాలికి బుల్లెట్ గాయమైన టీచర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు టీచర్ కాలుపై కాల్పులు జరిపి పారిపోయిన విద్యార్థులు అనంతరం ఒక రీల్ చేశారు. తమను తాము గ్యాంగ్‌స్టర్‌గా అందులో పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత తిరిగి వస్తా. ఆ టీచర్‌ను 40 సార్లు కాల్చుతా, ఇంకా 39 బుల్లెట్లు మిగిలి ఉన్నాయి అని ఒక విద్యార్థి అందులో పేర్కొన్నాడు. కాగా ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీచర్‌పై కాల్పులతో పాటు బెదిరింపు వీడియోపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం ఏడుగురు సజీవ దహనం



**ముంబై, అక్టోబరు 6:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గోరేగావ్ ప్రాంతంలో ఓ బహుళ అంతస్తుల నివాస భవంతిలో మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 40 మందికిపైగా గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారు జాముల ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వేకువజామున మూడు గంటల ప్రాంతంలో స్థానిక ఉన్నత్ నగరంలోని ఏడం తస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే భవనమంతా వ్యాపించాయి. సమాచార మందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మరో 40 మందికిపైగా గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అటు ముఖ్యమ ంత్రి ఏక్‌నాథ్ శిండే విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

# భారత్‌తో భాగస్వామ్యం కొనసాగుతుంది చైనా సవాలుగా నిలుస్తుంది: పెంటగాన్

**వాషింగ్టన్, అక్టోబరు 6:** భారత్‌తో బలమైన రక్షణ బంధాన్ని పెంపొందించుకొంటామని అమెరికా రక్షణ శాఖ కార్యాలయమైన పెంటగాన్ వెల్లడించింది. ఈ మేరకు పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ విలేకర్ల సమావేశంలో ప్రకటించారు' రక్షణ రంగంలో భారత్‌తో మా బంధానికి సంతోషిస్తున్నాం. ఈ బంధాన్ని భవిష్యత్తులో మరింత బలపర్చడంపై దృష్టిపెట్టాం. భవిష్యత్తులో మా రెండు దేశాలు కలిసి ఎలా ముందడుగు వేస్తాయో మీరు కూడా చూస్తారు' అని పాట్ రైడర్ వెల్లడించారు. మరోవైపు ఓ విలేకరి చైనా పరిస్థితిపై ఆయన్ను ప్రశ్నించగా, అమెరికా రక్షణ రంగానికి చైనా ఓ సవాలుగానే నిలుస్తుందని వెల్లడించారు. 1997లో భారత్-అమెరికా మధ్య రక్షణ కొనుగోళ్లు పెద్దగా ఏమీ లేవు.

# భారత్‌ను వీడిన కెనడా దౌత్యవేత్తలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** భారత్‌లో ఉన్న కెనడా దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించాలని కేంద్రం కోరిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కెనడా స్పందించింది. తమ దౌత్య వేత్తలను భారత్ నుంచి ఖాళీ చేయించింది. సింగపూర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు పరిణామాల అనంతరం దౌత్యవేత్తల సంఖ్యను సమానంగా ఉంచాలని భారత్ కోరిన నేపథ్యంలో కెనడా ఈమేరకు చర్యలు తీసుకుంది. భారత్‌లో ఉన్న కెనడా దౌత్య వేత్తలను దాదాపు 40 మంది వరకు బయటకు పంపించాలని భారత్ కెనడాకు హెచ్చరికలు జారీ చేసింది. ఇరుదేశాల్లో దౌత్యవేత్తలు సమాన సంఖ్యలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పింది. అక్టోబర్ 10 నాటికి చివరి గడువును విధించింది. అప్పటికీ ఖాళీ చేయకపోతే రక్షణను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసుపై ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ ఘాటుగా స్పందించింది. అయితే కెనడా దౌత్యవేత్తలు ఎంత మంది భారత్‌ను వీడారనేది మాత్రం స్పష్టంగా తెలియదు. కానీ వారిని మాత్రం సింగపూర్‌కు తరలించినట్లు కెనడాకు చెందిన ఓ మీడియా కథనం వెల్లడించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ట్రూడో వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడింది. అనంతరం ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# నేడు 'కాంతితో క్రాంతి' పిలుపు

## - ఇళ్లలో లైట్లు ఆఫ్‌చేసి 5నిముషాల పాటు కొవ్వొత్తులు వెలిగిద్దాం
## - చీకట్లను తరిమేద్దామని నారా బ్రాహ్మణి పిలుపు

అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని, ప్రజల భవిష్యత్తును నిర్వీర్యం చేసి తీసుకొచ్చిన చీకటిని తరిమికొట్టటానికి తెదేపా' కాంతితో క్రాంతి' అనే కార్యక్రమానికి పిలుపునిచ్చిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో అలముకున్న చీకట్లను దాన్ని కనిపెట్టనీయకుండా మనల్ని కళ్లు మూసుకో అని కొందరంటున్నారని, చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగలేదని అనుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. కానీ రాష్ట్రంలో చీకటిని తరమకొట్టే క్రాంతి మొదలైందని వాళ్లకు తెలీదన్నారు. మనమెందుకు చీకట్లో ఉండాలని, తెదేపా' కాంతితో క్రాంతి' అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా అక్టోబర్ 7వ తేదీ (నేడు) రాత్రి 7 గంటలకు ఇళ్లల్లోని లైట్లు ఆఫ్ చేసి బయటకు వచ్చి 5నిముషాలపాటు దీపాలు, సెల్‌ఫోన్ టార్చ్ లేదా కొవ్వొత్తులను వెలిగిద్దామని బ్రాహ్మణి పిలుపునిచ్చారు.

# 'స్కిల్' పూర్తి వాస్తవాలు



శుక్రవారం టిడిపి కార్యాలయంలో స్కిల్‌పై నిందలు వేయడమటే యువత భవితపై దాడిచేయటమే ' పుస్తకాన్ని ఆవిష్కంచిన అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు

అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబును 28 రోజులుగా జైల్లోనే ఉంచారని, ఆయన్ని అరెస్టు చేసినప్పటినుంచి నేటి వరకు జరుగుతున్న పరిణామాలు గమనిస్తే తెదేపా అధినేత ఏతప్పు చేయలేదనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకున్నారని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి దుష్ప్రచారం చేస్తూ, లేని అవినీతిని ఉన్నట్టు చూపే ప్రయత్నం చేస్తూనే ఉందని అన్నారు. శుక్రవారం' స్కిల్‌పై నిందలు వేయడమంటే యువత భవితపై దాడిచేయటమే' అనే పుస్తకాన్ని తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన పర్తివాస్తవాల ప్రతిరూపమే ఈ పుస్తకం అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు, జగన్ సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధం ఏంటని అన్నారు. రూ.3,300 కోట్ల అవినీతి అని విషప్రచారం చేసి, చివరకు రూ.27కోట్ల పార్టీఫండ్‌ను అవినీతి

సొమ్ముగా

భూతద్దంలో

చ ా ె ఎ

ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ వ్యవహారానికి సంబంధించి ఒక పుస్తకాన్ని ఆవిష్కరించామని, అలాగే ఫైబర్‌నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అంశాలను కూడ ప్రజలకు తెలి యజేసేందుకు వాటికి సంబంధించిన పూర్తిసమాచారంతో పుస్తకాలు విడుదల చేయబోతున్నామని తెలిపారు. తెలుగు దేశం పార్టీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు, జగన్‌సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధం ఏంటని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.. చంద్రబాబు ఏ తప్పుచేయలేదని మేం తొలినుంచి చెబుతున్నామని, కానీ పిచ్చి జగన్, పిచ్చిమంత్రులు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూ.3,300 కోట్ల అవినీతి జరిగిందని నోటికొచ్చిటన్టు మాట్లాడారని అన్నారు. తర్వాత రూ.330 కోట్ల అవినీతి అని కారుకూతలు కూశారన్నారు.

నిన్నటికి నిన్న ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు రూ.27కోట్లు టిడిపి ఖాతాకు వెళ్లాయంటున్నారని, పొన్నవోలు మతి చలించి పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ఆయన మాటల్నిబట్టి అర్థమవుతోందన్నారు. తెదేపా అకౌంట్‌కు వచ్చిన నిధులకు, ప్రభుత్వం చెబుతున్న అవినీతికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.. వచ్చిన నిధులకు లెక్కలున్నాయని, ఇలా వచ్చిన నిధులను అవినీతి సొమ్ము అనే దుస్థితికి ఈ ప్రభుత్వం, ఈసిఎం వచ్చారంటే వీరు ఎంత దిగజారిపోయారో అర్థం చేసుకోవాలన్నారు. సభ్యత్వాల ద్వారా పార్టీకి వచ్చిన సొమ్మని అవినీతి సొమ్ముగా చూపటం ఈ సిఎం, అతని మోచేతి నీళ్లుతాగే వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనమన్నారు. తెదేపా ఎపుడూ ప్రైవేటు వ్యక్తులు, ప్రజల నుంచి పార్టీ నిర్వహణ కోసం నిధులు సేకరించలేదని, పార్టీని స్థాపించిన దివంగత నందమూరి తారకరామారావుగారైనా, చంద్రబాబు అయినా కార్యకర్తల నుంచి సభ్యత్వరూపంలో వచ్చిన సొమ్ముతో పార్టీ కార్యకలాపాలు నిర్వహించారన్నారు.

పార్టీ ఏరకంగా నడుస్తోంది.. సభ్యత్వం ద్వారా వచ్చే సొమ్ము వివరాలను ఎప్పటికపుడు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా తెలియజేస్తున్నామన్నారు.. అలా వచ్చిన సొమ్మని అవినీతి సొమ్ముగా చూపి చంద్రబాబు ద్వారా లబ్దిపొందినవారే పార్టీకి నిధులిచ్చారని చెప్పటం ఈ పనికిమాలిన సిఎం, అతని మోచేతినీళ్లు తాగే వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనమని అచ్చెనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు నిమ్మల రామానాయుడు, దూళిపాళ్ల నరేంద్రకుమార్, బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ, ఎంఎస్ రాజు, పంతగాని నరసింహ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# ప్రసాద్‌బాబుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతిభా పురస్కారం



జగ్గయ్యపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఉపాధ్యాయుడు తూములూరి ప్రసాద్‌బాబును డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతిభా పురస్కారం వరించింది. గుంటూరులోని కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మాకినేని బసవ పూర్ణయ్య విజ్ఞాన కేంద్రం (విజయవాడ)లో ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు తలిదండ్రుల పేరుతో స్థాపించిన కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఎంపికచేసి పురస్కారాలు బహూకరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు చేతుల మీదుగా ప్రసాద్‌బాబు ఈపురస్కారం పొందారు. జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామ ఎంపిపి పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న ప్రసాద్‌బాబును పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

# అక్రమ కేసులకు మూలపురుషుడు చంద్రబాబునాయుడు: పేర్నినాని

విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి: రాజకీయాల్లో కుట్రలు,కుతంత్రాలు,అక్రమ కేసులకు మూలపురుషుడు చంద్రబాబునాయుడన్న విషయం దాయలేని నిజమని ఏపీ సమాచార శాఖా మాజీ మంత్రి పేర్ని వెంక ట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.స్కిల్‌స్కామ్ వ్యవహారంలో ఆయనను సీఐడీ అరెస్ట్ చేసింది.ఆయన నేరానికి తగిన లక్ష్యాలు చూపిందన్నారు.రూ.341కోట్లుపైగా ఈ స్కామ్‌లో డబ్బు డొల్లకంపెనీల పేరుతో చంద్రబాబుకు చేరిందన్నారు.అందులో రూ.27కోట్లు టీడీపీ అకౌంట్‌కు జమ అయిందన్నారు.నాని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు,నారా లోకేష్‌పై విరుచుకుని పడ్డారన్నారు.వ్యవస్థలను తమ ప్రభుత్వం మేనేజ్ చేసిందని,తాము నీతిమంతులమని,నారా లోకేష్ చెప్పుకుంటున్నాడన్నారు.ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు.రూ.వందల కోట్లు స్కామ్ జరిగింది,అందులో నీ పార్టీకి ఇంత చేరిందంటే ఆ విషయాన్ని తాము నిర్దోషులమంటానికి నిదర్శనమని లోకేష్ మాట్లాడుతున్నాడన్నారు.కేసుతో సంబంధం లేదన్న మాట తప్ప నేరం జరగలేదని చంద్రబాబు,లోకేష్ చెప్పగలరా ? అన్నారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయన తరపున న్యాయవాదులు,న్యాయకోవిదులు విజయవాడ పురవీధుల్లో తిరుగుతున్నారు. తమ ప్రతిభాపాటవాలను ఉపయోగించి కోర్టులో వాదిస్తుంటే నారా లోకేష్ మాత్రం ఢిల్లీలో 25 రోజులుగా తిరుగుతున్నాడన్నారు,ఆయన తల్లి,భార్య సెంటిమెంట్ ప్లే చేసి ప్రజలను పక్కదోవపట్టించాలనుకుంటున్నారన్నారు.ఎవరిని మేనేజ్ చెద్దామనని ఢిల్లీ వెళ్ళారు లోకేష్,మీకు సీఆర్పీ నోటీసులు ఇస్తారని తెలిసినా బెయిల్‌కి హడావిడి చేసారు.గంధం చెక్కల దొంగ వీరప్పన్ అక్రమ స్మగ్లింగ చేసి,అడవికి న్యాయం



చేస్తున్నాడన్నారు.40 ఏళ్ళ రాజకీయ జీవితంలో తగిన ఆధారాలతో చంద్రబాబు ఇప్పుడే దొరికాడన్నారు.ఈ కేసులో నేరం చేసినందునే తాను అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని ముందే చెప్పాడన్నారు.పైగా పీక్కోమన్నాడన్నారు.తన ముఖ్య అనుచరులను దొడ్డిత్రోవన విదేశాలకు పంపారన్నారు.పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లాలో అయిదురోజుల ఆటవిడుపు యాత్ర చేసారు.కొల్లేటిలో అమ్మవారి ఆలయాని వంతెన లేదన్నాడు.ఆయన వస్తే నేను కారులో వంతెన దాటించి అమ్మవారి దగ్గరకు తీసుకుని వెళ్తానన్నారు,కొల్లేరుపై తప్పుడు ప్రచారం సరికాదన్నారు.మేము ఏంచేసామో చూపిస్తాం రా అన్నారు.ఎన్డీఏని బయటకు వచ్చాను, బీజేపీ కంటే చంద్ర బాబు ముఖ్యమన్నాడు, ఇవ్వాళ ఎన్డీఏలో ఉంటానంటాడు, సీఎం జగన్ ఢిల్లీ ఎందుకు వెళ్ళారో తెలియని అజ్ఞాని పవన్ అన్నారు.ఆయన దేశ,రాష్ట్ర భద్రతకు సంబంధించిన కీలకంశాల కోసం వెళ్ళారు,ఇది బహిర్గతంమన్నారు.పవన్‌కు ఇది తెలియదా!.నీ ఆటవిడుపు యాత్రలో ఏమీ జరిగింది.జనం ఎందుకు స్పందించలేదు,మాట్లాడితే పాస్‌పోర్టు కావాలా? రాష్ట్రానికి రావడానికి పవన్ పాస్‌పోర్టు కావాలా? అని అడుగుతున్నారన్నారు.

# తిరుపతిలో జంట హత్యల కలకలం

## భార్య, బామ్మర్ది దారుణంగా హత్య

తిరుపతి క్రైం, అక్టోబర్ 6, ప్రభాతవార్త తిరుపతి నగరంలో ఓ ప్రైవేటు హోటల్లో శుక్రవారం జంట హత్యలు కలకలం, అలిపిరి సిఐ అబ్బన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన యువరాజ్, మనిషాకు సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడాది కాలంగా భార్యాభర్తలు ఇరువురికి కుటుంబ గొడవలు జరిగాయి. దీంతో యువరాజ్ భార్య పిల్లల్ని వదిలిపెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బయట పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సుమారు రెండు నెలల క్రితం భార్య మనిషాకి ఫోన్ చేసి మనం మాట్లాడుకుని సమస్య పరిష్కరించుకుందాం. పిల్లలను చూడాలని తీసుకొని రమ్మని పిలిచాడు. ఈ నేపథ్యంలో మనిషా ఇద్దరు కుమారులను తన సోదరుడు హర్షవర్ధన్‌ని తీసుకుని గురువారం తిరుపతికి చేరుకుంది. యువరాజ్ కపిల్ తీర్థం సమీపంలో ఎస్‌కె ఓరియన్ హోటల్‌లో 31 గదిని అద్దెకు తీసుకున్నాడు. భార్య, బామ్మర్ది పిల్లల్ని తీసుకుని హోటల్ గదికి వెళారు. రాత్రి సమయంలో భార్య మనిషా (30) బామ్మర్ది హర్షవర్ధన్ (25)తో గొడవపడి అతి దారుణంగా హత్య చేశాడు. హోటల్ నిర్వాహకులు సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం రయా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# అవినీతి చెత్తను ఊడ్చేయటం తథ్యం

## - చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న నిరసన దీక్షలు
## - 24వ రోజున భారీగా పాల్గొన్న టిడిపి శ్రేణులు



అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోపోలీసు వ్యవస్థ పూరి _గా నిర్వీర్యం అయ్యిందని, పోలీసు వ్యవస్థను జగన్ తన ప్రైవేటు సైన్యంలా మార్చుకుని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని తెదేపా శ్రేణులు మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపా శ్రేణుల ఆందోళన, నిరసన దీక్షలకు 24వ రోజుకు చేరాయి.. ఈసందర భంగా నేతలు మాట్లాడుతూ, అర్ధరాత్రి దొంగల్లా వచ్చి తెదేపా నేతలను అరెసు ్ట చేసు _న్నారని, అధికారంలో ఉండి పోలీసులు, పరదాలు చాటున్న తిరుగుతున్న ఏకైక సిఎంగా జగన్ రెడ్డి రికార్డులకెక్కారన్నారు.. చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నా ధైర్యంగా దర్జాగా ప్రజల్లో తిరిగారని అన్నారు. ఆ అక్కసుతోనే తపుడు కేసు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం అరాచకాలు, అక్రమాలు అంతమయ్యేరోజు త్వరలోనే ఉందన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో జగన్‌పార్టీకి దిమ్మతిరిగే తీర్పు ఇవ్వనున్నారని అన్నారు.. ఎన్ని కుట్రలుచేసినా చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైకాపాను గద్దెదింపే వరకూ పోరాటం ఆగదని తెదేపానేతలు పేర్కొన్నారు. ఈమేరకు బాబుతో నేను దీక్షల్లో భాగంగా 24వ రోజు రాష్ట్రవ్యాప్తంగా రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఆయా నిరసన కార్యక్రమంల్లో పొలిట్ బ్యూ ్యరో సభుయలు అశోక్ గజపతిరాజు, నిమ్మకాయల చినరాజప్ప, కిమిడి కళావెంట్రావు, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు, ఎంఎ షరీఫ్, రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షుడు కూనరవికుమార్, బుద్దా నాగజగదీవ్వరరావు, జ్యోతల నవీన్, కెఎస్‌జవహర్, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, మల్లెల రాజశేఖగౌడ్, బిటినాయుడు, బికెపార్థసారధి, గొల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), వేగుళ్ల జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామో ్మహన్‌రావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ఆలపాటి రాజా, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నాలక్ష్మీనారాయణ, భూమ అఃల ప్రియ, పల్లెరఘునాధరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల పార్టీ నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.



## విరాళాల సేకరణలో వైఎస్సార్సీ జాతీయస్థాయిలో 5వస్థానంలో ఎలా నిలిచిందో జగన్‌రెడ్డి చెప్పగలరా?

### టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

అమరావతి, అక్టోబర్6, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపాతో పోలిస్తే సగం కూడా కార్యకర్తలు లేని వైకాపా విరాళాల సేకరణలో జాతీయస్థాయిలో 5వ స్థానంలో, ప్రాంతీయంగా అగ్రస్థానంలో ఎలా నిలిచిందో జగన్‌రెడ్డి చెప్పగలరా? అని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. విరాళాలిచ్చే కంపెనీలకే ప్రత్యేకించి మీ ప్రభుత్వంలో ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రయోజనాలు ఎందుకు దక్కుతున్నాయని ఆయన నిలదీశారు. తెలుగు దేశం పార్టీ పుట్టుక, వైకాపా మాదిరిగా అవినీతి నుంచి అక్రమార్జన నుంచి జరిగింది కాదన్నారు.. ప్రజలసొమ్ము కొట్టేసినవారి మద్దతుతో టిడిపి పుట్టలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1200 బ్యాంకు ఖాతాల ద్వారా 60లక్షలకు పైగా క్రియాశీలక సభ్యులైన కార్యకర్తల ద్వారా పార్టీకి సభ్యత్వ రుసుముల రూపంలో నిధులు వచ్చాయన్నారు.. తప్పుడు సమాచారంతో అటు న్యాయస్థానాన్ని,

ఇటు ప్రజల్ని నమ్మించేందుకు జగన్‌రెడ్డి తాపత్రయపడుతున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా టిడిపికి వచ్చిన విరాళాల సొమ్మని అవినీతి సొమ్ముఅని చెప్పటం జగన్‌లాంటి అవినీతి పరుడికి చెల్లిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెల్ కంపెనీలు, క్విడ్‌ప్రోకో, ఇన్‌సైడ్ ట్రైడిగ్‌కు కేరాఫ్ అడ్రస్‌ఆ నిలిచిన జగన్‌రెడ్డి అవినీతి నుంచి పుట్టిన అతని పార్టీ అవినీత దోపిడీల కలయికగా నడస్తున్న అతని ప్రభుత్వం చంద్రబాబుపై,టిడిపిపై బురదజల్లటం సిగ్గుచేటని అన్నారు.

# జగ్గయ్యపేటకు 2024లో పాసింజర్ రైలు

## – ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త : సుధీర్ఘకాలంగా జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు నిరీక్షిస్తున్న పాసింజర్ రైలు కోరిక అతి త్వరలో తీరబోతుందని, ఆరు నుండి తొమ్మిది నెలల్లో ఈ కోరిక తీరబోతోందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, తిరుమల తిరుపతి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంతోషం వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దు పట్టణంగా అభివృద్ధి చెందుతున్న దశలో ఇంతవరకు గూడ్స్ రైళ్ళకు మాత్రమే పరిమితమైన రైల్వేస్టేషన్ అతి తొందరలో పాసింజర్ రైలు రాకతో కళకళలాడనుందని విప్ ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రైల్వేస్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం సందర్శించిన ఉదయభాను వంద గ్రామాలకు పైబడిన ప్రజలు జగ్గయ్యపేటకు ఎప్పుడు పాసింజర్ రైలు వస్తుందాని ఎదురు చూస్తున్నారని, తాము అవిశ్రాంతంగా చేసిన కృషికి ఫలితం రాబోతుందని అన్నారు. జగ్గయ్యపేటకు పాసింజర్ రైలు కావాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర రైల్వేశాఖ వారికి ప్రతిపాదనలు పంపి వాటిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న నేపథ్యంలో రైల్వేశాఖ మంత్రి, ఆశాఖ ఉన్నతాధికారులను కలుసుకోగా రూ.1,200ల కోట్లతో డిపిఆర్ కూడా అందివ్వటం జరిగిందన్నారు. పాసింజర్ రైలుకు సంబంధించి డబ్లింగ్ పనులు కూడా కొనసాగుతున్నాయన్నారు. కొత్తగా పది రైల్వే స్టేషన్లు రానున్నాయని, టెండర్లు పిలవటం కూడా పూర్తయ్యిందని అన్నారు. మోటమర్రి, జగ్గయ్యపేట, మేళ్ళచెరువు తదితర స్టేషన్లలో ప్లాట్‌ఫామ్స్ నిర్మించటానికి కూడా టెండర్లు పిలిచారన్నారు. రాబోవు సోమవారం రైల్వేబోర్డు సమావేశం ఉన్నందున అధికారులతో మాట్లాడేందుకు మరోసారి ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు. మోటమర్రి జగ్గయ్యపేట, విష్ణుపురం లైన్‌లను తప్పకుండా నడుపుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు.



జగ్గయ్యపేట రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను

# ఎలక్ట్రోల్ బాండ్స్ నిధులు ఏ విధమైన అవినీతి?

## ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షుడు నేతి మహేశ్వరరావు

విజయవాడ,,అక్టోబరు 6, ప్రభాతువార్త' : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేశారని అర్థమవుతోందన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ కేసులో ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో వచ్చిన కోట్ల రూపాయలను అవినీతి నిధులు అంటున్నారంటే, దేశంలో ప్రభుత్వాలు నచ్చినోళ్లకి కాంట్రాక్టులు ఇవ్వడం తద్వారా నిధులు ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో సేకరించడం చట్టబద్దత అన్నసంగతి మరచి, ఈ పరమానందయ్య శిష్యులు రాష్ట్ర ప్రజలను నెలరోజుల పాటు గొర్రెలను చేయడం కాక మరేమిటని ప్రశ్నించారు. ఎలక్ట్రోల్ బాండ్స్ వివరాలు 2021-22 వరకు చూస్తే బిజెపి - 5271 కోట్లు, కాంగ్రెస్ 952కోట్లు, వైఎస్సార్సీపి 330 కోట్లు, టిడిపి 112 కోట్లు, ఆరోపణలో ఉన్న నిధులు ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా 2018-19లో టిడిపి తీసుకున్నది 27.5కోట్లు, ఇవి అన్ని అందరిలాగే ప్రభుత్వం నుంచి కాంట్రాక్టు తీసుకున్న వాళ్ల నుంచి చట్టబద్దంగా తీసుకున్న పార్టీ నిధులన్నారు. ఇలా ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు తీసుకున్న కంపెనీలు ఆయా పార్టీలకు నిధులు ఇవ్వడం తప్పే అయితే బిజెపి మొదటి ముద్దాయి, కాంగ్రెస్ రెండో ముద్దాయి, వైఎస్సార్సీపి మూడో ముద్దాయి అవుతాయి. అన్ని పార్టీల అధినాయకుల మీద విచారణ



చేయాల్సిన అధికారులకు ఒక టిడిపి మీద అవినీతి ఆరోపణలు విచారణ అంటే రాజకీయాలకు లొంగి రాజ్యాంగం కల్పించిన బాధ్యతలను విస్మరించారా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ చెబుతున్నట్లు రాజ్యాంగ రక్షకులే రాజకీయ ఒత్తిళ్లతో భక్షకులు అవుతున్నారా" అన్న విధంగా విచారణ చేస్తున్న అధికారులు రాజ్యాంగంలో ఆర్టికల్ 309 ఇచ్చిన రక్షణని ఉపయోగించుకుంటూ ఎలక్ట్రోల్ బాండ్స్ గురించి కొంచెం కూడా ఆలోచన పరిజ్ఞానం లేకుండా ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసినందుకు అలాగే కోర్టులను తప్పుదోవ పట్టించినందుకు ఈ కేసును కోర్టులో సుమోటోగా తీసుకుని దేశ అత్యున్నత విచారణ సంస్థ సిబిఐతో విచారణ చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం కోరుచున్నది.

# కృష్ణా జలాల పంపిణీలో కుట్ర పన్నుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

## - చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
## -మోడీ దిష్టిబొమ్మ దగ్ధం విఫలయత్నం
## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగితే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆ పార్టీ నాయకులతో కలిసి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనానికి విఫలయత్నం చేశారు. కృష్ణా జలాల పంపిణీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నికరజలాలు కేటాయించగా అందులో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని ఈ నిర్ణఆన్ని బచావత్ ట్రిబ్యూనల్ సహా కృష్ణా జలాల కమిటీ అంగీకరించిందన్నారు. కొత్తగా మరోసారి బ్రిజేష్ ట్రిబ్యూనల్ కమిటీ ఏర్పాటు చేసి ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేసి తెలంగాణలో నరేంద్రమోదీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని ఏకరువు పెట్టారు. అదే జరిగితే ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటాయని నాగార్జున సాగర్ కుడి ఎడమ కాలువల కింద 15 లక్షల ఎకరాల ఆయకట్టు, కృష్ణా డెల్లా పరిధిలో 13 లక్షల ఎకరాలు, రాయలసీమలో రెండు లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షలెకరాలు బీడుబారే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తలొగ్గడమేనని విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉన్న ఈడి కేసుల నేపథ్యంలో బెయిల్ రద్దుఅవుతుందనే భయంతోనే బిజెపికి ఊడిగం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆంధ్రరాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టారని ఎంపికి అన్యాయం జరిగితే సహించేది లేదని జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను ర్యాలీగా తీసుకెళ్లి దగ్ధం చేసే క్రమంలో ఒకటో పట్టణ సిఐ రామసుబ్బయ్య, రెండో పట్టణ సిఐ గణష్ సిబ్బందితో కలిసి సిపిఐ నాయకులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శిలు వేణు, వెంకట్‌నాయక్, కోశాధికారి వినోద్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మణి, మల్లయ్య, మహ్మద్, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ఒంటరిగా గెలిచి బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెబుతా

## ఆ పార్టీలో మహిళలకు గౌరవం లేదు..పార్టీకి రాజీనామా చేశా: రేఖానాయక్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: నిర్మల్ జిల్లా ఖానాపూర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రభుత్వంపై తీవ్రస్థాయి ఆరోపణలు చేస్తూ ధ్వజ మెత్తారు. పార్టీలో మహిళలకు సరైన గౌరవంలేదని ఒంటరిగా పోటీచేసి ప్రజల్లో తనకున్న మద్దతు ఏమిటో నిరూపిస్తానని, స్నేహితుని కోసం మంత్రి కెటిఆర్ తనను పార్టీకి దూరంచేశాడని, నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో నిధులు అందించకుండా జాప్యంచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి వాళ్లే ఆటంకం కల్పించి అభివృద్ధి చేయలేదని తనపై నిందలు వేయడం తగదని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రెండుపడక గదులు ఇళ్లు తన నియోజకవర్గానికి మంజూ రయితే 400 ఇళ్లను ఇక్కడినుండి వేరేచోటికి బదలాయించారని, పేదలకు చెందాల్సిన 'దళితబంధు'ను ఆపేసారని, గృహలక్ష్మి పథకాన్ని ఆపివేశారని ఆమె ఆరోపించారు. పార్టీ మారతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు చూద్దాం లే అని సమాధానం చెప్పడంతో తనపై ఉన్న కక్షతో నా అల్లుడ్ని వేరేచోటికి బదలీ చేశారని అన్నారు. జాన్సన్‌నాయక్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్నాడా, ప్రజలకు ఏంచేశాడని, ఏం అనుభవం ఉందని పార్టీ టిక్కెట్టు ఇచ్చారు. కెటిఆర్ తన స్నేహితుడిని కోసం సిరిసిల్ల లాగా ఖానాపూర్‌ని అభివృద్ధి చేసి ఓట్లు అడగాలని ఆయనకు సూచించారు. నేను కాళ్లు పట్టుకొని అర్థించినా కూడా కనికరించలేదని ఇప్పుడు ఇలా అభివృద్ధి మంత్రం జపిస్తున్నారని ఆమె వాపోయారు.

# కనకదుర్గమ్మకు 214గ్రాముల మంగళ సూత్రాలు

ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతువార్త" : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయాభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వరస్వామి వారి నూతన ఆలయ పనులను ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప'లు పరిశీలించి పనుల స్టేటస్ తదితర వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో భాగంగా అవసరమయ్యే 23 నూతన విగ్రహాలు ఆలయానికి చేరగా ఆలయ స్థంభ వర్గము నందు 13 విగ్రహాలు 1.శ్రీ త్రిపురాంతకమూర్తి, 2.శ్రీదక్షిణామూర్తి, 3.శ్రీ గజసంహార మూర్తి, 4. శ్రీ భిక్షాటన మూర్తి, 5.శ్రీ హరిహర మూర్తి, 6. శ్రీ అర్ధనారీశ్వర మూర్తి, 7. శ్రీ వృషభారూఢ మూర్తి, 8. శ్రీ వీరభద్ర స్వామి, 9. శ్రీ చతుర్ముఖ బ్రహ్మ, 10. శ్రీ చంద్రశేఖర మూర్తి, 11. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, 12. శ్రీ లింగోద్భవ మూర్తి, 13. శ్రీ గణపతి స్వామి



కాగా, మొదటి కర్ణకూటము నందు అష్టదిక్పాలకులు 8 విగ్రహాలు, పడమర భాగంలో మొదటి కర్ణకోట మధ్య భాగంలో శ్రీ శరభమూర్తి మరియు శిఖర భాగంలో చతుర్ముఖ బ్రహ్మను అమరుస్తారు.ఆలయ నిర్మాణ పనులు పరిశీలన అనంతరం ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టరుకు త్వరితగతిన పనులు పూర్తి చేయవలసినదిగా తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు అలంకారం నిమిత్తం ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్, విజయవాడకు చెందిన మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో సహా 214 గ్రాముల బరువు గల బంగారు చైన్‌తో 2 సూత్రాలను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. వీరితో ట్రస్టుబోర్డు సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొని దాతలకు దర్శన ఏర్పాట్లు గావించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందించి వేదాశీర్వచనం చేశారు.



## రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో
# 'అల్పాహారం' ఆరంభం
### 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం
### రావిర్యాలలో మంత్రి హరీశ్, మారేడ్‌పల్లిలో మంత్రి కెటిఆర్ ప్రారంభించిన వైనం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారాన్ని(బ్రేక్‌ఫాస్ట్)ను అందించేందుకు ఉద్దేశించిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. వెస్ట్‌మారేడుపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించగా.. మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోని ఒక పాఠశాలలో శుక్రవారం ఈ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతినియోజకవర్గంలో ఒక పాఠశాలలో శుక్రవారం నాడు ఈ కార్యక్రమాన్ని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మిగిలిన పాఠశాలల్లో దసరా సెలవులు పూర్తికాగానే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పథకం అమలు కోసం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతలను పట్టణప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో అదనపు జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ అల్పాహారాన్ని అందించనున్నామని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించడం, హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పిల్లలకు చదువుపట్ల శ్రద్ధ కలిగించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 27,147 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందజేయడం జరుగుతున్నదని, సన్న బియ్యం కోసం రూ. 187 కోట్లు, గుడ్ల కోసం రూ. 120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తున్నదని తెలిపారు. దేశంలో మధ్యాహ్నభోజన పథకానికి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకే అమలు చేస్తుండగా.. రాష్ట్రంలో మాత్రం 9, 10 తరగతుతలకు కూడా అందజేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఇందుకోసం అదనంగా రూ. 137 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు.

## గన్‌మేన్‌ను కొట్టిన హోంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** హోంమంత్రి మహమూద్‌అలీ గన్‌మేన్‌ను కొట్టినందుకు తన పదవికి రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. హోంమంత్రి మహమూద్‌అలీ రజాకార్‌లా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆ శాఖలోని పోలీసు అధికారులు, సిబ్బందిని తన సొంత సేవకుల్లా చూస్తున్నారన్నారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి అలా వ్యవహరించడం దారుణం అన్నారు. సామన్య ప్రజలకే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా భద్రత కల్పించే పోలీసుల పట్ల మంత్రి అహంకారానికి ఈ ఘటన పరాకాష్ట అన్నారు. మంత్రికి పుష్పగుచ్ఛం ఇవ్వడంలో జాప్యం చేసినందుకు కానిస్టేబుల్‌ను మంత్రి కొట్టారన్నారు. ఇటువంటి చిన్న సమస్యపై కానిస్టేబుల్‌ను కొట్టడంలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరం అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజల దృష్టిలో పోలీసుల గౌరవాన్ని దిగజార్చుతాయన్నారు. పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఆయనను మంత్రిగా, తమ డిపార్ట్‌మెంట్ బాస్‌గా పరిగణించడం లేదన్నారు. పోలీసు శాఖలోని ముఖ్యమైన విధుల్లో కూడా మంత్రి కనిపించడం లేదన్నారు.

## సెక్రటేరియట్‌లోకి వెళ్లకుండా ఎమ్మెల్యే సీతక్కను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రజల మధ్యకు రాడు సెక్రటేరియట్‌కు ప్రతిపక్షాలను రానివ్వడు అంటూ ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క సెక్రటేరియట్‌కు రాగా అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. సీతక్క ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన పనులపై సెక్రటేరియట్‌కు వచ్చాను.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నియంతృత్వంగా వ్యవహరిస్తోంది అని ఆమె ప్రశ్నించారు. సెక్రటేరియట్ నిర్మాణం గొప్పగా చూపిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎందుకు అనుమతించడం లేదని సీతక్క నిలదీశారు. ఇది చాలా అవమానకరం.. తాను రచ్చ చేయాలి అనుకుంటే చేయగలను కానీ ప్రజల సమస్యలపై వచ్చాను అని ఆమె అన్నారు. సిఎం ప్రజల మధ్యకు రాడు.. వచ్చే వాళ్లను అడ్డుకుంటున్నారు అని ఆమె అన్నారు. అసెంబ్లీలో మా గొంతు నొక్కుతున్నారు సెక్రటేరియట్ కేవలం బిఆర్ఎస్ వాళ్లకేనా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావద్దని బోర్డు పెట్టండని ఆమె సలహా ఇచ్చారు.

## ప్రపంచ స్థాయి ప్రమాణాలతో
# నెహ్రూ జులాజికల్ పార్క్‌ను తీర్చిదిద్దుతాం
### ● దేవాదాయ, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం అటవీ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. శుక్రవారం నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వైల్డ్ లైఫ్ వారోత్సవాలు, జూ పార్క్ వజ్రోత్సవాల్లో మంత్రి పాల్గొని ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ టికెట్ సేవలను ప్రారంభించారు. జూ పార్క్ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల లోగోను అనంతరం డైమండ్ జూబ్లీ పైలాన్ సెంట్రల్ పాంటెయిన్‌ను ఆవిష్కరించారు. 30 ఏళ్ల తరువాత మళ్లీ 2 క్యాపిచినో మంకీస్‌ను మంకీ మోట్‌లోకి, 2 వైట్ టైగర్స్‌ను టైగర్ మోట్‌లోని విడుదల చేశారు. రెండు వెబ్ టైగర్స్‌కు శివపార్వతులుగా మంత్రి నామకరణం చేశారు. జూ సందర్శకుల కోసం ఎలక్ట్రికల్ ట్రైసైకిల్, గ్లాండ్ ఫార్మా దాతృత్వంతో కొనుగోలు చేసిన ఎలక్ట్రికల్



రోడన ట్రైన్ సేవలను ప్రారంభించి కాసేపు సైక్లింగ్ చేశారు. అనంతరం డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జూ పార్క్‌లో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన సిబ్బందిని సత్కరించడంతో పాటు సామాజిక బాధ్యతగా జూ నిర్వహణకు ఆర్థిక చేయూతనిస్తున్న పలు కంపెనీల యజమానులు, ఎస్బీఐ ప్రతినిధులను, విద్యాలయాల నిర్వాహకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వన్యప్రాణులు, పక్షుల ఆలనాపాలనకు కావాల్సిన ఆర్థిక చేయూత నిచ్చేందుకు ముందుకు వస్తున్న కార్పొరేట్ కంపెనీల సేవలు అభినందనీయమన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న అటవీ శాఖ అధికారులు, జూ పార్క్ ఉద్యోగులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ డోబ్రియాల్, వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ లోకేశ్ జైశ్వాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆర్.శోభ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు గడువు డిసెంబర్ 31కి పెంపు
### కొత్తవాటితోపాటు రెన్యూవల్‌కు అవకాశం
### ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పూర్తయిన, యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు,, యూనివర్సిటీ స్థాయి విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి డిసెంబర్ 31వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అలాగే ఇప్పటికే మెరిట్ స్కాలర్‌షిప్‌ను పొందుతున్న విద్యార్థులు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకున్న వారితోపాటు.. కొత్త వారు కూడా పెంచిన గడువును ఉపయోగించుకోవాలని నవీన్ మిత్తల్ సూచించారు.

## అభివృద్ధి నిరోధక తీవ్రవాదంపై చర్చించాలి
### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** దేశంలో వామపక్ష తీవ్రవాదంపై కాకుండా అభివృద్ధి నిరోధక తీవ్రవాదంపై చర్చించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. వామపక్ష తీవ్రవాదం అంటే కొన్ని సిద్ధాంతాలకు లోబడి ఉంటుందని.. కానీ అభివృద్ధి నిరోధక తీవ్రవాదం (రైట్‌వింగ్ టెర్రరిజం) మాత్రం ఎటువంటి సిద్ధాంతాలకు తావులేకుండా ఉంటుందని మండిపడ్డారు. వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడం కోసం ఢిల్లీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశం నిర్వహించడంపై తీవ్రంగా మండిపడ్డారు.

# త్వరలో మరో 250 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం వర్తింపు
### ● రూ.10 వేలకు పెరిగిన ప్రభుత్వ సాయం
### ● తాజాగా జిఒ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో దేవాలయాలకు మహర్దశ తీసుకు రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ధూపదీప నైవేద్యం పథకం అమలు చేస్తున్నది. త్వరలో రాష్ట్రంలోని మరో 250 పథకాలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను దేవాదాయ శాఖ సిద్ధం చేసింది. ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే రాష్ట్రంలో ఈ పథకం అమలవుతున్న మొత్తం దేవాలయాల సంఖ్య 11 వేలకు చేరనుంది. ఇటీవల బ్రాహ్మణ సదనం భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ధూపదీప నైవేద్యం పథకంలో భాగంగా ఆయా ఆలయాలకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

మొత్తాన్ని ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల నుంచి 10 వేలకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. తాజాగా ప్రభుత్వం దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల నుంచి ఈ దేవాలయాలకు పెంచిన మొత్తం అందే అవకాశం కలిగింది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రభుత్వం ధూపదీప నైవేద్యం పథకానికి శ్రీకారం చుట్టింది. ఆర్థిక సమస్యల కారణంగా ఆదరణ లేని దేవాలయాల నిర్వాహణ నిమిత్తం ప్రతీ నెలా రూ.6500ను అందజేస్తున్నది. రాష్ట్రంలో ఉన్న సుమారు 11 వేల దేవాలయాలకు ఈ పథకంలో చేర్చాలను ప్రతిపాదన ఉండగా, దశలవారీగా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నది.

అంతేకాకుండా 3500 దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలను సైతం ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇదిలా ఉండగా, గతంలో జీహెచ్ఎంసి పరిధిలో ధూపదీప నేవేద్యం పథకం 1588 ఆలయాలకు మంజూరైంది. ఈ పథకాన్ని మంజూరు చేసి దరఖాస్తులు ఆహ్వానించగా, ఆలయ నిర్వాహకుల నుంచి సరైన స్పందన లభించలేదు. దీంతో వీటిలోని 1000 ఆలయాలను తగ్గించి ఈ మేరకు గ్రామీణ ప్రాంత ఆలయాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించారు. అయితే, ధూపదీప నైవేద్యం పథకం కింద ప్రభుత్వం అందజేసే ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోనట్లయితే ఈ దేవాలయానికి ఎప్పుడైనా సాయాన్ని నిలిపివేయనున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కాగా, రాష్ట్రంలో ఇప్పటి వరకు 1700 కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు జీర్ణోద్ధరణకు సర్వశ్రేయోనిధి నుంచి రూ.300 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ నిధులతో రాష్ట్రంలో ఆదరణ కోల్పోయిన దేవాలయాలకు పునర్వైభవం తీసుకుని వచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# కోరుట్ల ప్రభుత్వాస్పత్రికి సిటిస్కాన్ మంజూరు చేస్తా
### ● వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి హరీశ్‌రావు
### ● డయాలసిస్ సెంటర్‌లో మరో 3 పడకల ఏర్పాటు
### ● మరో రూ. 2కోట్ల 50లక్షల నిధుల మంజూరు



శంకుస్థాపన కార్యక్రమంలో హరీశ్‌రావు, విద్యాసాగర్‌రావు

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటీ నుండి కేసీఆర్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది. నేను రాను బిడ్డ సర్కార్ దవాఖాన నుండి పోదాం పద సర్కార్ దవాఖానకు అనే విధంగా వైద్యం చేసుకునే స్థాయికి కేసీఆర్ తీసుకువచ్చారని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముందుగా హరీష్‌రావు హెలికాప్టర్‌లో రాగా ఆయనకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, నాయకులు సంజయ్‌కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో రూ. 16కోట్ల 80లక్షలతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని, కోరుట్ల పట్టణంలో జర్నలిస్ట్‌ల కోసం ఏర్పాటు చేసిన కాలనీని మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కోరుట్లలో వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించుకున్నామని, త్వరలోనే మెట్‌పల్లిలో సైతం వంద పడకల ఆస ్పత్రిని ప్రారంభిస్తామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, పట్టణాల్లో బస్తీ దవాఖాన, పల్లెలో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసిన ప్రజలకు ఎక్కడికక్కడ నాణ్యమైన వైద్య సేవలందిస్తూ ఆర్థిక బారం తగ్గిస్తున్నామన్నారు. కోరుట్లలోని ప్రభుత్వ ఆస ్పత్రిలో ఇప్పటికే దయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామని, అందులో 5బెడ్లలో రోగులకు చికిత్సనందించడం జరుగుతుందని, ఎమె ్మల్యే కోరిక మేరకు ఈ సెంటర్‌లోనే మరో 3బెడ్లు మంజూరీ చేస్తామని, మొత్తం 8మందికి ఒకేసారి దయాలసిస్ చేయించే అవకాశం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రభుత్వ ఆస్పత్రిల సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని కోరగా, ప్రభుత్వ ఆస్పత్రిలో సిటిస్కాన్ మంజూరీ చేయిస్తానన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మరోక అంతస్తు, పలు రకాల వసతులు కల్పించడానికై మరో రూ. 2కోట్ల 50లక్షలు మంజూరీ చేస్తానన్నారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్ట్‌లందరికి ఇండ్లు అందిస్తామన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ ఏ.భాస్కర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయడం బాధాకరం
### ఈసారి కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయం
### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను పార్టీలకు అతీతంగా నేతలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. టిడిపి అధినేత అరెస్ట్‌పై తాజాగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందించారు. మూడుసార్లు సిఎంగా ఉన్న చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సీనియర్ నేత చంద్రబాబును అరెస్ట్ చేయడం విచారకరమని అన్నారు. అంతర్గతంగా ఏం జరిగిందో తెలియదు కానీ... అవినీతి జరిగిందా లేదా కోర్టులు తేల్చాలని... అప్పటి వరకు ఎవరూ నేరస్థులు కాదని తెలిపారు. శుక్రవారంనాడు ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నిజామాబాద్ సభలో ప్రధాని హోదాలో నరేంద్ర మోదీ మాట్లాడిన భాష, బాడీ లాంగ్వేజ్ సరిగా లేదని గుత్తా సుఖేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. వారి కేబినెట్‌లో ఎంత మంది అవినీతిపరులున్నారో చూసుకోవాలని వ్యాఖ్యానించారు. సిబిఐ, ఈడీ కేసులున్న ఎంత మంది నేతలను బిజెపిలో చేర్చుకున్నారో చూడాలన్నారు.ప్రధాని,సిఎంల మధ్య జరిగిన భేటీలో అంతర్గతంగా ఏమైనా మాట్లాడుకుంటే... వాటిని బహిరంగ పరచడం పద్దతి కాదని గుత్తా సుఖేందర్‌రెడ్డి మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కేంద్రానికి చిత్తశుద్ధి లేదని... కేవలం రాజకీయాల కోసమే చట్టం చేసినట్లు కనిపిస్తోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. నిజంగా మహిళల ప్రయోజనం కోసమే చేసినట్లయితే... ఈ ఎన్నికల్లోనే అమలు చేయాల్సిందన్నారు.

రాష్ట్రం సాగుకు విద్యుత్ సరఫరాపై ఎక్కడా సమస్య లేదని తెలిపారు. కుల గణనపై దేశ వ్యాప్తంగా ఒకే విధానం కుదరదని, రాష్ట్రాల వారీగా చేయడమే మంచిదని.. దీనిపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తిరస్కరించడంపైనా ఆయన స్పందించారు. గవర్నర్ తమిళిసై... తనను నామినేట్ చేసిన వారు చెప్పినట్లు వింటున్నారని విమర్శించారు.

బిఆర్ఎస్‌కు ఒక సీటు ఎక్కువో,తక్కువో రావచ్చు కానీ... కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయమన్నారు. అమల్లో ఉన్న పథకాలు,ప్రాజెక్టులు కొనసాగాలంటే కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ బలం పుంజుకున్నది అనుకుంటున్నారు కానీ.. ఆ పార్టీ నేతల ఊహ మాత్రమేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు గతంలో హైదరాబాద్,ఢిల్లీ హైకమాండ్‌లు మాత్రమే ఉండేవని, ఇప్పుడు బెంగుళూరు కూడా చేరందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని.. రాష్ట్రంలో ఏ పథకమైనా కెసిఆర్ చేయలేకపోతే ఇంకెవరూ చేయలేరని తెలిపారు.



చార్మినార్ పాత బస్టాండ్‌వద్ద నిర్మించనున్న మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ పనులకు ఎంపి అసదుద్దీన్ ఒవైసి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## పాతబస్తీలో రూ. 180 కోట్ల అభివృద్ధి పనులకు
# ఎంపి అసదుద్దీన్‌ఒవైసి శంకుస్థాపన

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 6, ప్రభాతవార్త :** ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ శుక్రవారం హైదరాబాద్ పాతబబస్తీలో సుడిగాలి పర్యటన చేశారు.దాదాపు 180 కోట్ల రూపాయల విలువ గల పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దఎత్తున ఎంఐఎం నాయకులు కార్యకర్తలు ఎంపి అసదుద్దీన్ ఓవైసీకి స్వాగతం పలికారు. చార్మినార్ గుల్జారాహౌస్ ప్రాంతాలలో ఎంఐఎం నాయ కులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చార్మినార్ పాత బస్టాండు వద్ద 34.60 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మల్టీలెవెల్ పార్కింగ్ కాంపెక్సుకు, చార్మినార్ సమీపంలోని లాడ్‌బజార్‌లో ఫేసడ్ అభివృద్ధి పనులకు, అదేవిధంగా 80 కోట్ల రూపాయల వ్యయంతో మూసీనదిపై అఫ్జల్‌గంజ్ వద్ద నిర్మించనున్న కొత్త రెండు ఐకానిక్ పాదచారుల బ్రిడ్జిల నిర్మాణ పనులకు ఎంపి అసదుద్దీన్ ఓవైసీ శంకు స్థాపన చేశారు.అంతకుముందు ఆయన 29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేపట్టిన చార్మినార్-గుల్జారాహౌస్ ఫౌంటెన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి కోసం ఎంఐఎం అన్ని విధాల కృషి చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌తో పాటు జిహెచ్ఎంసి అధికారులు.ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు.29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్ కాగా చార్మినార్‌కు అతి దగ్గరలో 29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్‌ను ఎంపి అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. పాత ఫౌంటెన్ ఒకటిన్నర అడుగు ఎత్తుఉండగా, ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ఐదు అడుగుల ఎత్తు ఉంది.ఫౌంటెన్ చుట్టూ ఉన్న ఇనుప గ్రిల్స్‌పై వాటర్ ప్రూఫ్ ఎనిమిది విద్యుత్ దీపాలు, అదేవిధంగా ఫౌంటెన్ భాగంలో ఎనిమిది వాటర్ ప్రూఫ్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఫౌంటెన్ నుంచి వచ్చేవాటర్, విద్యుత్ దీపాల కాంతులలో నూతనంగా ఏర్పాటు చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్ చార్మినార్‌ను తిలకించ టానికి వచ్చే సందర్శకులను ఎంతోగానో ఆకట్టుకుంటున్నది.

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్‌కు టోకరా.. సైబర్ నేరగాడి ఎత్తుగడ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల మోసాలకు అంతు లేకుండా పోతోంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుకు ఇదే తరహాలో టోకరా వేసేందుకు ఓ సైబర్ నేరగాడు కుట్రపన్నిన వైనం ఇది. అయితే దీనిపై విహెచ్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాడి ఆగడా లు సాగలేదు. వివరాలు ఇలావున్నాయి.

హైదరాబాద్‌లో వున్న విహెచ్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను మాజీ ఎంపి హరిరామ జోగయ్య మాట్లాడు తున్నానని, ఆపదలో వున్నానని చెబుతూ తనకు వెంటనే ఆర్థిక సహాయం చేయాలని, డబ్బులను గూగుల్ పే ద్వారా పంపాలని కోరాడు. దీనిపై వెంటనే స్పందించిన విహెచ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని హరిరామ జోగయ్య ఇంటికి అక్కడ వున్న తనకు తెలిసిన వ్యక్తిని పంపి వాకబు చేయించగా ఇదంతా అబద్ధమని, ఆయన ఎవరికీ ఫోన్ చేయలే దని తేలింది. దీంతో విహెచ్ ఈ ఘటనపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పితో పాటు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సైబరాబాద్ పో లీసులు విహెచ్‌కు ఫోన్ చేసిన వ్యక్తి ఖమ్మం జిల్లాకు చెందిన వాడుగా తేల్చారు. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతను ఇంతకు ముందు కూడా ఇలాగే అనేక మందిని మోసం చేసినట్లు తేలింది.

## మహేష్‌బాబుచే 'హాయ్‌నాన్న' సెకండ్ సింగిల్

నాచురల్‌స్టార్ నాని, బ్యూటిఫుల్ మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.. సాధారణ ప్రేమకథ కాదు .. ఈచిత్రం తండ్రీ కూతుళ్ల అందమైన భావోద్వేగ ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తుంది... వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పై, మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. బేబీ కియారా ఖన్నా నాని కూతురుగా నటించింది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ రాజు బొమ్మ పాటను విడుదల చేశారు. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈపాటను లాంచ్ చేశారు. నన్ను కదలించినట్టే ప్రతి తండ్రిని హత్తుకునే పాటిది.. అని శుభాకాంక్షలు తెలిపారు.. గాజుబొమ్మ ఒక తండ్రి కూతురు పంచుకునే అందమైన ప్రేమను ఎస్టాబ్లిష్ చేసింది.. ఈపాట తన కూతురికి పంచిన ప్రేమతో పాటు సింగిల్ పేరెంట్‌గా ఉండటంతో అతని భావోద్వేగ అనుబంధం ప్రజెంట్ చేసింది. అబ్దుల్ వహాబ్ ఈ ప్రత్యేకమైన పాటకు సరైన ట్యూన్ స్వరపరిచారు.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రం డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## 'లియో' పవర్‌ప్యాక్డ్ ట్రైలర్ రిలీజ్

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రొమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. 7 స్క్రీన్ స్టూడియోస్‌పై ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్‌దత్, ప్రియా ఆనంద్, అర్జున్ ఫర్జా, గౌతమ్‌మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్, మాధ్యూ థామస్ ఇతర ముఖ్యపాత్ర ల్లో నటిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ శుక్రవారం విడుదలచేశారు.. ఒక సీరియల్ కిల్లర్ నడి రోడ్డుపై గుడ్డిగా షూట్ చేస్తున్నాడు. అల్‌రెడీ రోడ్డుమీద చాలా మంది చనిపోయారు. అపుడు ఒక పోలీస్ ఆఫీసర్ ధైర్యంగా ముందుకు వచ్చి ఆ కిల్లర్‌ను కాల్చేస్తాడు.. ట్రైలర్ అద్యంతం టెర్రిఫిక్ అండ వైల్డ్‌గా ఉంది. ట్రైలర్ ఈచిత్రంపై భారీ అంచనాలను పెంచేసింది.. అక్టోబర్ 19న లియో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



## 'ప్రేమ విమానం' ట్రైలర్ రిలీజ్

భారతదేశపు అతిపెద్ద ఓటిటి జీ5 నుంచి ప్రతిష్టాత్మకంగా డిజిటల్ చిత్రం ప్రేమ విమానం ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని చీర్స్ ఫౌండేషన్ వద్ద అనాధ పిల్లలు,తారాగణం సమక్షంలో విడుదల చేసింది.. ఇది ఒక విమానంలో ఆకాశంలో ఎగరాలని తహతహలాడే ఇద్దరు పిల్లలు , ఇంటి నుంచి దూరంగా విమానంలో వెళ్లిపోయి వేరే దేశంలో సెటిల్ అవ్వాలని కోరకునే ఇద్దరు ప్రేమికుల కథ . విధి ఆడిన నాటకలంలో ఈ జీవితాలు ఊహించని మలుపులు, హాస్యం, కన్నీళ్ల ఆనంద క్షణాల కలగలుపుతో వీరి జీవితాలు చిక్కుల్లో పడతాయి.. సంతోష్ కట్టా దర్శకత్వం వహించారు.. ఈ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో సంగీత్ శోభన్, శాన్వే మేఘన, దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిశోర్ తదితరులు నటించారు. ఈచిత్రం అక్టోబర్ 13 నుంచి జీ5లో ప్రసారం కానుంది. అభిషేక్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రం ప్రేక్షకులకు వినోదాన్ని పంచనుందని తెలిపారు.



## సురేష్ కొండేటికి మెగా విషెస్



సినీ జర్నలిస్టు, సినిమా డిస్ట్రిబ్యూటర్, నిర్మాత, నటుడు, మెగా పీఆర్వో సురేష్ కొండేటి తన పుట్టినరోజును శుక్రవారం జరుపుకున్నారు.. ఆయన పుట్టినరోజుసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నివాసంలో సురేష్ కొండేటికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సురేష్ ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఆ తర్వాత మెగాస్టార్ సురేష్‌చే కేట్ కట్ చేయించారు.

## సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ' ది గ్రేట్ ఇండియన్ సూసైడ్'

మదనపల్లెలో కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం ది గ్రేట్ ఇండియన్ సూసైడ్.. అక్టోబర్ 6 నుంచి ఆహాలో ప్రసారం కానుది. ఈసినిమాకు విప్లవ్ కోనేటి దర్శకత్వం వహించారు.. హెబ్బాపటేల్ ముఖ్యపాత్రలో నటిస్తున్న ఈసినిమాలో నరేశ్ వీకే, పవిత్రా లోకేష్, జయప్రకా ష్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 6 నుంచి ఆహాలో స్ట్రీమింగ్‌కు వచ్చింది..




ఈసందర్భంగా మీడియాతో యూనిట్ మాట్లాడింది.. దర్శకుడు మాట్లాడుతూ, సినిమాకు పనిచేసిన టెక్నీషియన్లకు కృతజ్ఞతలు అని తెలిపారు.. నరేష్‌గారు తక్కువ సీన్స్ చేసినా ఎక్కువ ఇంపాక్ట్ ఉంటుందన్నారు. ఈసినిమాలో పవిత్ర లోకేష్‌గారి క్యారెక్టర్ చూస్తే బయట లాంటి లేడీస్ ఉంటారా అన్పిస్తుందన్నారు. మీకొక డిఫరెంట్‌ను హెబ్బాను చూపించటం జరుగుతోందన్నారు.. రామ్‌కార్తీక్ తనను తాను ప్రూవ్ చేసుకున్నారన్నారు. హెబ్బాపటేల్, హీరో రామ్ కార్తీక్ తదితరులు మాట్లాడారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో 'ఖుషి'కి సూపర్బ్ రెస్పాన్స్..



విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటించిన ఖుషి సినిమా.. టాలీవుడ్‌కు రీసెంట్ బ్లాక్‌బస్టర్ అందించింది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. నమ్మకాలు, సంప్రదాయాలు, వేరైనావని, ఒక జంట ప్రేమకు అడ్డురావనే సందేశాన్ని లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఖుషిని రూపొందించారు దర్శకుడు శివ నిర్వాణ . సెప్టెంబర్ 1న పాన్‌ఇండియా మవీగా థియేటర్లలఓల రిలీజై ఘనవిజయాన్ని సాధించింది.. విప్లవ్‌గా విజయ్, ఆరాధ్యగా సమంత నటన ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. ఖుషి సినిమా రీసెంట్‌గా నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిట్ స్ట్రీమింగ్‌కు వచ్చింది.. హిందీ సహా తెలుగు, తమిళ, కన్నడ మలయాళంలో ఖుషికి నెట్‌ఫ్లిక్స్‌లో సూపర్బ్ స్పందన వస్తోంది.. ఖుషి నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్‌లో ఉంది.. తమ సినిమాకు ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ పట్ల సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన ప్రేక్షకులకు థాంక్స్ చెప్పారు..



న్యూ ఫొటో షూట్
తమన్నా భాటియా

## 'మ్యాడ్'కు బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు: టీం

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయమైన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్.. సూర్యదేవర నాగవంశీ సమర్పించిన ఈ సినిమాకు ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.. ఈ వినోదాత్మ చిత్రంలో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ శ్రీగౌరీ ప్రియారెడ్డి, అవంతిక నసీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రల్లో నటించారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌టాక్‌ను సొంతం చేసుకుం ది..



ఈనేపథ్యంలో తాజాగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర వ్వహించింది.. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, అందరూ కొత్తవాళ్లు కలిసి చేసిన ప్రయత్నమన్నారు. సినిమా బాగుందన్నారు.. ఆడియెన్స్‌కు నచ్చుతుందనే నమ్మకతో ఈసినిమాకు అంత కాన్ఫిడెంట్‌గా ప్రమోట్ చేశామన్నారు. కొత్త వాళ్లు నటించిన ఈసినిమాకు ఇంత మంచి ఓపెనింగ్స్ రావటం సంతోషంగా ఉందన్నారు. ఇలాం టి సినిమాలు చేయటానికి మరింత ధైర్యం వచ్చిందన్నారు. సినిమాకు పాజిటివ్ టాక్ రావటంతో రాబోయే రోజుల్లో మరిన్ని వసూళుల రాబడుతుందని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్, సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ తదితరులు మాట్లాడారు. అనంతరం సక్సెస్‌కేక్‌ను కట్‌చేశారు.

## కంటెంట్ బాగుంటే సక్సెస్ గ్యారెంటీ: నిర్మాత శింగనమల కల్యాణ్



సినిమా మీద ఇష్టం ఏర్పడితే మనం ఏ వృత్తిలో ఉన్నా ఫిలిం ఇండస్ట్రీవైపు ఆకర్షిస్తుంటుంది.. అలా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉంటూ నిర్మాతగా , ఫైనాన్షియర్‌గా సినిమాల మీద తనకున్న ప్యాషన్ చూపిస్తున్నారు శింగనమల కల్యాణ్. తన సినీవ్యాలీ మూవీస్‌లో ఈ ఇయర్ బాగ్‌సాలే సినిమాను నిర్మించిన ఆయన దాము రెడ్డితో కలిసి గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్ పార్టనర్ షిప్‌లో ప్రొడ్యూస్ చేస్తున్న కొత్త సినిమా రాక్షస కావ్యం... అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానందరెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధానపాత్రల్లో నటించారు.. దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. అక్టోబర్ 13న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో నిర్మాత శింగనమల కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి ఉండేది.. వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా సినిమా ఇండస్ట్రీ మీద ఇష్టం తగ్గలేదు.. యూరప్, మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో పనిచేశాను.. 15ఏళ్లుగా అమెరికాలోసాఫ్ట్‌వేర్ కంపెనీలో వర్క్ చేస్తున్నాను.. ఒకరోజు ప్రొడ్యూర్ దామురెడ్డిని మధుర శ్రీధర్‌రెడ్డి నా దగ్గరకు తీసుకొచ్చారు.. రాక్షస కావ్యం కథ బాగుంది.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో రా అండ రస్టిక్ మూవీ అని చెప్పాడు. సినిమా స్టోరీ లైన్ నచ్చిది. అలా రాక్షస కావ్యం మూవీ ప్రొడక్షన్‌లో అడుగుపెట్టాను. రాక్షస కావ్యం సినిమా కథ సహజంగా సాగుతుంది. ఎక్కువ మెలోడ్రామా చూపించటం లేదు. మనం రియల్ లైఫ్‌లో చూసే దానికి దగ్గరగా ఉంటుంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతికి చెదిన మనుషులు, బస్తీల్లో ఉండేవాళ్ల మైండ్ సెట్, జీవన విధానం మూవీలో కన్పిస్తుంది.. అక్కడ తాగుడుకు బానిసై పిల్లలను చదివిం చకుండా పనికి పంపిస్తుంటారు.. ఈ కథలో విలన్స్ గెలవాలి. ఎపుడూ హీరోలే ఎందుకు గెలవాలి.. అనే కామెడీ పాయింట్ కూడ కొత్తగా ఉంటుంది.. మన సినిమాల్లో విలన్స్‌ను ఎలా తక్కువ చేసి చూపిస్తున్నారు.. హీరోలను ఎలా హైప్ చేస్తున్నారు అని చెప్పే సరదా సీన్స్ కూడ ఉంటాయి. ఈచిత్ర కథకు పురాణాల్లోని ఓ సందర్భం రిలేట్ అయి ఉంటుది.. కథను చెప్పిదానికంటే బాగా తెరకెక్కించారు దర్శకుడు శ్రీమాన్.. ఎలాంటి ఫాంటసీ, మెలోడ్రామా, ఫారిన్ లొకేషన్స్ షూట్స్ లేకుండా సహజంగా మనం బస్తీల్లో చూసే వ్యక్తుల జీవితాలను రా అండ్ రస్టిక్‌గా రూపొందించారు. అక్టోబర్ 13న సినిమాను రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. మా బ్యానర్ నుంచి వరుసగా చిత్రాలు చేయబోతున్నాం.. ప్రస్తు త్తం టాంగా ప్రొడక్షన్స్ అధినేత విజయ్ మిట్టపల్లి భాగస్వామ్యంతో మా సంస్థ నిర్మిస్తున్న ప్రేమకథ అనే సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉందన్నారు. నవంబర్‌లో రిలీజ్‌కు రెడీ చేస్తున్నాం.. మరో మూవీ క్రిస్మస్‌కు లేదా జనవరిలో రిలీజ్ చేయాలనకుంటున్నా.. దీన్ని అమెరికాలో షూట్ చేశాం.. మా సంస్థలో సంజీవ్‌రెడ్డి దర్శకత్వంలో చైతన్యరావ్ హీరోగా సినిమాను అక్టోబర్‌లో ప్రారంభించ బోతున్నాం..

## మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్‌లో అల్లు అర్జున్ మైనపు విగ్రహం



పుష్ప చిత్రంలోని నటనకు గానూ ఇటీవలే నేషనల్ అవార్డు పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇపుడు మరో అరుదైన ఘనతను సాధించారు. మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్‌లో మైనపు విగ్రహం ఉన్న మొదటి తెలుగు నటుడిగా ఐకాన్‌స్టార్ రికార్డు క్రియేట్ చేయబోతున్నారు.. తాజాగా మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్ వారు అల్లు అర్జున్ కొలతలు తీసుకుంటున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది.. ఈ వీడియోలో అల్లు అర్జున్ నల్లటి సూట్ ధరించి కన్పించారు. ఈ ఏడాది ప్రారంభంలో దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రముఖుల , కళాకారుల మధ్య ఒక సిట్టింగ్ జరిగింది.. ఇందులో ఒక్కొక్కరి నుంచి 200కు పైగా కొలతలను వారు సేకరించారు. అద్భుతమైన మైనపు విగ్రహాలను రూపొందించటానికి డిటైల్డ్‌గా కొలతలు తీసుకునే ప్రక్రియ ఎప్పటి నుంచో ఉంది.. ఈ కొలతలతో వారు రూపొందించే విగ్రహాల పక్కన ఒరిజినల్ వ్యక్తులు నిలబడినా, ఎవరు నార్మల్‌లో కనిపెట్టటం కష్టమయ్యేంత అద్భుతంగా మైనపు విగ్రహాలను రూపొందిస్తారు. అల్లు అర్జున్ నేడు ప్రపంచానికి తెలిసిన నటుడు.. తన విలక్షణమైన నటనతో గ్లోబల్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్నారు. నేషనల్ అవార్డు పొందిన తొలి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించటమే కాకుండా, ప్రాంతీయ సరిహద్దులను అధిగమించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారినే కాకుండా, ఇతర భాషల వారిని సైతం తన అసాధారణమైన నటనా పటిమతో ఫ్యాన్స్ అయ్యేలా చేసుకున్నారు. కాగా పుష్ప 2 అయిన పుష్ప దిరూల్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.. ఈసినిమా వచ్చే ఏడాది ఆగస్టు 15న భారీస్థాయిలో విడుదల కానుంది.

## మరోసారి 'రతినిర్వేదం' సందడి



యదార్ధ సంఘటనలతో కూడుకున్న పేరొందిన నవలన రతినిర్వేదం.. 1978లో సినిమా తెరకెక్కి విజయవంతమైంది.. అదే టైటిల్‌తో 2011లో తెరకెక్కించారు.. దర్శకుడు టికె రాజీవ్ కుమార్, శ్వేతామీనన్ కీలకపాత్ర పోషించారు. శ్రీజిత్ విజయ్ కీలక పాత్రధారుడు.. మలయాళంలో తెరకెక్కిన ఈచిత్రం తెలుగులోనూ విడుదలై సంచలన విజయం సాధిం చింది.. తాజాగా ఈచిత్రం మరోసారి ప్రేక్షకుల్ని అలరించటానికి సిద్ధమవుతోంది.. ఈనెల 11న ఈచిత్రాన్ని రీరిలీజ్ చేయబోతున్నారు..

## చిన్ననాటి స్నేహితులను మర్చిపోను: మారుతి



బాల్యం నుంచి ప్రతిదశలోనూ మన జీవితంలో ఎంతోమంది పరిచయం అవుతూ ఉంటారని, కాలక్రమంలో అందులో కొందరినీ మనం మర్చిపోవటం సహజమని, అయితే జీవితపు తొలి దశలో ప్రేమాబిమానాలు కురిపించే బాల్య స్నేహితులను మాత్రం కాదని ప్రముఖ దర్శకుడు మారుతి అన్నారు. అక్టో బర్ 1న మచిలీపట్నం జార్జికారనేషన్ హైస్కూలకు చెందిన బాల్యస్నేహితలు గెట్ టుగెదర్ కార్య క్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా వారు మారుతిని ప్రేమగా సత్కరించారు.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా క్షణత తీరిక లేకుండా ఉన్న ఆయన ఈ కార్యక్రమానికి విచ్చేసి దాదాపు 4 గంటల పాటు చిన్ననాటి స్నేహితులను పేరు పేరూ పలకరించి వారితో గడపటం విశేషం.. ఈసందర్భంగా తన చిన్ననాటి సంఘటనలు, తాను కష్టపడి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగిన విధానానిన వివరించటంతోపాటు తన స్నేహితులు, ఎవరెవరు ఏఏ రంగాల్లో ఉన్నారు.. వారు కూడ జీవితంలో ఎదగటానికి ఎంతకష్టపడ్డా రు. అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా 30 ఏళ్ల క్రితం ఈ స్కూలులో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి గౌరవసత్కారం అందజేశారు. ఈనెల 8న తన పుట్టినరోజు జరుపుకోనున్న మారుతికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 'టైగర్ నాగేశ్వరరావు'.... ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ



మాస్ మహారాజా రవితే తన తొలి పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు.. వంశీ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా భారీస్థాయిలో నిర్మించారు.. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోయేలా చేయటానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రమోషన్స్‌పై భారీగా ఖర్చుచేస్తూ, సినిమాపై ఉత్సాహం నింపేందుకు నిర్మాత తన సజెషన్స్ ఇస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను ఇటీవల ముంబైలో జరిగిన ఈవెంట్‌లో విడుదలైన సంగతి తెలిసిందే.. మేకర్స్ ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో ఒక యాంకర్ క్లిప్‌లోని కంటెంట్‌ను వివరిస్తున్నారు. భారతదేశంలోనే సైన్ భాషలో విడుదలైన తొలి ట్రైలర్ ఇదే.. మిగతా ట్రైలర్స్‌తో పాటు సైన్ లాంగ్వేజ్ ట్రైలర్‌కు కూడ అద్భుతమైన స్పందన వచ్చింది...ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేయాలని అక్టోబర్ 20న ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాత తెలిపారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈచిత్రంలో కథానాయికుల.. దసరా సందర్భంగా అక్టోబర్ 19న అన్ని దక్షిణాది భాషలు, హిందీలో విడుదల కానుంది.

## 'యజ్ఞ' ట్రైలర్



నిర్మాతలు చిలుకోటి రఘురామ్ చలపల్లి విఠల్‌గౌడ్, చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో ఆర్ఆర్ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎల్‌వి ప్రసాద్ ల్యాబ్ థియేటర్‌లో హారర్, కామెడీ, యాక్షన్‌గా రూపొందుతున్న చిత్రం యజ్ఞ.. ఈచిత్రం ట్రైలర్, పాటలను విడుదల చేశారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ , జహీరాబాద్ ఎమ్మెల్యే సాయివెంట్, యార్లగడ్డ రజీన, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. ప్రతాని మాట్లాడుతూ, కొత్త చిత్రాలను ఆదరించాలని, అపుడు వారు మరిన్ని సినిమాలు చేయటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, సినిమా మంచి విజయం సాధించాలని కోరకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, స్టోరీ చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు ఏం కావాలో అన్ని అంశాలుంటాయని తెలిపారు. సుమన్‌శెట్టి, జబర్దస్త్ అపా ్పరావు, పొట్టి చిట్టిబాబు, హీరో శివ, ప్రదాప్‌రెడ్డి, హీరోయిన్ గోవాజ్యోతి, ఐటమ్‌సాంగ్ సునీత, స్వర్ణ లత, పూజితశ్రీ, కాళదాసు, దుర్గ, అన్నపూర్ణ యాదవ , విలనగా చెన్నకేశవ నటిస్తున్నారు.,

## 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' టీజర్ డేట్

సుహాస్ హీరోగానటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. అంబాజీ పేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ సినిమా టీజర్‌ను ఈనెల 9న రిలీజ్ చేయబోతున్నారు.. టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా లీడ్ యాక్టర్స్ అంరదూ ఉన్న పోస్టర్‌ను రివీల్ చేశారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున ఈచిత్రంలో మ్యారేజ్ బ్యాండు లీడర్‌గా మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కన్పించబోతున్నారు. త్వరలో థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుంది.




# యంగెస్ట్ ఫిమేల్ 'సిఏ'గా గిన్నిస్ బుక్‌లోకి..



**విజయం గురించి కలలు కనేవారికి.. విజేతల నోటి నుంచి వచ్చిన మాటలు ఆణిముత్యాలు అవుతాయి. ఆచరణకు కొత్త మెరుగులు దిద్దుకునే పాఠాలు అవుతాయి. వరల్డ్స్ యంగెస్ట్ ఫిమేల్ చార్టర్డ్ అకౌంటెండ్‌గా గిన్నిబుక్‌లోకి ఎక్కిన నందిని అగర్వాల్ జోష్ టాక్ (ఇన్‌స్పిరేషనల్ టాక్స్)తో వ్యక్తిత్వ వికాస కోణంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు చెబుతోంది.**

నందిని అగర్వాల్‌కు ఎప్పుడూ తొందరే. పరీక్షలు ఇంకో వారంరోజుల్లో ఉంటే రేపే అయితే బాగుండేది అనుకునేది. ఈ తొందర ఆమెను రెండు క్లాసులు జంప్ చేసేలా చేసింది. అలా అన్నకు క్లాస్‌మేట్‌గా మారింది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాకు చెందిన నందిని అగర్వాల్ పందొమ్మిది సంవత్సరాల వయసులో సిఏ ఫైనల్ పరీక్ష ఫలితాలలో (2021)లో ఆలిండియా టాపర్‌గా నిలిచింది. అన్న సచిన్ అగర్వాల్‌కు 18ర్యాంకు వచ్చింది. మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్విట్టర్‌లో ఈ అన్నాచెల్లెళ్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక రోజు నందిని చదువుతున్న స్కూల్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ వచ్చారు. ఆ వ్యక్తి అపురూపంగా కనిపించారు. తాను కూడా గిన్నిస్‌బుక్‌లో పేరు సంపాదించాలని ఆ సమయంలోనే కల కన్నది నందిని. అప్పుడే ఆమె దృష్టి సిఏపై పడింది. అయితే సిఏ ఎంట్రెన్స్ కోచింగ్ సమయంలో తనను ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. వారి నిర్లక్ష్యం, చిన్నచూపు తనలో మరింత పట్టుదల పెంచింది. అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా సాధించి ఔరా అనిపించింది. నా విజయంలో మా అన్నయ్యది ప్రధాన పాత్ర. మాక్ టెస్ట్‌లో నాకు అతెసరు మార్కులు వచ్చాయి. చాలా నిరాశగా అనిపించింది. మాక్ టెస్ట్‌లోనే ఇలా ఉంటే రియల్ టెస్ట్‌లో ఎలా ఉంటుంది అని భయ పడ్డాను. ఆ సమయంలో అన్నయ్య ఎంతో ధీమా ఇచ్చాడు. నువ్వు కచ్చితంగా మంచి మార్కులు తెచ్చుకోగలవు అన్నాడు. ఆ మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించాయి అంటుంది నందిని. నందినిలోని నాకు బాగా నచ్చిన విషయం. బాగా కష్టపడి చదువుతుంది. ఒక విధంగా చెప్పాలంటే చెల్లి నాకు స్ఫూర్తి. నందినిని చూసిన తరువాత నేను కూడా చదువుపై బాగా దృష్టి పెట్టాను అంటారు సచిన్ అగర్వాల్. ఇక నందిని అగర్వాల్ 'జోష్ టాక్'లో ఆకట్టుకునే కొన్ని మాటలు..



కొత్త వ్యక్తులు, కొత్త ప్రదేశాలతో నిరంతర పరిచయం మన ప్రపంచాన్ని విస్తృతం చేస్తుంది. జీవితం సులభంగా సాగిపోవాలంటే కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. వ్యక్తిగత స్వార్థంతో చేసే సహాయానికి విలువ ఉండరు. నువ్వు ఇలాగే ఉంటావు. ఇది మాత్రమే సాధించగలవు అనే మాటలు అవతలి వ్యక్తుల నుంచి రాకుండా చూసుకోవాలి. మనం ఎలా ఉండాలి అనేది మనం నిర్ణయించుకోవాలి, మనం ఏది సాధించగలమో మనకు తెలిసి ఉండాలి. నీవల్ల ఏమవుతుంది అనేది ఎంతో మంది విజేతలకు సుపరిచితమైన మాట. ఆ మాటను తేలిగ్గా తీసుకొని కచ్చితంగా నావల్లే అవుతుంది అని వారు అనుకోవడం వల్లే విజేతలయ్యారు. జీవిత సత్యాలను ఎక్కడినుంచైనా నేర్చుకోవచ్చు. చివరికి ఐస్‌క్రీమ్ నుంచి కూడా! ఎంజాయ్ ది లైఫ్ బిఫోర్ ఇట్ మెల్ట్స్. సక్సెస్‌ఫుల్ లీడర్‌లు వర్క్‌ను ప్లాన్ చేసుకుంటారు. ప్లాన్ చేసుకున్న దానిపై బాగా వర్క్ చేస్తారు. నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోలేకపోతే ఇతరులను ఎప్పుడూ కంట్రోల్ చేయలేవు. కలల సాధనకు కష్టాన్ని జోడించకపోతే కల కనే అర్హత కోల్పోతాం. మన జీవితానికి హ్యాపీ వెర్షన్ ఏమిటంటే బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్లడం పనిలో తప్పు చేసినా ఫరవాలేదుగానీ ఏమీ చేయకపోవడమంత తప్పు మరొకటి లేదు. మనం ఎక్కువగా భవిష్యత్ గురించి ఆలోచిస్తుంటాం. గతంలో జరిగిన పొరపాట్ల గురించి అదేపనిగా పశ్చాత్తాపడుతుంటాం. నిజానికి మనం చేయాల్సింది. వర్తమాన జీవితాన్ని ఆనందంగా ఆస్వాదించడం. మీ టైమ్‌ను సేవ్ చేసుకోకపోవడం తెలియకపోతే, టైమ్ మిమ్మల్ని సేవ్ చేయదు. కలలు అనేవి మనకు ఉన్న అతి పెద్ద ఆస్తులు, ఇతరుల అసూయ, ద్వేషాలతో అవి కరిగిపోకుండా చూసుకోవాలి. ❑

# పడుకునే ముందు ముఖం కడుగుతున్నారా?



కొందరూ రాత్రి పడుకునేటప్పుడూ చక్కగా ముఖం కడుక్కుని పడుకుంటారు. ఇలా చేయడం మంచిదా? కాదా? మరికొందరూ మాత్రం రాత్రిపూట ముఖం కడిగితే ఎక్కడ నిద్రపట్టదనో అస్సలు కడగరు. ఫ్రెష్‌నెస్ ఉంటే ఇంక నిద్ర ఏం వస్తుందని అనేవారు ఉన్నారు. అసలు ఇది ఎంతవరకు మంచిది. అలాగే కొందరు దగ్గర దుర్గంధం వస్తుంది. ఎన్ని ఫెర్‌ఫ్యూమ్‌లు వాడిన ఆ దుర్వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటి వాళ్లు ఎలాంటి చిట్కాలు పాటిస్తే మంచిదో తెలుసుకుందాం..

రాత్రి పడుకునే ముందు ముఖాన్ని కడుక్కుంటే మీ ముఖం మరింత కాంతిమంతంగా తయారవు తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూసేయండి.

- సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రంగా కడిగి, కాటన్ వస్త్రంతో తడిలేకుండా తుడిచి ఆ తరువాత పడుకోవాలి.
- రోజూ పడుకునేముందు ఇలా చేయడం వల్ల ముఖం మీద పేరుకుపోయిన మురికి, మట్టి వదిలి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.
- చర్మం మీద ఉండే సూక్ష రంధ్రాలు చక్కగా శ్వాస నిస్తాయి. దీనివల్ల ముడతలు తగ్గి చర్మం కాంతి మంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది మొటిమల ముప్పు తగ్గుతుంది.
- పడుకునే ముందు ముఖాన్ని కడగడం వల్ల చర్మానికి తేమ అంది పొడిబారకుండా ఉంటుంది. పొడిచర్మం ఉన్నవారు రోజూ పడుకునేముందు ముఖం కడుక్కోవడం అలవాటు చేసుకుంటే మంచిది. చర్మం మీద ముడతలు, కాలిన గాయాలు, మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్, గీతలు, మచ్చలు తగ్గాలంటే పచ్చి బంగాళాదుంపను తురిమి ముఖం మీద ప్యాక్‌వేయాలి లేదా మర్దన చేయాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా నెల రోజులుచేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**శరీరం దుర్వాసన లేకుండా తాజాగా ఉండాలంటే...**

- స్నానం చేసే నీటిలో పట్టికముక్కలను వేసి రెండు గంటలపాటు నానబెట్టాలి. పట్టిక మొత్తం కరిగిన తరువాత ఆ నీటితో స్నానం చేయాలి. స్నానం తరువాత శరీరాన్ని తడిలేకుండా శుభ్రంగా తుడుచుకోవాలి. ఇలా స్నానం చేస్తే రోజంతా దుర్వాసన లేకుండా తాజాగా ఉంటారు. వీలైతే రాత్రంతా పటికను నానబెట్టుకుని ఉదయాన్నే ఆ నీటితో స్నానం చేస్తే మరీ మంచిది.
- అరటిపండు, బ్రకోలి, సిట్రస్ జాతి పండ్లను ఆహారంలో అధికంగా చేర్చుకుంటే.. చర్మం జిడ్డుతనం తగ్గి ఆరోగ్యంగా తయారవుతుంది. ❑

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# అందమైన ఫిష్‌కట్ లెహెంగాలు

చేపకళ్ల సుందరి అంటూ అమ్మాయిల అందాన్ని వర్ణించడంలో మత్స్యంతో అనుబంధాన్ని కవులు ఎప్పుడో కలిపారు. మరి అందమైన అమ్మాయిలకు ఫిష్‌కట్ లెహెంగాలు తోడైతే మత్స్య కన్యల్లా మరిసిపోమా.. ముదురు లేదా లేత వర్ణం వస్త్రానికి బీడ్ , ముత్యాలు, క్రిస్టల్స్‌తో ఫిష్‌కట్ బటర్‌ప్లై, ఫ్లోరల్, రఫెల్, బ్రైడల్, కాక్‌టైల్ అవుట్‌ఫిట్‌లుగా యువతుల మనసును కొల్లగొడుతున్నాయి.









**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో కిడ్నీ వ్యాధులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**వ్యాధి నిర్ధారణ :** రక్త, మూత్ర పరీక్షలు, కల్చర్ టెస్ట్, స్కానింగ్ ఎక్స్ రే, సిస్టోస్కోపీ, యూరిత్రోగ్రామ్, ఇంట్రావీనస్ ఫైలోగ్రఫీసిటీ, ఎమ్మార్ఐ, బయాప్సీ వంటి టెస్ట్‌ల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** పిల్లల వయస్సు వ్యాధి కారణం, వ్యాధి తీవ్రతను బట్టి మందులు తక్కువ మోతాదులో వాడి మూత్ర వ్యాధులు తరుచుగా రాకుండా చూసుకోవాలి. అవసరమైతే హాస్పిటల్‌లో ఉండి ఐ.వి. ఫ్లూయిడ్స్ ఎక్కించాలి. రోజూ అరగంట వ్యాయామం అవసరం, రెగ్యులర్ హెల్త్ చెకప్ పిల్లలకి అవసరం. రక్తపోటు, షుగర్ అదుపులో ఉంచుకోవాలి. జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్‌కి దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవన సరళి, ఆహారపుటలవాట్లుండాలి. నీరు ఎక్కువగా తీసుకోవాలి. మలబద్ధకం లేకుండా చూసుకోవాలి. టాయిలెట్, చేతుల పరిశుభ్రత అవసరం. టీనేజర్స్ స్మోకింగ్, మద్యం అలవాట్లకి లోనుకాకుండా చూసుకోవాలి. తల్లి గర్భిణీగా ఉన్నప్పుడే పోషకాహార లోపం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరాన్ని బట్టి స్క్లెరోథెరపీ, మందులు, సర్జరీ డయాలసిస్ చేయించాల్సి ఉంటుంది. స్థూలకాయం లేకుండా, పోషకాహార లోపం, విటమిన్ డి లోపం లేకుండా, ఉప్పు, క్రొవ్వు, ప్రాసెస్డ్ ఆహారాన్ని తగ్గిస్తూ సరైన ఆహారం పద్ధతుల్ని నేర్పించాలి. పిల్లలకి తగిన విశ్రాంతి అవసరం. అధైర్యపడకుండా సకాలంలో కిడ్నీ, మూత్రనాళాల వ్యాధుల్ని గుర్తించి తగిన జాగ్రత్తలు, చికిత్స తీసుకుంటూండాలి. పిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్గి ఉండాలి.



**హోమియో చికిత్స :** ఎకోనైట్: చంటి పిల్లల్లో ఉన్నట్టుండి వాపు, బాధ, జ్వరం ఉండి ఏరడ్వవడం, పాలు త్రాగ లేకపోవడం ప్రారంభ దశలో ఉన్నప్పుడు ఇవ్వదగ్గ మందు.

**ఎపోసైనం :** శరీరం వాపు, జ్వరం పొట్ట ఉబ్బరం, ఒక కాలు ఒక చేయి కదులు తున్నప్పు, వికారం, వాంతులు, అక్యూట్ కిడ్నీ వ్యాధులకిది మంచి మందు.

**టెరిబెంతినా :** మూత్రం దుర్వాసనతో, రక్తం ప్రొటీన్స్‌తో పోవడం, శరీరం, ముఖం వాపు, మూత్రం చుక్కలు చుక్కలుగా మంటగా, బాధతో పోవడం, మూత్ర పిండాలు, మూత్ర నాళంలో మంట, లాగునట్టి నొప్పులతో పిల్లలు ఏడ్వవడం, ఆహారం తీసుకోక పోవడం, వికారం, వాంతి, పొట్ట ఉబ్బరం, ఆకు పచ్చని విరేచ నాలు అయ్యే పిల్లలకిది సూచించదగ్గ మందు.

**కాంథరిస్ :** రక్త స్రావాలు, ఆపరేషన్ ఇన్ఫెక్షన్స్ తర్వాత వచ్చే యూరిన్, కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌కిది మంచి మందు. నీరసం, శరీరం పచ్చిపుండు లాగా ఉంటుంది.

నీళ్ళు త్రాగితే మూత్ర కోశంలో నొప్పి ఎక్కువవుతుంది. కిడ్నీ వ్యాధుల్లో మంట నొప్పితో మూత్ర విసర్జన చుక్కలు చుక్కలుగా రావడం ఉంటుంది. చర్మంపై చిన్న పొక్కులుండి ఎర్రబడి దురదలుంటాయి.

**కెన్నబిస్ సటైనా :** మూత్ర నాళంలో నొక్కినట్లుండి మూత్రం రాకపోవడం మూత్రం విసర్జించు నప్పుడు వెనుక భాగంలో మంట, నొప్పి, తాకిన బాధగా ఉండి కాళ్ళను దగ్గరగా పెట్టుకొని నడవలేరు. పడుకున్న, నడిచినా ఆయాసం, చేయి, కాళ్ళలో బెణికినట్లు నొప్పులు, మలబద్ధకం ఉన్నవారికిది ఇవ్వదగ్గ మందు. ఇవేగాక లక్షణాల్ని బట్టి కాష్టికం, అయోడియం, ఎపిస్, పల్సటిల్లా, కుప్రంమెట్, కాప్సికం, మెర్క్‌సాల్, తూజా, ఆక్స్ఆల్బ్ మందుల్ని ఇవ్వవచ్చు. ❑

**రామాయణం**

# దశఖంఠుడు

మనకు ఉన్న ఇతిహాసాలలో గొప్ప గ్రంధం. అందులో దశఖంటుడు అయిన రావణుడు పరమ గొప్ప శివభక్తుడు. తన ప్రేగులను బయటకు తీసి లయబద్ధంగా వాయిస్తూ శివుణ్ణి ప్రసనం చేసుకున్న వ్యక్తి అంతటి మహోన్నత భక్తుడు సీతా వ్యామోహంలో పడిపోయాడు. వాస్తవానికి సీత కంటే మండొదరి అందెగత్తె. సీతా వ్యామోహం వలదు అని ముందుగా హెచ్చరించింది. మండోదరే. తరువాత వీభీషనుడు సుతిమెత్తగా చెబితే హుంకరించాడు. మాకు తెలుసు మీరేమి చెప్పనక్కర్లేదు. అని తమ్ముని వైపు కఠినంగా చూశాడు. తల దించుకున్నా వీభీషనుడు. ఇక ఎవరూ చెప్పడానికి సాహసించలేదు. మండోదరే పలు మార్లు హెచ్చరించినా దారికి రాలేదు రావణుడు. ఆమె సాధ్వి. నా మాట విను శ్రీరామునితో కయ్యం వలదు సీతను శ్రీరామునికి అప్పగించు. దయార్ధహృదయుడయినా శ్రీరాముడు నిన్ను క్షమిస్తాడు. మీ ఇద్దరి మైత్రి ఈ విశ్వానికే తలమానికం అవుతుంది అంది. ఆ మాటకు ఉగ్రహూద్రగ్గుడయినాడు రావణుడు మండోదరి! అనీ గట్టిగా అరిచాడు. నీకు ఈ రావణుని పరాక్రమం తెలియదు. సీతను తెచ్చింది రామునికి అప్పగించడానికి కాదు. పరిణయం ఆడడానికే అని వికటాట్టహాసం చేశాడు. ఈ దశఖంఠున్ని జయించడం ఎవరి తరం కాదు. అని విసురుగా వెళ్ళాడు. వినాశకాలే విపరీత బుద్ధి అంటే ఇదే. మండోదరి మంచి మాటలు చెప్పింది. రావణుడు క్షణం ఆలోచించి ఉంటే, సీతను శ్రీరామునికి అప్పజెప్పి ఉంటే రామాయణం మరోలాగ ఉండేది. రామరావణ యుద్ధం కాక రామరావణ మైత్రి అని ఉండేది. వచ్చిన అవకాశాన్ని చేజేతులా పోగొట్టకున్నాడు. మూర్ఖంగా ఆలోచించాడు. ఫలితమే లంకకు పట్టిన గతి రామణుని మరణం. అందుకే పరస్త్రీల వ్యామోహం ఎప్పుడూ ఉండరాదు. స్త్రీని గౌరవించాలి. అలా గౌరవించకనే మూర్ఖుడిలా ప్రవర్తించి పరమ భక్తుడు అయిన దశ కంటుడు మరణించాడు. తన భక్తుడైన రావణుని శివుడు కూడా కాపడలేకపోయాడు. దేవుడు భక్తుని హృదయాన్ని చూస్తాడు గాని పైపై మెరుగులుకాదు. అన్ని తెలిసి దశ ఖంటుడు రాముని చేతిలో పరలోకగతుడైనాడు. పరమ శివభక్తుని చంపానని శ్రీరాముడు ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు.

**- కనుమ ఎల్లారెడ్డి.**

**ఆధ్యాత్మికం**

# కురుల నిర్లక్ష్యం వలదు



**పొడిబారడం, చివర్లు పగలడం, జుట్టు రాలిపోవడం.. ఇవన్నీ శిరోజాల సమస్యను సూచించేవే. వీటిని నిర్లక్ష్యం చేస్తే కుదుళ్లు బలహీనపడి కురులు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇంట్లోనే చిన్న చిన్న చిట్కాలతో కేశాలను ఆరోగ్యంగా మార్చుకోవచ్చు.**

- జుట్టు దెబ్బతింటోంది అంటే సరైన పోషణ లేదని అర్థం. కురులకు గుడ్డు పచ్చసొనను పట్టిస్తే ఇది కండిషనర్‌గా, మాయిశ్చర్‌గానూ పనిచేస్తుంది. గుడ్డు పచ్చసొనను జట్టుకు పట్టించాక గంట తరువాత షాంపూతో తలస్నానం చేయాలి.
- పొడిబారిన జుట్టు తిరిగి మెత్తగా, పట్టులా మారాలంటే గోరువెచ్చని ఆలివ్ ఆయిల్‌ను పట్టించాలి. 45 నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి.
- శిరోజాల చివర పగుళ్ల ఉన్నట్లయితే వెన్నతో మసాజ్ చేసుకోవాలి. తరువాత షవర్ క్యాప్‌తో శిరోజాలను కవర్ చేసుకోవాలి. అరగంట తరువాత షాంపూతో స్నానం చేయాలి.

జుట్టు

- పొడిబారిన జుట్టు సహజసిద్ధమైన మెరుపును సొంతం చేసుకోవాలంటే బ్లాక్‌టీని జట్టుకు పట్టించాలి.
- అరటిపండు, బాదం నూనె హెయిర్‌ప్యాక్ కురులను మృదువుగా చేస్తుంది.
- . తేనెలో కొంచెం నీరు కలిపి జట్టుకు పట్టించి అరగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.
- . టీస్పూన్ చొప్పున యాపిల్ సిడార్ వెనిగర్, టీస్పూన్ తేనె, అరకప్పు పెరుగు మిశ్రమం శిరోజాలు ఆరోగ్యంగా, పట్టులా మారుస్తుంది. ❑

# ఇడ్లీ, దోశ పిండి పాడవకుండా..

- ఇడ్లీ, దోశ పిండి త్వరగా పాడు కాకుండా ఉండాలంటే.. ఇడ్లీ, దోశ పిండికోసం నానబెట్టే పప్పు, బియ్యం, రవ్వలను కడిగేటప్పుడు కొద్దిగా ఉప్పువేసి కడగాలి. ఇలా కడిగి రుబ్బిన పిండి నాలుగైదు రోజులపాటు పులవకుండా ఉంటుంది.
- . కోడిగుడ్లు ఉడికించే నీళ్ళలో కాస్త ఉప్పువేసినా, ఉడికించిన వెంటనే గుడ్లను చన్నీళ్లలో వేసినా పెంకు సులభంగా వస్తుంది.
- . కిచెన్ షెల్పులు, తలుపులు రోజూ శుభ్రం చేస్తున్నా కూడా జిడ్డు పడుతుంటాయి. నెలకొకసారి లీటరు వేడి నీటిలో ఒక టేబుల్‌స్పూణ అమోనియా, రెండు టేబ్ స్పూన్ల వెనిగర్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకుని జిడ్డుగా ఉన్న ప్రదేశాలలో స్ప్రే చేసి తడి పీల్చుకునే పొడి వస్త్రంతో తుడవాలి .
- మామూలుగా దోసెలు పెనానికి అతుక్కుపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే అందుబాటులో వంకాయలు ఉంటే, ముందుగా పెనంపై వంకాయ ముక్కతో రుద్దండి.
- బొంబాయి రవ్వ హల్వా మరింత రుచిగా ఉండాలంటే ఒక టేబుల్ స్పూన్ శెనపిండిని కలుపుకోవాలి.
- కూరల్లో కారం కాస్త ఎక్కువైతే అందులో కొంచెం నిమ్మరసం లేదా రెండు టీస్పూన్ల నెయ్యి కిపితే కారం తగ్గుతుంది.
- కలిపిన చపాతీ పిండి మిగిలిపోతే ఆ ముద్దపైన కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అప్పుడు సాఫ్ట్‌గా ఉంటాయి.
- ఎరుగు పుల్లగా అవ్వ కుండా ఉండాలంటే.. పెరుగులో కొబ్బరి ముక్క ను వేసి చూడండి. ❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.